بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 10

సంచిక : 11-12

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadr.in

13-20 మార్చి 2025 క్రీ, శ. 13-20 అమాన్ 1404 హి, శ.

12-19 రమజాన్ 1446 హి,ఖ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّهَا الَّذِیۡنَ اٰمَنُوۡا کُتِبَ عَلَیۡکُمُ الصِّیَامُ کَمَا کُتِبَ عَلَی الَّذِیۡنَ مِنۡ قَبۡلِکُمۡ لَعَلَّکُمۡ تَتَّقُوۡنَ ﴿۱۸۴﴾

**అనువాదం:** ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది.

**(బఖరహ్:184)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

# فَمَنۡ شَهِدَ مِنۡکُمُ الشَّهۡرَ فَلۡیَصُمۡهُ ؕ

**కనుక మీలో ఎవరైనను ఈ మాసమును (అనారోగ్య రహితము, ప్రయాణ రహిత స్థితిలో )పొందినచో ఉపవాస నియమమును పాటించవలెను.**

یٰۤاَیُّهَا الَّذِیۡنَ اٰمَنُوۡا کُتِبَ عَلَیۡکُمُ الصِّیَامُ کَمَا کُتِبَ عَلَی الَّذِیۡنَ مِنۡ قَبۡلِکُمۡ لَعَلَّکُمۡ تَتَّقُوۡنَ ﴿۱۸۴﴾ اَیَّامًا مَّعۡدُوۡدٰتٍ ؕ فَمَنۡ کَانَ مِنۡکُمۡ مَّرِیۡضًا اَوۡ عَلٰی سَفَرٍ فَعِدَّۃٌ مِّنۡ اَیَّامٍ اُخَرَ ؕ وَعَلَی الَّذِیۡنَ یُطِیۡقُوۡنَهٗ فِدۡیَۃٌ طَعَامُ مِسۡکِیۡنٍ ؕ فَمَنۡ تَطَوَّعَ خَیۡرًا فَهُوَ خَیۡرٌ لَّهٗ ؕ وَاَنۡ تَصُوۡمُوۡا خَیۡرٌ لَّکُمۡ اِنۡ کُنۡتُمۡ تَعۡلَمُوۡنَ ﴿۱۸۵﴾ شَهۡرُ رَمَضَانَ الَّذِیۡۤ اُنۡزِلَ فِیۡهِ الۡقُرۡاٰنُ هُدًی لِّلنَّاسِ وَبَیِّنٰتٍ مِّنَ الۡهُدٰی وَالۡفُرۡقَانِ ۚ فَمَنۡ شَهِدَ مِنۡکُمُ الشَّهۡرَ فَلۡیَصُمۡهُ ؕ وَمَنۡ کَانَ مَرِیۡضًا اَوۡ عَلٰی سَفَرٍ فَعِدَّۃٌ مِّنۡ اَیَّامٍ اُخَرَ ؕ یُرِیۡدُ اللّٰهُ بِکُمُ الۡیُسۡرَ وَلَا یُرِیۡدُ بِکُمُ الۡعُسۡرَ ۫ وَلِتُکۡمِلُوا الۡعِدَّۃَ وَلِتُکَبِّرُوا اللّٰهَ عَلٰی مَا هَدٰىکُمۡ وَلَعَلَّکُمۡ تَشۡکُرُوۡنَ ﴿۱۸۶﴾

**అనువాదం:** ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది. ● (ఈ ఉపవాస నియమము) నిశ్చిత దినములకే పరిమితమైనది. కాని మీలో ఎవరికైనను అనారోగ్యమున్న గాని, ప్రయాణము నందున్న గాని (ఆ రోజులలో ఉపవాసము చేయక) మరెప్పుడైనను ఉపవాసమును పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలెను. సామర్థ్యమున్న వారు ఒక పేదవానికి అన్నము తినుపించుట పరిహారము. ఎవరైనను సత్కార్యము చేసినచో అతనికి అది చాలా మంచిది. మీరు తెలిసి ఉపవాస నియమును పాటించినచో మీకది మంచిది. ● మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణములతో సత్యాసత్యముల తార తమ్యమును వివరించు అంశములతో ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరింపబడెను. కనుక మీలో ఎవరైనను ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించవలెను. అనారోగ్యముగా ఉన్నవారు, ప్రయాణములో ఉన్నవారు తరువాతి రోజులలో ఉపవాస నియమమును పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలెను. మీకు సౌకర్యము కల్గించుటయే అల్లాహ్ ఉద్దేశము. మీకు కష్టము కల్గించుట కాదు. కనుక (సౌకర్యముతో) సంఖ్యను పూర్తి చేయుడు. మీరు కృతజ్ఞులగుటకు అతడు ప్రసాదించిన హితోపదేశముతో అల్లాహ్ మహిమను కొనియాడుడు. **(బఖరహ్:184-186)**

**ఒక మాసము ఉపవాస నియమమును పాటించుము,**
**మీ సంపదలో నుండి జకాత్ చెల్లించుము.**

**సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:**

☆ عَنۡ اَبِیۡ اُمَامَۃَ الۡبَاهِلِیِّ رَضِیَ اللّٰهُ عَنۡهُ قَالَ سَمِعۡتُ رَسُوۡلَ اللّٰهِ صَلَّی اللّٰهُ عَلَیۡهِ وَسَلَّمَ یَخۡطُبُ فِیۡ حَجَّۃِ الۡوَدَاعِ فَقَالَ : اتَّقُوا اللّٰهَ وَصَلُّوۡا خَمۡسَکُمۡ وَصُوۡمُوۡا شَهۡرَکُمۡ وَاَدُّوۡا زَکٰوۃَ اَمۡوَالِکُمۡ وَاَطِیۡعُوۡا اِذَا اَمۡرُکُمۡ تَدۡخُلُوۡا جَنَّۃَ رَبِّکُمۡ ۔

**అనువాదం:** హజ్రత్ అబూఅమామ బాహిలి రజియల్లాహు అన్హు ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్జతుల్ విదా సమయంలో ప్రసంగిస్తుండగా నేను విన్నాను. హుజూర్ (స) ఇలా ప్రసంగించారు. అల్లాహ్‌కు భయపడుము మరియు 5 పూటల నమాజ్‌లను చదువుము. ఒక మాసము ఉపవాస నియమమును పాటించుము, మీ సంపదలో నుండి జకాత్ చెల్లించుము మరియు నేను మీకు ఏదేని విషయంలో ఆదేశించినచో దానిని పాటించుము. ఒకవేళ మీరు అలా ఆచరించచో మీ సంరక్షకుడి స్వర్గములోకి మీరు ప్రవేశిస్తారు.

**(తిర్మిజి కితాబు స్వలాతు బాబ్ మా యతఅల్లఖు బిస్సలాతి)**

☆ عَنۡ اَبِیۡ هُرَیۡرَۃَ رَضِیَ اللّٰهُ عَنۡهُ اَنَّ رَسُوۡلَ اللّٰهِ صَلَّی اللّٰهُ عَلَیۡهِ وَسَلَّمَ قَالَ : مَنۡ قَامَ رَمَضَانَ اِیۡمَانًا وَّاحۡتِسَابًا غُفِرَ لَهٗ مَا تَقَدَّمَ مِنۡ ذَنۡبِهٖ ۔ (بخاری کتاب الصوم باب فضل من قام رمضان)

**అనువాదం:** హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ వ్యక్తి అయితే విశ్వాసం పటిష్టత మరియు పుణ్యఫల సంకల్పముతో రమజాన్ మాసపు రాత్రులలో మేల్కొని నమాజ్‌లు చదువుతాడో అతని గత పాపములన్నియు క్షమించబడుతాయి.

**(బుఖారి కితాబు స్సొమ్ బాబ్ ఫజల్ మన్ ఖామ రమజాన)**

☆ عَنۡ أَبِیۡ هُرَیۡرَۃَ قَالَ: قَالَ رَسُوۡلُ اللّٰهِ صلی الله علیه وسلم: مَنۡ اَفۡطَرَ یَوۡمًا مِنۡ شَهۡرِ رَمَضَانَ مِنۡ غَیۡرِ رُخۡصَۃٍ وَلَا مَرَضٍ فَلَنۡ یَقۡضِیَهٗ صِیَامُ الدَّهۡرِ کُلِّهٖ وَلَوۡ صَامَ الدَّهۡرَ۔

అనువాదం: హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ వ్యక్తి అయితే ధర్మ ప్రధమైన అనుమతి, అనారోగ్య కారణాలు లేకుండా రమజాన్ మాసపు ఒక్క ఉపవాసమును వదిలి వేసినా, ఆ తరువాత దానికి బదులుగా జీవితమంతయు అతడు ఉపవాసములు ఉన్నా కూడ అవి అట్టి వదిలి వేసిన ఉపవాసంనకు బదులు కాజాలవు.

**(మస్నదు ద్దరామి బాబ్ మన్ అఫతర యౌమన్ మిన్ రమజాన ముతఅమ్మిదన్)**

**నా పరిస్థితిని చూసినచో మృత్యువు సమీపనంకు చేరుకున్నప్పుడే ఉపవాసంను వదిలివేయాలని ఉన్నది. ఉపవాసములను వదిలి వేయకూడదని మనస్సు చెబుతుంది. ఇవి చాలా శుభప్రదములైన రోజులు మరియు అల్లాహ్ తాలా అనుగ్రహాలు, కారుణ్యాలు అవతరించు నట్టి రోజులు.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాలు:**

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించారు:**

“ **రమజ్** అనే పదానికి సూర్యుని తాపం అని అర్థం. రమజాన్‌లో మానవుడు అన్నపానియాలను మరియు అన్ని రకాల శరీర అనుభూతులను వదిలి వేసి, అల్లాహ్ తాలా ఆదేశానుసారం (ఆధ్యాత్మిక) ఒక ఉత్సాహంను మరియు ఉత్తేజంను పెంపొందించు కుంటాడు. కావున ఇట్టి ఆధ్యాత్మిక ఉత్తేజం మరియు శారీరక తాపంల కలయికలే రమజాన్ అనబడుతుంది. నిఘంటువు విశ్లేషకులు ఈ మాసం వేసవి కాలంలో ప్రారంభమైనది కావున దీనిని రమజాన్‌గా పిలుచుకుంటున్నారు అని పేర్కొన్నారు. నా దృష్టిలో ఇది సరికాదు. ఎందుకనగా అరబ్ ప్రాంతానికి ఈ ప్రత్యేకత లభించదు. కాని ఆధ్యాత్మికపరంగా రమజ్ అనే పదాన్ని చూసినచో ఆధ్యాత్మిక ఉత్సాహం, ఆసక్తి మరియు ధార్మిక ఉత్తేజం అనే అర్థాలు వస్తాయి. అదే విధముగా రాళ్ళు వేడెక్కునట్టి తాపంను కూడ రమజ్ అనే పిలుస్తారు. ”

**(మల్ఫూజాత్, సంపుటి 1, పేజి 194, ప్రచురణ 2018, ఖాదియాన్)**

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించారు:**

“ రమజాన్ మాసం చాలా శుభప్రదమైన మాసం, దుఆల ఆమోదిత మాసం. నా పరిస్థితిని చూసినచో మృత్యువు సమీపనంకు చేరుకున్నప్పుడే ఉపవాసంను వదిలివేయాలని ఉన్నది. ఉపవాసములను వదిలి వేయకూడదని మనస్సు చెబుతుంది. ఇవి చాలా శుభప్రదములైన రోజులు మరియు అల్లాహ్ తాలా అనుగ్రహాలు, కారుణ్యాలు అవతరించు నట్టి రోజులు. ”

**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 83, ప్రచురణ 2018, ఖాదియాన్)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

విషయ సూచిక

| | |
|---|---|
| ఖుర్ఆన్, హదీస్, మల్ఫూజాత్ ... | 1 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిరూపణ దైవ నిదర్శనముల ఆధారముగా ... | 2 |
| జుమా ప్రసంగం 4 అక్టోబర్ 2024 | 3 |
| జుమా ప్రసంగం 11 అక్టోబర్ 2024 | 8 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణిల ఆధారముగా అహ్మదియ్య జమాఅత్ ప్రగతి. | 14 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర రసూలుల్లాహ్ (స) పట్ల గల ప్రేమ కోణంలో | 17 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిరూపణ | 21 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశం.. | 24 |

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిరూపణ, దైవ నిదర్శనముల ఆధారముగా

**కతబల్లాహు ల అఘ్లిబన్న అనా వరసులీ ఇన్న ల్లాహ ఖవియ్యున్ అజీజ్.** **(అల్ ముజాహిదిలా:22)**

**అనువాదము:-** అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్తలు మాత్రమే ఎల్లప్పుడు విజయము పొందెదరని అల్లాహ్ నిర్ధారించెను. నిశ్చయముగా అతడు సర్వశక్తి మంతుడు, సర్వాధికారి.

దైవ సజ్జనులు ఇతరులపై విజయము సాదించెదరు ,
నా కోసం దైవం నుండి ఈ నిదర్శనము వచ్చును,
దేవుడు మిమ్ములను నాశనం చేయును, నాకు గౌరవం నొసంగును.
ఓ వ్యతిరేకులారా ! ఇప్పుడు ఈ అద్భుతం బహిర్గతము కానున్నది.

ధార్మిక ప్రపంచ చరిత్రను పరిశీలించినచో మనకు తెలియు వాస్తవమేమనగా, ప్రపంచం వినాశనమునకు చేరునప్పుడు, మానవుడు తన ఆరాధ్య దైవమును మరిచి, అధర్మం, అన్యాయము, దౌర్జన్యం, దౌర్భాగ్యపు పనులలో చిక్కినప్పుడు, అలాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం మానవ జాతి సంస్కరణ, మానవ జాతికి తమ వాస్తవమైన ఆరాధ్యదైవమును గూర్చి వివరించుటకు, సృష్టి కర్తతో పటిష్టమైన అనుబంధమును ఏర్పర్చుటకు అల్లాహ్ తాలా తన అవతార పురుషులను అవతరింపజేసినాడు. అల్లాహ్ తాలా తన ప్రవక్తలను ప్రపంచమునకు పంపిన ప్రతీ సారి, ఆ ప్రవక్తలు, అవతారులు అవమానంనకు గురి అవుతూ ఉండేవారు. అంతేగాకుండా వారు (అ) తమ లక్ష్యములను చేరు కోకుండ ఉండుటకు వ్యతిరేకులు, సత్య తిరస్కరులు ఆటంకములు, అవరోధములు కల్పించుటకు తమ పూర్తి శక్తి సామర్ధ్యాలను ఖర్చు చేసేవారు. అలాంటి వారిని గూర్చి అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెనుః

**యా హస్రతన్ అలల్ ఇబాది మ్మా యాతిహిం మ్మిర్రసూలిన్ ఇల్లా కానూ బిహీ యస్తహ్జినూన్ (యాసీన్:)**

అల్లాహ్ తాలా కూడ తన ప్రవక్తలను, అవతార పురుషులను ఏనాడు ఒంటరిగా, నిస్సహాయులుగా వదిలి వేయకుండా ఎల్లప్పుడూ తన వాగ్దానము ప్రకారం వారికి సహాయ సహకారములు అందించుచూ వారిని విజేయులుగా, ప్రయోజకులుగా తీర్చిదిద్దేనని ధార్మిక ప్రపంచ చరిత్ర కూడ ఇందుకు సాక్ష్య మిచ్చుచున్నది. తన వాగ్దానమును గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

అనగా , మేము తప్పకుండా మా ప్రవక్తలకు, మా ప్రవక్తలను విశ్వసించిన వారికి ఈ ప్రపంచములో , ఆ పరలోకములో ఎల్లవేళల సహాయమును అందించెదము.

మరల ఇట్లు తెలిపెను.

ఒకవేళ ఈ ప్రవక్త తెలిసి కూడ మాపై అసత్య ఆరోపణలు చేసినచో మేము అతని కుడి భాగమును పట్టుకొని అతని జీవనాడిని కోసివేయుదుము. అనగా అతనికి మేము అందించు సహాయ సహకారములను నిలిపివేసి, అతని నాశనమునకు తగిన ఏర్పాట్లు చేయుదుము.

తెలిసి కూడ అల్లాహ్ తాలాపై ఆరోపణలు చేయువారి కన్నా లేదా అతని సూక్తులను తిరస్కరించు వారి కన్నా దౌర్భాగ్యులు మరెవరైన ఉండునా?. వాస్తవమేమనగా దౌర్జన్యం చేయవారు విజయమును సాధించలేరు.

పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఈ సూక్తుల ద్వారా అల్లాహ్ తాలా రెండు నిబంధనలను తెలియజేయడం జరిగినది. మొదటి నిబంధన ఏమిటనగా అతడు తన ప్రవక్తలకు సహాయ సహకారములు అందించును. రెండవ నిబంధన ఏమిటనగా ఎవరైన తెలిసి కూడ అల్లాహ్ తాలాపై ఆరోపణలు చేసినచో, లేదా ఒక కల్పితాన్ని ప్రజల ముందు ప్రస్తావించినను అలాంటి వారికి అల్లాహ్ తాలా తన సహాయ సహకారములను నిలిపివేయును. పైగా వారిని నాశనము చేయును. ప్రపంచమంతటికీ వారు ఒక వినాశన గుర్తుగా మిగిలిపోవుదురు.

ఆ దైవ సాంప్రదాయము మరియు అనాధిగా కొనసాగుచున్న ఈ సృష్టి ధర్మము ప్రకారము హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానాలను మనము కూలంకుశంగా పరిశీలించినచో వారి నిజాయితి మనకు సూర్యుని వెలుగు వలె కనిపిస్తుంది. అంతేగాకా వారి విజయాలను వీక్షించినచో వారు దైవ ప్రవక్తలనుటలో ఎవరికి ఎలాంటి సందేహము, సంశయములు కలుగవు.

వారు అవతారులని వాగ్దానం చేసిరి. ఫలితముగా ధార్మిక పండితులు, ధనవంతులు, ఆస్థాన విద్వాంసులు, అన్య ధర్మ పండితులు, అధికార పక్షం, సామాన్య ప్రజానికం ఇలా అందరు వారి(అ)కి వ్యతిరేకముగా పోరాడుటకు సిద్ధపడిరి. ధనవంతులు, సంపన్నులు వారి ధనము, వారి ప్రతిష్టలతో వారి(కి) వ్యతిరేకముగా చర్యలు ప్రారంభించిరి. అన్య ధర్మాల పండితులు కూడ వారికి సహకరించిరి. వారి పట్ల ప్రజలలో విద్వేషమును కల్పించిరి. వారిని విశ్వసించు వారిని పూర్తిగా వెలివేసిరి. వారితో ఉన్న తమ బంధాలను కూడ తెగతెంపులు చేసుకొందుమని భయ భ్రాంతులకు గురి చేసిరి. అన్ని రకాలుగా హింసించే మార్గాలను ఎంచుకోవడమే గాకా, వారిని దూషించే కార్యక్రమములను కూడ చేపట్టిరి. వారి(అ)కి భిన్నముగా మార్గభ్రష్టత్వపు ఆదేశములు జారి చేయించుటకు మక్కా, మదీనాలకు కూడ వెళ్ళిరి. మొత్తానికి తమవారు, ఇతరులు అందరు కూడ వారిని అంతమొందించాలని పూర్తి శక్తి సామర్ధ్యాలతో ప్రయత్నించిరి. అంతేగాకా తమ జీవితమునంతయు వారి(అ) వ్యతిరేక కార్యక్రమాలలో ఖర్చు చేసిరి. కాని దేవుని మహత్యము మరొకసారి తన అద్భుత శక్తిని ప్రదర్శించినది. వ్యతిరేకుల తూఫాన్ నుండి సురక్షితముగా, క్షేమముగా విజయవంతముగా వారిని ఒడ్డుకు చేర్చినది. ఇది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము మరియు అతని సహాయ సహకారములకు ఒక తేజోవంతమైన నిదర్శనము. ప్రాపంచిక, స్వీయకృత ప్రయత్నాలు ఏ మాత్రం కావు. అల్లాహ్ తాలా సహాయ సహకారముల తేజస్సుతో వారి (అ) నిజాయితి ఉదయించే భానుడి వలె దగదగ కాంతులీనెను.

(1) తెలిసి కూడ తనపై ఆరోపణలు చేసేవారికి ఎక్కువ జీవితకాలంను ప్రసాదించునని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తన సాంప్రదాయమును వెల్లడించెను. కాని వారు(అ) తమ దైవ వాణులను ప్రచురించిన పిదప ఈ కాలపు సంస్కర్తనని, మసీహ్ మౌవూద్‌నని వాగ్దానము చేసిన తరువాత కూడ పూర్తిగా 27 సంవత్సరములు జీవించి యుండిరి. ఈ జీవిత కాలంలో అల్లాహ్ తాలా లెక్కించలేనన్ని నిదర్శనాలను ప్రదర్శించి వారి (అ)కి తోడుగా నిల్చిరి.

ఒకవేళ ఒక వ్యక్తి అల్లాహ్‌పై నిందలు వేస్తూ, వినాశనం నుండి కాపాడబడుతు ఇంత కాలం జీవించి యుంటు దేవుని సహాయ సహకారములను పొందినచో నవూజ్ బిల్లాహ్ **"వలౌ తకవ్వల...."** అనేసూక్తిలో పేర్కొనబడిన ప్రామాణికము అసత్యమైనదా?. అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వపు వాగ్దానం కూడ అర్ధం లేనిదేనా?.

ఒకవేళ అది సత్యము కానిచో, ఈ ప్రమాణికపు ఆధారముగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ దైవవాణులను ప్రచురించిన పిదప కూడ అంత కాలం వినాశనమునకు గురి కాకుండా జీవించి యుండడం, వారు దైవం నుండి అవతరించిన వారేనని నిరూపితమవుతుంది.

ఒకవేళ ఇది మానవ కార్యమే అయినచో ఓ తుచ్ఛుడా!
ఇట్టి అసత్యుడి కొరకు దైవమే చాలుగా!!
ఇలాంటి అసత్యులు భూమి పై ఉన్నచో వారిని తీసుకురమ్ము ఓ ప్రజలారా !
నాకు చేకూరినట్లుగా మరెవరికైన పదే పదే అతని సహకారములు చేకూరినచో!!.

(1). వారు(అ) తమ దైవవాణులను ప్రచురించునప్పుడు ప్రపంచములో వారిని గూర్చి ఏ ఒక్కరికి కూడ తెలియదు. కాని వ్యతిరేకులు వ్యతిరేకించినను వారి గౌరవ మర్యాదలు, పేరు ప్రతిష్టలు ఎంతగా ప్రత్యేకతను సంతరించు కున్నాయనగా, చివరికి వారి స్థాయిని చూసి శత్రువులు కూడ వారిని పొగడకుండా ఉండలేక పోయిరి. ప్రపంచపు మారు మూల సుదూర ప్రాంతాల వరకు వారి (అ) కీర్తి ప్రతిష్టలు వ్యాపించినవి. వారి కోసం, వారి సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను కూడ త్యాగము చేయుటకు సిద్ధపడు అభిమానులను అల్లాహ్ తాలా వారికి ప్రసాదించెను.

(3) వారి(అ) ని ప్రజలు హతమార్చుటకు కూడ వెనుకాడలేదు. అసత్య వాజ్యములు వారిపై మోపి న్యాయస్థానాలకు వారిని పిలిపించిరి. ఈ దుష్కార్యము కొరకు ముసల్మానులు, హిందువులు, క్రైస్తవులు మరియు ఇతర ధర్మలకు చెందిన వారు అందరు ఏకమై మూస (అ) యొక్క మసీహ్‌ని సిలువపైకి ఎక్కించినట్లు ఈ ముహమ్మదియ్య మసీహ్‌ను కూడ సిలువపైకి ఎక్కించుటకు ప్రయత్నించిరి. కాని ప్రతి సారి ముహమ్మదియ్య మసీహ్‌యే విజయమును సాధించుచూ వచ్చిరి. అన్ని క్లిష్ట పరిస్థితులలో వారు క్షేమముగా బయటపడిరి. ప్రతి రోజు దేవుని సహాయ సహకారములు అధికమవసాగెను.

(4) వారు (అ) ఇస్లాం వ్యాప్తి కోసం, ఇస్లాం పునరుద్దరణ కోసం అవతరించబడిరి. ఈ రెండు ఘన కార్యములను పూర్తి చేయుటకు అల్లాహ్ తాలా వారి(అ)కి స్వచ్ఛమైన ఒక సమాజమును అందించెను.

**(21వ పేజిలో చదువుము)**

# జుమా ప్రసంగము

**అల్లాహుమ్మా మున్‌జిలల్ కితాబి సరీఅల్ హిసాబి ఇహ్‌జిమిల్ అహ్‌జాబ అల్లాహుమ్మ హ్‌జిమ్ హుం వన్ సుర్‌నా అలైహిం.**
**ఓ అల్లాహ్! ధర్మ గ్రంథాన్ని అవతరింపజేయువాడా!, త్వరగా లెక్కలు తేల్చువాడా!, నీవే శత్రువు సైన్యాన్ని ఓటమికి గురి చేయుము. ఓ అల్లాహ్! వారిని ఓడించుము. వారికి వ్యతిరేకముగా మాకు సహాయమును అందించుము.**

---

**" ఒకరోజు దాడులు ఎంత తీవ్రముగా జరిగాయనగా, వాటి ఫలితముగా ముసల్మానులు కొన్ని నమాజ్‌లను సమయానికి చదవలేక పోయారు. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా బాధ కల్గింది. ఆ బాధ వలన హుజూర్ (స) ఇలా అన్నారు. అల్లాహ్ తాలా అన్యారాధులను శిక్షించుగాకా!. వారు మన నమాజ్‌లను వృధా చేశారు... ఈ వాక్యం ద్వారా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలపై మనకు చాలా స్పష్టత లభిస్తుంది. పైగా మనకు తెలియునదేమనగా, హుజూర్ (స)కు ఈ ప్రపంచంలో అన్నిటి కంటే అత్యంత ప్రియమైన కార్యాచరణ అల్లాహ్ తాలాను ఆరాధించడం.**

---

**హుజైఫా రజి ఇలా తెలిపారు. నేను బయలుదేరినాను. ఆ క్రమంలో నన్ను నేను చూసుకోగా, నా శరీరంలో చలికి చెందిన ఆనవాళ్ళే లేవు. " అంతకు ముందు చలి తీవ్రత వలన వణుకుచుండెను. ఇప్పుడు చలియే తెలవడం లేదు. " నిజానికి నేను ఒక వేడితో నిండి ప్రాంతంలో నుండి వెళ్ళుచున్నట్లుగా నాకు అనిపించింది.**

---

**హుజూర్ (స) అల్లాహు కృతజ్ఞతలు తెలిపారు. ఆపై ఇలా అన్నారు. ఇది మన ప్రయత్నం లేదా శక్తి వలన కాకుండా కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మాత్రమే చోటు చేసుకున్న పరిణామం. అతడే తన శక్తితో అహజాబ్ వారిని ఓడించాడు.**

---

**ప్రపంచ పరిస్థితులు రోజు రోజుకు దిగజారిపోతున్నాయి. ప్రపంచం వినాశనం వైపు పరుగులు తీస్తున్నది. అమెరికా మరియు శక్తివంతమైన దేశాలు న్యాయబద్ధతతో వ్యవహరించడం లేదు. యుద్ధం విస్తరించుతూ పోతుంది. అల్లాహ్ తాలా అహ్మదీయులను, అమాయకులను యుద్ధం యొక్క భయంకరమైన, దుష్ప్రభావాల నుండి కాపాడుగాకా!. ఇందుకోసం అల్లాహ్ తాలా మనం మన అనుబంధాన్ని పెంచుకోవాలి. ప్రత్యేకించి దుఆల వైపుశ్రద్ధను చూపాలి. అహ్మదీయులు ఇటు వైపు ప్రత్యేకమైన శ్రద్ధను కనబర్చాలి.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 04 అక్టోబర్ 2024, ( 04 ఇఖా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ప్రస్తుతం జుమా ప్రసంగాలలో అహజాబ్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతున్నది. ఆ యుద్ధ మరికొన్ని వివరాలు ఇలా ఉన్నాయి. అన్యారాధులు ఖంధకాన్ని దాటిన కూడ వారికి ఎలాంటి విజయం లభించలేదు. పైగా వారికి తీవ్రమైన అవమానం జరిగింది. అందువలన వారందరు ఉదయం వేళ మరల మూకుమ్మడిగా దాడి చేయాలని, ఎవరు కూడ వెనకుడు వేయకూడదని నిశ్చయించుకున్నారు. అలా రాత్రి మొత్తం వారు ఏర్పాట్లు చేసుకున్నారు. సూర్యోదయం కంటే ముందు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు ఖందకం వద్దకు వచ్చి నిలబడ్డారు. అన్యారాధులు నలువైపుల నుండి ఖందకాన్ని ముట్టడి చేశారు. ఒక సైనిక బృంధాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శిభిరం వైపు పంపించారు. వారిలో ఖాలిద్ బిన్ వలీద్ కడ ఉన్నాడు. ఖందకాన్ని దాటుటకు పదే పదే ప్రయత్నిస్తూనే బాణాలతో యుద్ధం చేస్తున్నారు. అన్యారాధులు ఖందకాన్ని దాటుటకు ముసల్మానులు ఏ సమయంలో అజాగ్రత ఉంటారో అని అవకాశం కోసం ఎదురు చూడసాగారు. ఈ దాడులు మరియు ప్రయత్నాలు కొద్ది కొద్ది విరామం తరువాత జరుగుతుండేవి. ఆ సమయంలోనే వహిషి బిన్ హర్బ్ తన చిన్నపాటి భర్చితో తుఫైల్ బిన్ నుమాన్ రజిను మరియు మరికొందరు తుఫైల్ బిన్ మాలిక్ బిన్ నుమాన్ రజిను హతమార్చగా వారు అమరులైనారు. అదే విధముగా హజ్రత్ సఅద్ బిణ్ ముఆఅజ్ రజికు కూడ ఒక బాణము తగలడం వలన వారు రజి కూడ తీవ్రముగా గాయపడ్డారు. అలా ఆ గాయం వలనే కొన్ని రోజుల తరువాత వారు రజి కూడ అమరులైనారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 380, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజి 345, ప్రచురణ దారుస్సలాం)**

ఆ రోజునే ముసల్మానులు తమ నమాజ్‌లను సమయానికి చదువుకోవడానికి కూడ వీలు లేకుండా పోయింది. ఆ రోజు అన్యారాధులు పదే పదే దాడులు చేయడం మరియు విరామం లేకుండా పోరాటం చేయడం వలన జరిగిన సంఘటనలను చూసినచో తెలియునదేమనగా, తదుపరి కథకులు ఆ రోజు ఘటనలను సరియైన విధముగా గుర్తుంచుకోలేక పోయారు. అందువలన కొన్ని రోజుల తరువాత తయారైన కథనమేమనగా, ఆ రోజు ముసల్మానులు మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ జొహర్ నమాజ్ గాని, అసర్ నమాజ్ గాని చదవలేక పోయారు. చివరికి సూర్యాస్తమయం అయ్యింది. అలా ఆ నమాజ్‌లను సూర్యాస్తమయం తరువాత చదవడం జరిగింది. సాధారణగా ఈ కథనాన్ని పేర్కొవడం జరుగుతుంది.

కొందరు చరిత్రకారులు ఎంతగా కల్పితాలను చేర్చినారనగా, ముసల్మానులు జొహర్ మరియు అసర్ నమాజ్‌లు చదవడం కోసం అస్తమయమైన సూర్యుడిని అల్లాహ్ తాలా మరల పంపినాడని పేర్కొన్నారు. వాస్తవానికి అలా జరుగలేదు. ఆ రోజును ముసల్మానులు చాలా భారముగా గడిపారనుటలో ఎలాంటి సందేహం లేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో పాటు ముసల్మానులందరు కూడ నిరంతర దాడులను ఎదుర్కొనుటలోనే నిమగ్నమై ఉన్నారు. కాని దాని అర్థం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదవలేని స్థితిలో ఉన్నారనడం సరికాదు. కఠినమైన రోజే, కాని నమాజ్‌ను వదిలి వేయునంతటి కఠినమైన రోజు మాత్రం అస్సలు కాదు. ఆ రోజు కూడ నమాజ్‌లను చదివారు. కాని ఒక ఆందోళన కర స్థితిలో మరియు భయంతో కూడిన స్థితిలో ఆ నమాజ్‌లను చదివారు. మరల తెలియునట్టి విషయమేమనగా, అసర్ అనగా సాయంత్రం వేళలలో ఈ దాడులు ఎంతగా అధికమయ్యాయి అనగా అసర్ నమాజ్ చదవడంలో చాలా ఇబ్బంధి ఎదురైనది. చాలా తొందర తొందరగా నమాజ్ చదవడం జరిగింది.

సీరత్ ఖాతమున్నబియ్యిన్ (స)లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విషయాన్ని ఇలా పేర్కొన్నారు. " ఆ రోజు ముసల్మానులందరి నమాజ్‌లు సమయానికి చదవబడలేదు అని పేర్కొనడం సబబు కాదు. " నమాజ్‌లు చదవలేదు అని చెప్పడం సరికాదు. "నిజానికి చూసినచో కొన్ని సరైన కథనాల ద్వారా నిరూపిత మైనదేమనగా, అక్కడ జరిగింది కేవలం, అప్పటి వరకు ఇలాంటి భయాందోళన స్థితిలో నమాజ్ చదివే విధానం ఇంకా తెలియక పోవడం వలన దాడులను ఎదుర్కొనుటలో మరియు శత్రువులను అడ్డుకోవడంలో అందరు నిమగ్నమై ఉ న్నందున ఒక నమాజ్ అనగా అసర్ నమాజ్ సమయం దాటిన తరువాత అనగా మఘ్‌రిబ్ నమాజ్‌తో కలిపి చదవడం జరిగింది. మరికొన్ని కథనాల దృష్ట్యా చూసినచో కేవలం జొహర్ మరియు అసర్ నమాజ్‌లే సమయానికి అనుకూలంగా చదవలేక పోయారన తెలుస్తుంది. "

**(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 588)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు ఇలా పేర్కొన్నారు.

" ఒకరోజు దాడులు ఎంత తీవ్రముగా జరిగాయనగా, వాటి ఫలితముగా ముసల్మానులు కొన్ని నమాజ్‌లను సమయానికి చదవలేక పోయారు. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా బాధ కల్గింది. ఆ బాధ వలన

హుజూర్ (స) ఇలా అన్నారు. అల్లాహ్ తాలా అన్యారాధులను శిక్షించుగాకా!. వారు మన నమాజ్‌లను వృధా చేశారు... ఈ వాక్యం ద్వారా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలపై మనకు చాలా స్పష్టత లభిస్తుంది. పైగా మనకు తెలియునదేమనగా, హుజూర్ (స)కు ఈ ప్రపంచంలో అన్నిటి కంటే అత్యంత ప్రియమైన కార్యాచరణ అల్లాహ్ తాలాను ఆరాధించడం. నిజానికి ఆ సమయంలో శత్రువులు నలువైపుల నుండి మదీనాను చుట్టుముట్టారు. ఒకవైపు మదీనా పురుషులు ఖందకం వద్ద ఉన్నారు, మరోవైపు మహిళలు, పిల్లలు భయాందోళనలో ఉన్నారు. శత్రువులు మదీనాలోకి ఎక్కడ ప్రవేశిస్తారో అని ఎప్పటికప్పుడు మదీనా ప్రజల గుండెలు భయంతో కొట్టు మిట్టాడుతున్నాయి. ఆ సమయంలో కూడ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆకాంక్ష సమయానికి తన ఆరాధ్యదైవాన్ని పూర్తి భక్తితో ఆరాధించడం." అనగా చాలా భయంకరమైన పరిస్థితిలో కూడ నమాజ్‌లు ఎక్కడ మిగిలిపోతాయో అని మాత్రమే కలత చెందేవారు. " ముసల్మానుల ఆరాధనలు, యూదుల వలే, క్రైస్తవుల వలే, హైందవుల వలే వారానికి ఒక ప్రత్యేకమైన రోజు చెల్లించునట్టివి కావు. నిజానికి ముసల్మానులు ప్రతి రోజు 5 పూటలు నమాజ్‌లు చదవవలసి ఉంటుంది. అలాంటి భయంకరమైన స్థితిలో చాలా భక్తి శ్రద్ధలతో సామూహికముగా 5 నమాజ్‌లను చదవడం అటు ఉంచినచో, ఒక్క నమాజ్ చదవడమే మానవులకు కష్టంగా ఉంటుంది. అయినా కూడ అలాంటి విపత్కర పరిస్థితులలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ 5 పూటల నమాజ్‌లను కూడ సమయం ప్రకారంగా చదివేవారు. కాని ఒక్కరోజు శత్రువుల భీకరమైన దాడుల వలన హుజూర్ (స) తమ ఆరాధ్యదైవాన్ని భక్తితో, మనస్ఫూర్తిగా ఏకాగ్రతతో సమయం ప్రకారం చదవలేక పోవడంతో హుజూర్ (స)కు చాలా బాధ కల్గింది. " **(దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 273-274)**

ఈ కాలపు న్యాయనిర్ణేత, ధర్మకర్త అయినా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు రాత్రివేళ ఆలస్యముగా నమాజ్ చదివినట్లుగా తెల్పునట్టి కథనాలను బలహీన కథనాలుగా మరియు కేవలం ఒక కథనాన్ని అనగా అసర్ నమాజ్ కొంత ఆలస్యముగా చదవడం జరిగింది అని పొందుపర్చబడిన కథనాన్ని మాత్రమే సరైనదిగా పేర్కొన్నారు.

ఖందకం యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాలుగు నమాజ్‌లను కలిపి సమయం తరువాత చదివారు అని ఒక ఫాద్రి చేసిన ఆరోపణకు సమాధానంను ఇస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వస్సలాం ఇలా తెలిపారు.

" ఖందకం త్రవ్వుచున్న సమయంలో నాలుగు నమాజ్‌లు ఏకం చేసి చదవడం జరిగింది అనే మూర్ఖత్వపు, అనాలోచిత ఆరోపణకు సమాధానం ఏమిటనగా, ధర్మ విషయంలో ఎలాంటి ఒత్తిడి లేదని అనగా మానవున్ని నాశనం చేసేఅంతటి కఠినత్వం లేదని అల్లాహ్ తాలా తెల్పినాడు. అందుకే అతడు ఇబ్బంధికరమైన మరియు అత్యవసర సమయాలలో నమాజ్‌లను ఏకం చేసుకోను మరియు నమాజ్‌లోని రకాతులను తగ్గించి చదువుకునే వెసలుబాటును కల్పించాడు. కాని ఇక్కడ నమ్మదగిన హదీస్‌లలో ఎక్కడ కూడ నాలుగు నమాజ్‌లను ఏకం చేశారని ప్రస్తావించలేదు. " అలా ఏకం చేయవచ్చును, కాని అలా ఏకం చేసినట్లుగా ఎక్కడ కూడ, ఎలాంటి నమ్మకమైన హదీసులలో కూడ నాలుగు నమాజ్‌లను ఏకం చేసి చదివారు అని పేర్కొనబడలేదు. " వాస్తవానికి సహీ బుఖారి విశ్లేషణల గ్రంథమైన ఫతహుల్ బారిలో కేవలం ఒకే ఒక్క నమాజ్ అనగా అసర్ నమాజ్ కొంత ఆలస్యముగా చదవడం జరిగిందని మాత్రమే పేర్కొనడం జరిగింది."

హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఒకవేళ మీరు ఇప్పుడు నా ముందు ఉన్నట్లయితే మేము నిన్ను కూర్చోబెట్టి అడిగేవారము. " అనగా నీవు ఎక్కడి నుండి ఆ విషయాన్ని సేకరించావు? అని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అట్టి ఆరోపణ చేసిన వ్యక్తిని ఉద్దేశించి అలా అన్నారు. ఒకవేళ నీవు నా ముందు ఉన్నట్లయితే నీవు ఆ విషయాన్ని ఎక్కడి నుండి, ఎలా సేకరించావు? అని అడిగేవాడిని. హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. " ఆ నాలుగు నమాజ్‌లు వృధా అయినట్లుగా అందరు ఏకాభిప్రాయాన్ని కల్గియున్నారా?. నాలుగు నమాజ్‌లు నిబంధనల ప్రకారం ఏకం చేసి చదవవచ్చును. అనగా జొహర్, అసర్‌లు మరియు మఘ్‌రిబ్, ఇషాలు. హాం జొహర్, అసర్ , మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లన్నియు కలిపి చదివారు అని తెల్పునట్టి కథనం బలహీనమైనది. ఇతర అనేక కథనాలు ఆ కథనాన్ని ఖండిస్తున్నాయి. కేవలం అసర్ నమాజ్ మాత్రమే కొంత ఆలస్యముగా చదవడం జరిగిందని మాత్రమే నిరూపితమైనది. "

**(నూరుల్ ఖుర్‌ఆన్, సంఖ్య 2, రూహాని ఖజాయిన్ సంపుటి 9, పేజి 390)**

మొత్తానికి ఇక్కడ స్పష్టమైన విషయమేమనగా, ఆ రోజు నమాజులన్ని ఏకం చేసి చదవలేదు. కేవలం అసర్ నమాజ్ మాత్రమే ఆలస్యముగా చివరి సమయంలో చదవడం జరిగింది. తక్కువ సమయం మిగిలి ఉండెను. అయినా కూడ ప్రశాంతంగా, మనస్ఫూర్తిగా చదవలేక పోయాము అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆవేదన కల్గింది.

అహజాబ్ యుద్ధ వివరణలో మరల ఇలా పేర్కొనడం జరిగింది. అహజాబ్ యుద్ధం ముసల్మానుల ఎముకలను విరగదీసినట్లుగా చేసింది. యుద్ధ భయమే కాకుండా, ఆకలి దప్పికలు, తీవ్రమైన చలి వంటి సమస్యలు కూడ ఎదురైనాయి. కొన్ని రోజుల వరకు ఆకలితో ఉండవలసి వచ్చింది. ఆ సమయంలో అదృష్టవశాత్తు, దైవ సహాయం ఈ విధముగా అందినది. అనగా ముసల్మానుల ఒక బృందం తమ సమీప బంధువును సమాధి చేయుటకు వెళ్ళుచుండగా, మక్కా కు చెందిన ఖురైషులు బనూ ఖురైజా వారికి ఆహార పదార్థాలతో కూడిన సమాగ్రి సంచులను 20 ఒంటెలపై సమకూర్చి పంపించిన ఆ ఒంటెలు ఎదురు పడ్డాయి. ఈ సామాగ్రిని హుయ్యా బిన్ అఖ్తబ్ యొక్క ప్రత్యేక సిఫారిస్సు వలన పంపడం జరిగింది. చిన్నపాటి యుద్ధం తరువాత ముసల్మానులు ఆ సామాగ్రి కల్గిన ఒంటెలను ఆధీనపర్చుకోని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకరావడం జరిగింది. ఖందకం వద్ద ఉన్న ముసల్మానులందరు ఆ సామాగ్రిలో నుండి భుజించారు. కొన్ని ఒంటెలను కోసి వండుకున్నారు. మిగిలిన సామాగ్రి మరియు ఒంటెలను యుద్ధం ముగిసిన తరువాత మదీనా నగరానికి తీసుకవెళ్ళారు. ఖురైష్‌ల సైన్యాధిపతి అయినా అబూ సుఫ్యాన్‌కు ఈ విషయం తెలిసినప్పుడు హుయ్యా ఎంతటి దురదృష్టవంతుడో కదా!. ఇప్పుడు మనం వెనుదిరిగి వెళ్ళుటకు, మన సామాగ్రిని మోయడానికి మన వద్ద ఒంటెలు లేవు కదా! అని అన్నాడు. (సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పేజి 382, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్) యుద్ధ పరిస్థితులలో ఏ విధముగానైతే వారు చుట్టు ముట్టారో అదే విధముగా ఇలా చేయడం కూడ సమంజసమే. ఆ పరిస్థితులలో ఒకవేళ ముసల్మానులు వారి ఆహార సామాగ్రిని ఆధీన పర్చుకున్నారంటే యుద్ధ తంత్రముగా అది సరైనదే.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అహజాబ్ కు వ్యతిరేకముగా శపించిన ప్రస్తావన కూడ లభిస్తుంది. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోమవారం, మంగళవారం, బుధవారం జొహర్ అసర్ మధ్య సమయంలో ఖందకం వద్దకు వచ్చారు. తాము కప్పుకున్న దుప్పటిని నేలపై పరిచి, ఆ దుప్పటిపై నిలబడి, చేతులు పైకి ఎత్తి అహజాబ్ వారిని శపించారు. హజ్రత్ జాబిర్ రజి ఇలా తెలిపారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖములోని ఆనందాన్ని మేము గుర్తించాము. అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ ఔఫా రజి ఇలా తెలియజేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అహజాబ్ శత్రువులకు వ్యతిరేకముగా దుఆ చేశారు. అబూ నయీమ్ ఇంత కథనాన్ని పొడిగ్గూ ఇలా తెలిపారు. తన కథనములో వారు ఈ విషయాన్ని జోడిస్తూ ఇలా తెలిపారు. హుజూర్ (స) సూర్యాస్తమయం వరకు ఎదురు చూశారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల మధ్య నిలబడి ఇలా అన్నారు. ఓ ప్రజలారా! మీరు శత్రువులతో తలపడాలని ఆకాంక్షించకుము. మీరు అల్లాహ్ తాలా నుండి సురక్షితాన్ని ఆశించుము. ఒకవేళ మీ శత్రువులతో మీకు యుద్ధం చేయవలసి పరిస్థితియే వచ్చినచో అప్పుడు ఓర్పును ప్రదర్శించుము. (అనగా ధైర్యముగా పోరాము చేయుము) నిశ్చయముగా ఖడ్గాల దాడుల క్రిందనే స్వర్గం ఉన్నదనే విషయాన్ని తెలుసుకొనుము.

మరల ఇలా తెలిపారు. **అల్లాహుమ్మా మున్‌జిలల్ కితాబి సరీఅల్ హిసాబి ఇహ్‌జిమిల్ అహ్‌జాబ అల్లాహుమ్మ హ్‌జిమ్ హుం వన్ సుర్‌నా అలైహిం.** ఓ అల్లాహ్! ధర్మ గ్రంథాన్ని అవతరింపజేయువాడా!, త్వరగా లెక్కలు తేల్చువాడా!, నీవే శత్రువు సైన్యాన్ని ఓటమికి గురి చేయుము. ఓ అల్లాహ్! వారిని ఓడించుము. వారికి వ్యతిరేకముగా మాకు సహాయమును అందించుము.

మరొక కథనములో ఈ విధమైన దుఆ గలదు. **అల్లాహుమ్మా ఇన్ని అన్‌షుదుక అహదక వవఅదక అల్లాహుమ్మా ఇన్ తషఅ లా తుఅబద్.** అనగా ఓ అల్లాహ్! నేను నీ వాగ్దానం, ప్రతిజ్ఞలను నీకు గుర్తు చేస్తూ విన్నవించుకుంటున్నాను. ఓ అల్లాహ్! ఒకవేళ నీవు కోరుకున్నచో నీకు ఈ ప్రార్థనలు చేయబడవు.

అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా తెలిపారు. మేము ఇలా విన్నవించుకున్నాము. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! కాలేయము నోటిలోకి వచ్చింది. చాలా దుర్లభమైన స్థితిలో ఉన్నాము. మేము వేడుకోవడానికి ఏమైన పదాలు (దుఆలు) ఉన్నాయా?. లేకా మేము దుఆ చేయడానికి ఏదైన దుఆను నేర్పించండి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. హాం దుఆలు ఉన్నాయి. మీరు ఇలా దుఆ చేయండి. **అల్లాహుమ్మ స్తుర్ ఔరాతినా వ ఆమిన్ రౌఆతినా.** ఓ అల్లాహ్ మా లోపాలను కప్పి పుచ్చుము, మా భయాన్ని దూరం చేయుము.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెలిపారు. " కొందరు ముసల్మానులు భయాందోళనలకు గురై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! పరిస్థితులు చాలా భయంకరముగా ఉన్నాయి. బాహ్యముగా చూసినచో మదీనాను కాపాడడం చాలా కష్టం అనిపిస్తుంది. ఇప్పుడు మీరు అల్లాహ్ తాలా ప్రత్యేకముగా దుఆలు చేయండి. మాకు కూడ కొన్ని ఏదైన దుఆను నేర్పించండి. మేము కూడ అలా దుఆ చేస్తాము. ఫలితముగా అల్లాహ్ తాలా అనుగ్రహం మనపై అవతరిస్తుంది. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. మీరు భయపడకండి!. మీరు అల్లాహ్ తాలాతో 'మీ బలహీనతలను కప్పిపుచ్చుమని, మీకు గుండె ధైర్యాన్ని ప్రసాదించుమని, మీ ఆందోళనను దూరం చేయమని' దుఆలు చేయండి. ఆ తరువాత హుజూర్ (స)

స్వయముగా ఇలా దుఆ చేశారు.

**అల్లాహుమ్మా మున్‌జిలల్ కితాబి సరీఅల్ హిసాబి ఇహ్‌జిమిల్ అహ్‌జాబ అల్లాహుమ్మా హ్‌జిమ్‌హుం వ జల్‌జిల్‌హుం**

మరల ఈ దుఆ చేశారు.

**యా సరీఖల్ మక్‌రూబీన యా ముజీబల్ ముజ్‌తర్రీన అక్‌షిఫ్ హమ్మీ వ ఘమ్మీ వ కర్‌బీ ఫ ఇన్నక తరా మా నజలబీ వ బిఅస్‌హాబీ.**

ఓ అల్లాహ్!, ఓ ఖుర్‌ఆన్‌ను నాపై అవతరించిన వాడా!, ఓ త్వరితగతిన తన దాసుల లెక్కలు తీసుకొనువాడా!, ఏకీకృతమైన ఇక్కడికి వచ్చినటు వంటి ఆ శత్రు వర్గాన్ని నీవే ఓడించుము. ఓ అల్లాహ్! నేను మరల నిన్ను వేడుకుంటున్నాను. నీవే వారిని ఓడించుము. మాకు వారిపై విజయాన్ని ప్రసాదించుము. వారి ఆశయాలలో ప్రకంపనాలను సృష్టించుము. ఓ బాధతప్తా ప్రజల బాధపూరిత దుఆలను ఆలకించువాడా! ఓ ఆందోళన పరులా ఆర్తనాధానాలను ఆలకించి సమాధానం ఇచ్చువాడా!. "

ఈ దుఆ యొక్క అర్థమేమనగా, ఓ బాధతప్తా ప్రజల బాధపూరిత దుఆలను ఆలకించువాడా! ఓ ఆందోళన పరులా ఆర్తనాధానాలను ఆలకించి సమాధానం ఇచ్చువాడా!. మా బాధలను, మా ఆందోళనలను, మా చింతనలను నీవే దూరం చేయుము. ఎందుకనగా నాకు నా మిత్రులకు ఎదురైన ఈ కష్టాలను గూర్చి నీకే బాగుగా తెలుసు.

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 275)**

చారిత్రక గ్రంథాలలో ఇలా గలదు. ఒక వైపు యుద్ధం అదే విధముగా తీవ్ర స్థాయికి చేరుకున్నది. మరోవైపు మక్కాకు చెందిన ఖురైష్‌లు మరియు వారి మిత్ర పక్షకులు ఈ సుదీర్ఘ ముట్టడితో విసుగు చెందారు. ఎంత త్వరగా వీలైనచో అంత త్వరగా నిర్ణయాత్మక దాడి చేసి ముసల్మానులను అంతం చేయాలని తొందర పడుతున్నారు. ఎందుకనగా యుద్ధ కోణంలో చూసినచో ముసల్మానులు నలువైపుల నుండి కట్టడి చేయబడ్డారు మరియు బనూ ఖురైజా వంటి మిత్ర పక్షకులు మదీనాలో ఉన్నారు. ఈ అనూకుల పరిస్థితుల దృష్ట్యా అన్యారాధుల నమ్మకం, ఆకాంక్షలు చాలా ఎక్కువగా పెరిగిపోతున్నాయి. కావున అందరం కలిసి ఒక్కసారిగా దాడి చేయాలని, మదీనాలో ఎలాంటి ఆనవాళ్ళు మిగల్చకూడదని వారు భావించసాగారు. అన్యారాధుల నాయకుడు ఇలాంటి వ్యూహాలు చేస్తున్నాడు. ఒకవైపు వ్యూహాలు చేయుచున్న మానవుడు అనగా మానవుడు తన వ్యూహాలను రూపొందిస్తున్నాడు. మరోవైపు అల్లాహ్ తాలా ఎలాంటి వ్యూహాన్ని రచిస్తున్నాడు. దేవుడు రచిస్తున్న దైవ వ్యూహం వారిని చూసి నవ్వుకుంటుంది. అనగా నేను మిమ్ములను ఏమి చేస్తానో చూడండి!. అనగా దైవ వ్యూహం ఎన్నడు గురి తప్పదు. దైవం రూపొందించిన వ్యూహం ప్రకారమే అల్లాహ్ తాలా తన ఒక అదృశ్య శక్తిని కార్యరూపంగా మార్చినాడు.

ఆ వివరాలు ఇలా ఉన్నాయి: సీరత్ ఖాతమున్నబియ్యీన్(స)లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు. " ఘత్ఫాన్ తెగలోని అష్‌జఅ వర్గానికి చెందిన నుఅయిమ్ బిన్ మస్‌వూద్ అనే ఒక వ్యక్తి ఈ యుద్ధంలో ముసల్మానులకు వ్యతిరేకముగా పోరాడుచున్నాడు. అతడు మదీనాకు చేరుకున్నాడు. ఆ వ్యక్తి మనస్సులో ఇస్లాంను స్వీకరించినప్పటికి ఇంకా అన్యారాధులకు తాను ఇస్లాంను స్వీకరించిన విషయాన్ని తెలియనివ్వలేదు. ఈ పరిస్థితుల నుండి ప్రయోజనం పొందుతూ అతడు ఎంతో చాకచక్యమును ప్రదర్శించాడు. ఫలితముగా అన్యారాధులలో విభేదాలు ఏర్పడ్డాయి. నుఅయిమ్ బిన్ మస్‌వూద్ ముందుగా బనూ ఖురైజా వద్దకు చేరుకున్నాడు. అతనికి వారితో పురాతన అనుబంధాలు ఉన్నాయి. అతడు వారి నాయకులను కలిసి వారితో " మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకొని ఖురైష్‌లు మరియు ఘత్ఫాన్ ప్రజలతో కలిసిపోయి మీరు మంచి చేయలదని నాకు అనిపిస్తున్నది. ఖురైష్ మరియు ఘత్ఫాన్ ప్రజలు ఇక్కడ మదీనాలో కొన్ని రోజుల అతిథులుగానే ఉంటారు. కాని మీరు మాత్రం ఎల్లప్పటికి ఇక్కడే ఉండవలసి ఉంది. ఎందుకనగా ఇదే మీ జన్మస్థలం. ఇక్కడ ముసల్మానులతో మీకు అనుబంధాలు కూడ ఉన్నాయి. ఇక్కడి నుండి ఖురైష్‌లు తిరిగి వెళ్ళిపోతున్నప్పుడు వారు మీ గురించి ఏమి పట్టించుకోరని మీరు గుర్తుంచుకోండి. మిమ్ములను ముసల్మానులకు అప్పగించి వెళ్ళిపోతారు. కావున మీరు కనీసం ఖురైష్ మరియు ఘత్ఫాన్ ప్రజలతో మీరు కొంత మందిని మీ పర్యవేక్షణ కోసం మీకు అప్పగించి పొమ్మని కోరండి. తద్వారా వారు మీకు ఎలాంటి ద్రోహం చేయరని మీకు ఒక నమ్మకం కల్గుతుంది " అని అన్నాడు. మొత్తానికి బనూ ఖురైజా నాయకులకు నుఅయిమ్ మాటల ఆంతర్యం అర్థమైంది. కావున తరువాత వారికి ఎలాంటి సమస్య రాకుండా ఉండడం కోసం ఖురైష్‌లను కొంతమందిని రక్షణ కోసం అడుగాలని నిశ్చయించుకున్నారు. ఆ తరువాత నుఅయిమ్ బిన్ మస్‌వూద్ ఖురైష్‌ల నాయకుల వద్దకు వచ్చి వారితో ఇలా అన్నాడు. మీరు వెళ్ళిపోయినా తరువాత తమకు ఏదైన సమస్య వచ్చిపడుతుందో ఏమో అని బనూ ఖురైజా వారు భయాందోళనలకు గురి అవుతున్నారు. అంతేగాకా వారు మీ ఈ కూటమి చూసి కంపిస్తున్నారు. అందువలన ముందు జాగ్రత కోసం మీకు చెందిన కొంత మందిని వారు తమ రక్షణ కోసం అడుగాలని నిశ్చయించుకున్నారు. కాని మీరు వారికి ఎవరిని కూడ ఇవ్వద్దు. పొరపాటున వారు మీకు ద్రోహం చేస్తూ, మీ ప్రజలను ముసల్మానులకు అప్పగించవచ్చును. మొ॥నవి. అదే విధముగా అతడు తన తెగవారైన ఘత్ఫాన్ వద్దకు కూడ వెళ్ళాడు. ఇలాంటి మాటలనే చెప్పాడు. మరోవైపు ఖురైష్‌లు మరియు ఘత్ఫాన్ ప్రజలు కలిసి మూకుమ్మడిగా ముసల్మానులపై దాడి చేయాలని చూస్తున్నారు. ఈ దాడి మదీనా నగరం నలువైపుల నుండి ఒకే సమయంలో చేయాలి. తద్వారా ముసల్మానుల సంఖ్యా పరంగా తక్కువగా ఉన్నందున వారు ఈ దాడిని ఎదుర్కొలేక పోతారు. ఏదో ఒక ప్రాంతంలో వారి క్రమ బద్ధత తెగిపోతుంది. క్రమబద్ధత తెగిపోవడం వలన దాడి చేయువారికి నగరంలోకి ప్రవేశించుటకు మార్గం దొరుకుతుంది అని సమాలోచనలు చేసుకుంటున్నారు. ఈ సమాలోచనల మేరకే వారు బనూ ఖురైజా వారికి ఒక సందేశాన్ని పంపించారు. అదే మనగా, " ముట్టడి సుదీర్ఘమవుతుంది. ప్రజలు విసుగు చెందుతున్నారు. కావున అన్ని తెగలు కలిపి ఒక్కసారిగా మూకుమ్మడిగా రేపు ఉదయం ముసల్మానులపై దాడి చేయాలని నిశ్చయించుకున్నాము. కావున మీరు కూడ రేపటి దాడి కోసం సిద్దముగా ఉండండి. " బనూ ఖురైజా వారితో ముందుగానే నుఅయిమ్ బిన్ మస్‌వూద్ మాట్లాడినాడు కావున, వారు సమాధానంగా " రేపు శనివారం. అందువలన మేము దాడిలో పాల్గొనలేము. అంతేగాకా తరువాత మీరు మాకు ఎలాంటి ద్రోహం చేయరని మాకు నమ్మకం కలుగడం కోసం మీరు మా వద్దకు మీకు చెందిన కొంత మందిని రక్షణ కోసం పంపించండి. అలా కానిచో మేము ఈ దాడిలో పాల్గొనము" అని పంపించారు. అలా ఖురైష్‌లకు మరియు ఘత్ఫాన్ తెగల వారికి బనూఖురైజా వారి నుండి ఇలాంటి సమాధానం వచ్చినందుకు వారు ఆశ్చర్యపోయారు. ఆపై బనూ ఖురైజా మనకు ద్రోహం చేస్తుందని నిజంగా నుఅయిమ్ మనకు ముందే సత్యం చెప్పాడు. అని ఆలోచించుకోసాగారు. మరోవైపు ఖురైష్ మరియు ఘత్ఫాన్ తెగల నుండి బనూ ఖురైజా వారికి సమాధానంగా "మేము మీకు ఎవరిని అప్పగించము. మీరు సహాయంకు రావాలనుకున్నచో రావచ్చును" అని కబురు పంపగా, ఇటు బనూ ఖురైజా వారు కూడ నుఅయిమ్ మనకు మంచి సలహా ఇచ్చాడు. నిజానికి ఖురైష్‌లు మరియు ఘత్ఫాన్‌ల ఉద్దేశాలు సరిగా లేవు అని భావించుకోసాగారు. మొత్తానికి ఈ విధముగా నుఅయిమ్ వేసిన ఎత్తుగడ వలన అన్యారాధులలో విభేదాలు తలెత్తాయి. కూటమిలో భీటలు పారిపోయాయి. " ఇరువురు పరస్పరం అనుమానించుకోసాగారు. " ఈ ఎత్తుగడను నుఅయిమ్ అమలు పరిచాడు. కాని ఈ సమయంలో నుఅయిమ్ ఎంతటి చాతుర్యంను ప్రదర్శించాడనగా, అలాంటి ప్రమాధకరమైన స్థితిలో కూడ సాధ్యమైనంత వరకు తన నోటి నుండి అబద్ధంగాని, ఇతరుల పేరును వాడడం గాని చేయ లేదు. మిగిలిన విషయానికి వచ్చినచో, మానవుడు తన శత్రువుల నుండి తనను తాను కాపాడుకోవడం కోసం చేయునట్టి ఇలాంటి ఎత్తుగడలు " సాకును చూపడం వంటివి అనుసరించడం "వ్యూహాలను ఆచరించడం, ఏదేని పథకాన్ని రచించడం వంటి వాటిపై ఆరోపణలకు అవకాశం లేదు. నిజం చెప్పాలంటే ఇదొక యుద్ధ తంత్రంలోని అత్యంత లాభదాయకమైన నేర్పు. ఇలాంటి వాటి ద్వారా దుష్ట శత్రువులను మట్టి కరిపించవచ్చును. అదే విధముగా అనవసరమైన రక్తపాతాన్ని సృష్టించకుండా అడ్డుకోవడంలో చాలా ఉపయోగపడుతుంది. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి ఎం.ఏ పేజి 591-593)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెలియ జేశారు. "కొన్ని రోజుల తరువాత ఇరు వర్గాల వారు (ఖురైష్‌లు మరియు ఘత్ఫాన్ తెగవారు) ఒక నిర్ణయానికి వచ్చారు. అదేమనగా ఒక నిర్ణయిత సమయంలో యూదుల మరియు అన్యారాధుల సైన్యం మూకుమ్మడిగా ముసల్మానులపై దాడి చేయాలి. కాని ఆ సమయంలో అల్లాహ్ తాలా సహాయ సహకారాలు ఒక అద్భుత రూపంలో బహిర్గతమయ్యాయి. ఆ వివరాలు ఈ విధముగా ఉన్నాయి. ఘత్ఫాన్ తెగకు చెందిన నుఅయిమ్ అనే వ్యక్తి మనస్సులో ఇస్లాంను స్వీకరించాడు. ఈ వ్యక్తి కూడ అన్యారాధులతో కలిసి మదీనా వద్దకు వచ్చాడు. కాని అవకాశం దొరికినచో తాను ముసల్మానులకు సహాయం చేయాలని ఎదురుచుస్తున్నాడు. ఒంటిరి వాడు ఏమి చేయగలడు. అదే సమయంలో యూదులు అన్యారాధులతో కలిసిపోవడాన్ని అతడు గమనించాడు. ఇప్పుడు బాహ్యముగా ముసల్మానులను రక్షించడానికి ఎలాంటి మార్గము కనిపించడంలేదు. ఆ పరిస్థితులను చూసి అతడు ఎంతగా ప్రభావితుడైనాడనగా, ఈ విపత్తును దూరం చేయడానికి తాను ఏదో ఒకటి చేయాలని బలంగా నిశ్చయించుకున్నాడు. ఈ క్రమంలో ఎప్పుడైతే ఇరువర్గాల వారు మూకుమ్మడిగా ముసల్మానులపై దాడి చేయాలని నిర్ణయించుకున్నారో అప్పుడు ఆ వ్యక్తి బనూ ఖురైజా వద్దకు వెళ్ళాడు. వారి నాయకులను కలిసి వారితో ఇలా అన్నాడు. ఒకవేళ అరబ్‌ల సైన్యం పారిపోయినచో ముసల్మానులు మీ పట్ల ఎలా వ్యవహరిస్తారో మీరే చెప్పండి? అని అడిగాడు. అంతేగాకా మీరు ముసల్మానులతో ఒప్పదం చేసుకున్నారు. ఇప్పుడు అలా చేసుకున్న ఒప్పందాన్ని, వాగ్దానాలను రద్దు చేసుకున్నారు. దాని ఫలితముగా మీకు ఎలాంటి శిక్ష లభిస్తుందో మీరే ఆలోచించుకోండి. వారి మనస్సులో కొంత భయం కల్గింది. అందువలన ఇప్పుడు మేము ఏమి చేయాలి? అని వారు అతనిని అడిగారు. అందుకు నుఅయిమ్ ఇలా అన్నాడు. అరబ్‌లు

మూకుమ్మడిగా దాడి చేయుటకు మీ సహాయాన్ని కోరినప్పుడు, మీరు అన్యారాధులను మీ 70 మందిని మాకు రక్షణ కొరకు మా వద్దకు పంపించండి అని కోరండి. వారు మా కోటలను కాపాడుతారు. అప్పుడు మేము మదీనా నగరం వెనుక భాగం నుండి వారిపై దాడలు చేస్తాము అని చెప్పండి" అనగా ముసల్మానులపై " ఆ తరువాత అతడు అక్కడి నుండి బయలుదేరి అన్యారాధుల నాయకుల వద్దకు వచ్చాడు. వారితో ఇలా అన్నాడు. ఈ యూదులు మదీనాకు చెందిన నాగరీకులు. ఒకవేళ వారు మంచి అవకాశం చూసుకోని మీకు ద్రోహం చేసినచో అప్పుడు మీరు ఏమి చేస్తారు?. ఒకవేళ వారు ముసల్మానులను సంతోష పెట్టుటకు, తమ తప్పిదాలను మన్నింప జేసుకోవడానికి మీకు చెందిన కొంత మందిని తమ కాపలా కోసం అడిగి, ఆ తరువాత వారిని ముసల్మానులకు అప్పగించినచో అప్పుడు మీరేమి చేస్తారు? . కావున వారు మీతోనైన సరిగ్గా ఉంటారా? లేదా? అని మీరు ముందుగా వారిని పరీక్షించి చూడాలి. ఇందుకు మీరు వారిని మీతో కలిపి త్వరగా యుద్ధంలో పాల్గొనడానికి అహ్వానించండి, అని సలహా ఇచ్చాడు. అన్యారాధుల నాయకులు అతని సలహాను సరైనదిగా భావించారు. కావున మరుసటి రోజున " మేము మూకుమ్మడిగా దాడి చేయాలని నిశ్చయించుకున్నాము. మీరు కూడ మీ సైన్యంతో పాటు రేపు దాడిచేయండి. " అని ఒక సందేశాన్ని పంపించారు. అందుకు బనూ ఖురైజా వారు ముందుగా రేపు శనివారం కావున మేము శనివారం రోజున దాడులు చేయము అని సమాధానం ఇచ్చారు." అనగా శనివారం రోజున మేము యుద్ధం చేయము అని అన్నారు. "రెండవ విషయమేమనగా, మేము మదీనా నాగరికులము. మీరు బయటివారు. ఒకవేళ మీరు యుద్ధాన్ని వదిలి వేసి వెళ్ళినచో మా పరిస్థితి ఏంటి?. కావున ముందు జాగ్రత కొరకు మీరు మాకు మీ 70 మందిని మాకు కాపలా గా పంపించండి. అప్పుడే మేము యుద్ధంలో పాల్గొంటాము అని తేల్చి చెప్పారు. అన్యారాధుల మనస్సులో మొదటి నుండే అనుమానం ఉన్నందున వారు యూదుల విన్నపం మేరకు తమ వారిని పంపించడానికి తిరస్కరించారు. ఆపై ఇలా అన్నారు. ఒకవేళ మీరు మాతో స్వచ్ఛమైన ఒప్పందం చేసుకున్నచో మీరు ఇలాంటి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడరు అని అన్నారు. ఈ సమాధానం వలన అటు యూదులలో అనుమానం ఇంకా బలపడింది. ఇటు అన్యారాధుల మనస్సులు కూడ ఆనుమానించడం మొదలు పెట్టాయి. ఒక్కసారి అనుమానం పుట్టుకొచ్చిన తరువాత వీరత్వ స్ఫూర్తి కూడ చల్లబడిపోతుంది అనేది ఒక సామెత. "

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 280-281)**

అల్లాహ్ తాలా అద్భుత శక్తి ఒకరోజు రాత్రి తూఫాన్ రూపంలో ముసల్మానులపై బహిర్గతమైనది. ఆ కారణంగా కూడ అహజాబ్ యుద్ధంలో పాల్గొన్న వారు, వివిధ తెగల వారు, అన్యారాధులు, దాడులు చేయడానికి వచ్చిన వారు పారిపోవడం జరిగింది. ఆ వివరాలు ఈ విధముగా ఉన్నాయి. ఇబ్నే ఇస్హాఖ్ ఇలా వ్రాసారు. అల్లాహ్ తాలా తీవ్రమైన చలి కాలంలో చాలా భయంకరమైన తూఫాన్‌ను పంపించాడు. ఆ గాలివాన వలన అన్యారాధుల దేగులు పొయ్యిలపై నుండి క్రిందికి పడిపోయాయి. పాత్రలు గాలికి కొట్టుక పోయాయి. బిలాజరి ఇలా పేర్కొన్నారు. మరల అల్లాహ్ తాలా అన్యారాధులకు వ్యతిరేకముగా ముసల్మానుల పక్షంలో ఒక తూఫాన్ ద్వారా సహాయంను అందించాడు. ఇది చాలా భయంకరమైన తూఫాన్. ఆ తూఫాన్ వారిని ఏడ్చునట్లుగా చేసింది. వారిలో బలహీనతను, పిరికితనంను కల్గిజేసింది. అన్యారాధులు చతికిల పడిపోయారు. వారి శిభిరాలు కొట్టుకపోయాయి. తూఫాన్ వారిని దూరంగా విసిరి వేసింది. దేవదూతలు వారిని కప్పివేశారు. వారి కన్నులు కనిపించకుండా చేశారు. చివరికి వారు వెనుదిరిగారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పేజి 386-387, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఈ వివరాలను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా పేర్కొన్నారు. " నుఅయిమ్ బిన్ మస్వూద్ యొక్క ఈ శాంతిపూరిత ప్రయత్నం వృధా అయ్యే అవకాశం ఉండెను. అంతేగాకా ఒక చిన్నపాటి తడబాటు తరువాత మరల అన్యారాధులలో ఐక్యత మరియు నిలకడల స్ఫూర్తి నిలిచిపోయేది. కాని అల్లాహ్ తాలా తన ఒక అద్భుత శక్తిని ప్రదర్శించాడు. అదేమనగా, ఆ ఘటనలు జరిగిన తరువాత రాత్రివేళ తీవ్రమైన తూఫాన్ వచ్చింది. దాని ఫలితముగా విశాలమైన మైదానంలో ఉన్నటు వంటి అవిశ్వాసుల శిభిరాలలో ఒక్కసారిగా ఆ భయంకరమైన తూఫాన్ భీభత్సాన్ని సృష్టించింది. శిభిరాలు కొట్టుకపోయాయి. గోడగా ఏర్పాటు చేసుకున్న పరదాలు కూడ కొట్టుకపోయాయి. వంట దేగులు పొయ్యిలోనే బోర్లాపడ్డాయి. ఇసుక మరియు తురిమిన కంకరతో కూడిన వర్షం ప్రజల కన్నులను, చెవులను, ముక్కులను నింపివేసింది. అన్నింటిని మించిన అద్భుతం ఏమి జరిగిందనగా, అనాధిగా కొనసాగుతున్న సాంప్రదాయం ప్రకారం తమ జాతి జ్యోతిని ఎంతో జాగ్రత వెలిగింది, ఆది ఆరిపోకుండా దానిని కాపాడడం జరుగుతుంది. అటు వంటి జ్యోతి కూడ అటు, ఇటు గా వీస్తున్న గాలులకు, మట్టి మరియు కంకర రేణువుల వలన ఆరిపోయాయి. " వారికి ఆ జ్యోతులపై చాలా నమ్మకం ఉండేది. వాటిని ఆరిపోకుండా జాగ్రతగా చూసుకునేవారు. "ఆ దృశ్యాలు అన్యారాధుల అపోహకల్పిత మనస్సులను ఒక్కసారిగా కుదిపివేశాయి. నిజానికి ముందు నుండే వారి మనస్సులు ముట్టడి పొడించుక పోవడం వలన, కూటమి వర్గాల పరస్పర అపనమ్మకాల వలన ఆందోళన మరియు ఆవేధనకు గురి కాసాగాయి. కావున వారు సర్దుకోలేక పోయారు. అందువలన సూర్యోదయానికి ముందే మదీనా నగరపు వాతవరణ పరిసరాలు అన్యారాధుల సైన్యపు గాళి దూళిల నుండి పూర్తిగా శుభ్రమై పోయింది. ఈ క్రమంలో ఏమి జరిగిందనగా, తూఫాన్ భీకరముగా కొనసాగుచుండగా, అబూ సుఫ్యాన్ తన చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి నాయకులు పిలుచుకోని వారితో " మన కష్టాలు ఇంకా పెరిగిపోతూనే ఉన్నాయి. ఇప్పుడు ఇంకా ఇక్కడ ఉండడం అంత మంచిది కాదు. అందువలన మనం ఇక్కడి నుండి తిరిగి వెళ్ళిపోవడమే మనకు చాలా మంచిది. ఎవరు వెళ్ళిన వెళ్ళక పోయినా నేను మాత్రం ఇక్కడి నుండి వెళ్ళుతున్నాను " అని అన్నాడు. అలా చెప్పిన తరువాత అతడు తన సైనికులందరిని తిరుగు ప్రయాణానికి సిద్ధం కమ్మని ఆదేశించాడు. అలా అతడు తన ఒంటెపై స్వారి చేస్తూ వెళ్ళిపోయాడు. కాని అతనికి ఎంత భయం పట్టుకున్నదనగా అతడు ఆ భయం వలన తన ఒంటె కాళ్ళ బంధాన్ని విడవడం మర్చిపోయాడు. స్వారి చేసిన తరువాత ఒంటె ముందుకు కదలక పోవడంతో అరే కాళ్ళ బంధం విడవడం మర్చిపోయానే అని అప్పుడు ఆలోచించాడు. ఆ సమయంలో ఇక్రమా బిన్ అబూజహల్ కూడ అబూ సుఫ్యాన్ సమీపంలో ఉన్నాడు. అతడు కఠినముగా ఇలా అన్నాడు. అబూ సుఫ్యాన్! నీవు సైన్యాధిపతివి అయ్యి ఉండి కూడ " సైన్యాధ్యక్షుడివై కూడ "సైన్యాన్ని వదిలి పారిపోతున్నావు. నీకు ఇతరులను గూర్చిన పట్టింపుయే లేదు. అందుకు అబూ సుఫ్యాన్ సిగ్గుగా భావిస్తూ తన ఒంటెపై నుండి క్రిందికి దిగి, సరే నేను ఇప్పుడే వెళ్ళను, కాని మీరు మాత్రం త్వర త్వరగా బయలు దేరండి, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా బయలు దేరండి అని అన్నాడు. అలా మొత్తానికి ప్రజలు త్వరత్వరగా సిద్ధమై బయలు దేరినారు. అబూ సుఫ్యాన్ కొంత సమయం అక్కడ వేచి చూసి ఆ తరువాత తన ఒంటెపై స్వారి చేస్తూ బయలుదేరినాడు. అప్పటి వరకు బనూ ఘత్ఫాన్ మరియు ఇతర తెగల వారికి ఖురైష్‌లు పారిపోయిన విషయమే తెలియదు. ఎప్పుడైతే ఖురైష్‌ల శిభిరాలు వేగంగా ఖాళి అవుతూ కనిపించాయో అప్పుడు ఇతరులకు కూడ విషయం అర్థమైనది. వారు కూడ ఆందోళన చెందుతూ పారిపోవడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. మరోవైపు బనూ ఖురైజా వారు కూడ తమ కోటలోకి వెళ్ళిపోయారు. బనూ ఖురైజాతో పాటు బనూ నజీర్‌కు చెందిన నాయకుడు హుయ్యా బిన్ అఖ్తబ్ ఆ కోటలోకి వెళ్ళిపోయాడు. అలా సూర్యోదయానికి ముందే మైదానం మొత్తం ఖాళి అయిపోయింది. ఒక అద్భుతమైన మరియు రహస్యమయమైన మార్పు వలన ముసల్మానులు అపజయం నుండి విజయాన్ని పొందారు. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 593-594)**

అన్యారాధులు ఎక్కడ మదీనాను అక్రమించుకుంటారో అని ఆందోళన చెందునట్టి పరిస్థితులు ఎక్కడా?. ఇప్పుడు పరిస్థితుల దృష్ట్యా విజేయులైనారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు కూడ ఈ ఘటనను గూర్చి వివరముగా ఇలా వ్రాసారు. " అనుమానాలు, అపోహలు నిండిన మనస్సులతో అన్యారాధులు రాత్రి వేళ విశ్రాంతి తీసుకోడానికి తమ తమ శిభిరాలకు వెళ్ళిపోయారు. అప్పుడు అల్లాహ్ తాలా ఆకాశ సహాయ సహకారపు మరో మార్గాన్ని తెరిచినాడు. ఆ రాత్రి భీకరమైన తూఫాన్ మొదలైనది. ఫలితముగా అడ్డుగోడలుగా కట్టుకున్న పరదాలు గాలికి కొట్టుకపోయాయి. పొయ్యిలపై ఉన్నటు వంటి దేగులు క్రిందపడి పోయాయి. కొన్ని తెగల వారి జ్యోతులు ఆరిపోయాయి. అన్యారాధులైన అరబ్‌లలో ఒక సాంప్రదాయం ఉండేది. వారు రాత్రి మొత్తం జ్యోతులను వెలిగించి ఉంచేవారు. దానిని వారు శుభపరిణామంగా భావించేవారు. ఎవరి జ్యోతి అయితే ఆరిపోతుందే , ఆ రోజు వారికి నష్టం కల్గుతుందని వారి నమ్మకం. అందువలన వారు తమ శిభిరాలను ఎత్తివేసి, యుద్ధ మైదానం నుండి దూరంగా ఉండేవారు. అయితే ఈ క్రమంలో ఏయే ఏయే తెగల జ్యోతులు ఆరిపోయాయో వారు, తమ పురాతన సాంప్రదాయం ప్రకారం తమ తమ శిభిరాలను ఎత్తవేసి, వెనుదిరిగి వెళ్ళిపోయారు. అలా ఒక రోజు వేరొక చోట బస చేసి తిరిగి మరల సైన్యంలో పాల్గొనవచ్చునని భావించారు. కాని పగలు ఏర్పడిన భిన్నాభిప్రాయాల వలన ఆయా తెగల నాయకుల మనస్సులలో అనుమానాలు పుట్టుకొచ్చాయి కావున, వెనుకడుగు వేసిన తెగలను గూర్చి మిగిలిన తెగలవారు బహుశా యూదులు ముసల్మానులతో కలిసి రక్తపాతం సృష్టించినట్లు ఉన్నారు. అందుకే మా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగలవారు పారిపోయారు అని భావించారు. అందువలన వారు కూడ త్వరత్వరగా తమ శిభిరాలను సర్ధిపెట్టుకొని, మైదానం నుండి పారిపోవడం మొదలు పెట్టారు. అబూ సుఫ్యాన్ తన శిభిరంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం అతడికి తెలియగానే, అతడు కూడ అందోళనకు గురైన బంధించి ఉన్న తన ఒంటెపై కూర్చొని, మోకాళ్ళతో కదిలించాడు. చివరికి అతని మిత్రులు అతడు చేస్తున్న మూర్ఖత్వపు పనిని అతనికి తెలియజేశారు. అప్పుడు అతడు తన ఒంటె బంధాలను విడిచి, తన మిత్రులతో కలిసి యుద్ధ మైదానం నుండి పారిపోయాడు. "

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 281)**

అన్యారాధుల పరిస్థితి ఇలా మారిపోయిన తరువాత వారి సమాచారంను తెలుసుకోని రమ్మని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హుజైఫా బిన్ యమాన్ ను పంపించారు. ఈ వివరాలు సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఇలా గలవు. " ఆ రోజు రాత్రియే అన్యారాధులు తమకు తాముగా యుద్ధ మైదానంను వీడి పారిపోవుచుండగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అనుచరులను ఉద్దేశించి ఇలా అన్నారు. వారిని పిలిచారు. మీలో ఎవరైనా ఈ సమయంలో వెళ్ళి అన్యారాధులు ఏమి చేస్తున్నారో తెలుసుకోని రాగలరా? అని అడిగారు. కాని అనుచరచులు ఇలా ఉల్లేఖించారు. ఆ సమయంలో తీవ్రమైన చలి వేస్తున్నది. పైగా భయం, అలసట, ఆకలి వలన మా పరిస్థితి ఎలా ఉన్నదనగా, సమాధానం ఇవ్వడానికి కూడ లేదా మేము ఉన్న చోటు నుండి కదలడానికి కూడ మాలో ఏ ఒక్కరికి కూడ బలం లేకుండా పోయింది. చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా హుజైఫా బిన్ యమాన్ రజిను పిలిచారు. అందుకు వారు రజి చలికి వణుకుతూ లేచి నిలబడ్డారు. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని నిలబడ్డారు. హుజూర్ (స) ఎంతో కరుణా ప్రపూర్ణతతో వారి తలపై తమ చేతిని తిప్పుతూ వారి కోసం దుఆ చేశారు. ఆపై ఇలా అన్నారు. నీవు ఏ మాత్రం భయపడకూడదు. ధైర్యముగా ఉండుము. ఇన్షా అల్లాహ్ నీకు ఎలాంటి బాధ కలుగదు. నీవు రహస్యముగా అన్యారాధుల శిభిరాలలోకి వెళ్ళిపొమ్ము, ఎవరిని కదిలించకుము. నీవు ఎవరివి అనే విషయాన్ని వారికి తెలియనియకుము.

హుజైఫా రజి ఇలా తెలిపారు. నేను బయలుదేరినాను. ఆ క్రమంలో నన్ను నేను చూసుకోగా, నా శరీరంలో చలికి చెందిన ఆనవాళ్ళే లేవు. " అంతకు ముందు చలి తీవ్రత వలన వణుకుచుండెను. ఇప్పుడు చలియే తెలవడం లేదు. " నిజానికి నేను ఒక వేడితో నిండి ప్రాంతంలో నుండి వెళ్ళుచున్నట్లుగా నాకు అనిపించింది. నాలో ఉన్నటు వంటి ఆందోళన కూడ మాయమైపోయింది. ఆ సమయంలో రాత్రి చిమ్మని చీకటితో రాజ్యమేలుతుంది. నేను నిర్భయముగా, కాని గోప్యముగా, రహస్యముగా అన్యారాధుల " శిభిరాలలోకి "మధ్యకు చేరుకున్నాను. ఆ సమయంలో నేను చూడగా, అబూ సుఫ్యాన్ ఒకచోట నిలబడి మంటకు చలి కాగుతున్నాడు. అతన్ని చూడగానే నేను వెంటనే నా విల్లును, బాణాలను సిద్ధం చేసుకున్నాను. నేను నా బాణాన్ని వేయుటకు సిద్ధమైనాను. కాని మరల నాకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశం గుర్తుకు వచ్చి బాణాలు వేయడం ఆపివేశాను. ఒకవేళ ఆ సమయంలో నేను బాణం వేసినచో అతడు అత్యంత సమీపంలో ఉన్నందున నిశ్చయముగా ప్రాణాలతో ఉండేవాడు కాదు. ఆ సమయంలో అబూ సుఫ్యాన్ తన సైనికులకు తిరుగు ప్రయాణంను గూర్చి ఆదేశిస్తున్నాడు. ఆ తరువాత అతడు నా కన్నుల ముందే ఒంటెపై స్వారి అయ్యాడు. కాని ఆందోళన వలన తన ఒంటె యొక్క కాళ్ళ బంధాన్ని వదిలి వేయడాన్ని మర్చిపోయాడు. ఆ తరువాత నేను అక్కడి నుండి తిరిగి వచ్చాను. " మరల ఇలా తెలిపారు. " నేను నా శిభిరానికి చేరుకున్న సమయానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువుతున్నారు. నమాజ్ పూర్తి అయ్యేంత వరకు నేను వేచి ఉన్నాను. ఆ తరువాత నేను వివరాలన్నింటిని తెలియజేశాను. అందుకు హుజూర్ (స) అల్లాహు కృతజ్ఞతలు తెలిపారు. ఆపై ఇలా అన్నారు. ఇది మన ప్రయత్నం లేదా శక్తి వలన కాకుండా కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మాత్రమే చోటు చేసుకున్న పరిణామం. అతడే తన శక్తితో అహజాబ్ వారిని ఓడించాడు. ఆ తరువాత అన్యారాధులు పారిపోయిన విషయం వెంటనే ముసల్మాను శిభిరాలన్నింటిలో ప్రచారమైనది. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 594-595)**

ఈ ఘటనను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు కూడ ఇలా తెలిపారు. " సుమారు 25వేల మంది అన్యారాధ సైనికులకు చెందిన శిభిరాలు ఒకవైపు దట్టమైన అడివిని తలపించుచుండగా, రాత్రి మూడువంతులు గడిచిన తరువాత ఎడారిగా మారిపోయింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ సమయంలో అల్లాహ్ తాలా నీ శత్రువులను నేను పారిపోయేటట్లు చేశాను అని దైవవాణి ద్వారా తెలియజేశాడు. " అల్లాహ్ తాలా తెల్పినాడు అందుకే హుజూర్ (స) ఎవరు సమాచారంను తీసుకవస్తారు అని అనుచరులను అడిగారు. "హుజూర్ (స) వాస్తవాన్ని తెలుసుకోని రావడానికి ఒక వ్యక్తిని పంపించాలనుకున్నారు. ఈ క్రమంలోనే తమ చుట్టు ప్రక్కల కూర్చున్నటు వంటి అనుచరులను పిలిచారు. అవి చలి రాత్రులు. ముసల్మానుల వద్ద సరిగ్గా దుస్తువులు కూడ లేకుండెను. తీవ్రమైన చలి వలన నోరు కూట గడ్డ కట్టుక పోసాగింది. " మాట్లాడలేక పోతున్నారు. " కొందరు అనుచరులు మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలుపును విన్నాము, అందుకు మేము సమాధానం కూడ ఇవ్వాలనుకున్నాము కాని మేము మాట్లాడలేక పోయాము అని తెలిపారు. కేవలం హుజైఫా రజి ఒక్కరే ఓ రసూలుల్లాహ్! ఏం పనియో చెప్పండి! అని అన్నారు. " ఇక్కడ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి హుజూర్ (స)యే హజ్రత్ హుజైఫా రజిను పిలిచారు అని పేర్కొనలేదు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. వారే సమాధానం ఇచ్చారు. "అందుకు హుజూర్ (స) నీవు కాదు, నాకు వేరొకరు కావాలి అని అన్నారు. ఈ క్రమంలో హుజూర్ (స) మరల ఎవరైనా ఉన్నారా? అని అడిగారు. కాని తీవ్రమైన చలి వలన మేలుకువతో ఉన్నవారు కూడ సమాధానం ఇవ్వలేక పోతున్నారు. కావున మరల హుజైఫా రజి ఓ రసూలుల్లాహ్ ! నేను ఉన్నాను. అని సమాధానం ఇచ్చారు. చివరికి హుజూర్ (స) హుజైఫా రజిను " మీ శత్రువులు పారిపోయారు అని అల్లాహ్ తాలా నాకు తెల్పినాడు. కావున వెళ్ళి శత్రువుల పరిస్థితిని చూసి రమ్ము " అని అన్నారు. హుజైఫా రజి ఖందకం సమీపంనకు వెళ్ళారు. మైదానం శత్రువు సైనికులు లేకుండా ఖాళిగా పడి ఉన్నది. కావున తిరిగి వస్తూ కలిమాయే షహాదత్ పఠిస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వమును బలపర్చినారు. ఆపై శత్రువులు మైదానంను విడిచి పారిపోయారు అని తెలియజేశారు. "

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 281-282)**

మిగిలిన వివరాలను తరువాత ప్రస్తావించుతాను. ఇన్షా అల్లాహ్.

మీకు తెలిసినట్లుగా ప్రపంచ పరిస్థితులు రోజు రోజుకు దిగజారిపోతున్నాయి. ప్రపంచం వినాశనం వైపు పరుగులు తీస్తున్నది. అమెరికా మరియు శక్తివంతమైన దేశాలు న్యాయబద్ధతతో వ్యవహరించడం లేదు. యుద్ధం విస్తరించుతూ పోతుంది. అల్లాహ్ తాలా అహ్మదీయులను, అమాయకులను యుద్ధం యొక్క భయంకరమైన, దుష్ప్రాబావాల నుండి కాపాడుగాకా!. ఇందుకోసం అల్లాహ్ తాలా మనం మన అనుబంధాన్ని పెంచుకోవాలి. ప్రత్యేకించి దుఆల వైపుశ్రద్ధను చూపాలి. అహ్మదీయులు ఇటు వైపు ప్రత్యేకమైన శ్రద్ధను కనబర్చాలి.

పాకిస్తాన్‌లోని అహ్మదీయుల పరిస్థితులు కూడ చాలా ధయనీయముగా ఉన్నాయి. వారి కోసం కూడ దుఆలు చేయండి. బంగ్లాదేశ్‌కు చెందిన అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయండి. వారి పరిస్థితులు కూడ చాలా జఠిలంగా మారుతున్నాయి. అల్లాహ్ తాలా అందరిని కరుణించుగాకా!, అనుగ్రహించుగాకా!.

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 25 అక్టోబర్ 2024, పేజి 2-6)**

---

శ్రోతలారా! మానవ సమాజము ప్రారంభమైనప్పటి నుండి ఏదో ఒక రకంగా వివాహ భావము యున్నదను విషయము విధితమే. దీని వివిధ పద్ధతులు, రకాలు కనిపించును. వివాహము ఎందుకు చేసుకుంటారు, ఏ ఉద్దేశమును దృష్టిలో యుంచుకొని వివాహము చేసుకోవాలో అమ్మాయి, అబ్బాయి, అమ్మాయి తల్లిదండ్రులు, అబ్బాయి తల్లిదండ్రులు అర్థము చేసుకొనుట అనివార్యము. అసలు ఒక దాని ఉద్దేశము తెలియనప్పుడు దానిని సక్రమంగా ఉపయోగించలేడు. ప్రజల వద్ద ఎన్నో కాలముల నుండి ఎన్నో వస్తువులు యున్నవి. కాని అవి ఉపయోగములో లేకుండెను. ఎందుకనగా వాటి ఉపయోగం తెలియదు. ఎన్నో వస్తువుల గురించి మనకు తెలియదు. కానిప్పుడు ఆ వస్తువుల గురించి, వాటి లాభము తెలిసినందున ఆయా వస్తువుల ప్రాధాన్యత, ప్రాముఖ్యత మన దృష్టిలో పెరిగిపోయినది. ఇదే విధముగా వివాహ సమస్య గలదు. దీని గురించి కూడ మనకు తెలియనిచో మానవుడు దీని లాభములను పొందలేడు. కనుక వివాహ ఉద్దేశముల గురించి గ్రహించినచో తెలియునదేమనగా దైవభక్తి పొందుట, మనసు, సంతాన రక్షణ, ఆధ్యాత్మిక, ప్రాపంచిక విషయములలో మేలు, సహకారము పొందుటయే వివాహ ఉద్దేశము. ఈ ఉద్దేశమును ఇస్లాం అర్థము చేసుకున్నంతగా మరే మతము అర్థము చేసుకోలేదు. వివాహము గురించి ఇస్లాం బోధించిన విషయములు, ప్రపంచమునకు చూపిన అందమైన చిత్రము మరెక్కడా కనిపించదు. కాని కాలము గడుచుచున్న కొద్ది నేటి ప్రగతి చెందిన సమాజములో ఈ ముఖ్యమైన కర్తవ్యమును నెరవేర్చుట గురించి అనేక రకాల దురాచారములు, లోపములు పుట్టుకొచ్చుచున్నవి. దురదృష్టవశాత్తు ముస్లిం సమాజము పవిత్ర ఖుర్ఆన్ ఇతర బోధనలను విస్మరించినట్లే వివాహము గురించి గల పవిత్ర ఖుర్ఆన్ ఆదేశములను కూడ విస్మరించడం మొదలు పెట్టెను. తద్వారా సమాజములో అశాంతి పెరిగి కుటుంబముల సుఖము తగ్గినది. కాని అల్లాహ్ తఆలా మరో పెద్ద ఉపకారమేమనగా దేవుని ఆదేశములను ప్రపంచము విడిచిన ప్రతి కాలములో, భూమిపై అశాంతి, పీడనము వ్యాపించినపుడు అల్లాహ్ తఆలా తన ప్రవక్తల ద్వారా తన బోధనలను ధృఢపరచును. ఈ కాలములో కూడ అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఇస్లాం మతమును ధృఢపరచెను. ముస్లిం సమాజ సంస్కరణ కొరకు వారు దివారాత్రులు శ్రమించిరి. మానవ జీవితమును శాంతియుతంగా మార్చుటకు జీవితములోని ప్రతి విభాగము గురించి పవిత్ర ఖుర్ఆన్ బోధనల వెలుగులో మానవజాతికి మార్గదర్శనం చేసిరి. ఒక ఉదాహరణను వారు తమ ఆచరణతో చూపించిరి. వివాహము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"వివాహములోని ఒక ఉద్దేశమేమనగా వివాహము ద్వారా దైవ దాసులు జన్మించి అతన్ని ప్రార్థింతురు. అల్లాహ్ తఆలా నిర్ణయించిన రెండవ ఉద్దేశమేమనగా పురుషులు తమ భార్యల ద్వారా, భార్యలు తమ భర్తల ద్వారా దుష్ట చూపు, దుష్కర్మల నుండి సురక్షితముగా యుందురు'

(చశ్మ మారిఫత్ పుట 279)

# జుమా ప్రసంగము

**జిబ్రాయీల్ అలైహిస్సలాం ఇలా అన్నాడు: ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు (స) ఆయుధాలను అప్పుడే ప్రక్కకు పెట్టారా?. అల్లాహ్ ప్రమాణం! మేము ఇంకా ఆయుధాలను విప్పలేదు.**
**మరొక కథనములో ఈ పదాలు కూడ ఉన్నాయి. మీరు శత్రువులతో పోరాటం ప్రారంభించినప్పటి నుండి దైవదూతలు తమ ఆయుధాలను వీడలేదు. మరియు మేము ఇప్పటి వరకు అహ్జాబ్ శత్రువులను వెంబడించి తిరిగి వస్తున్నాము.**

---

**ఖందకం యుద్ధం లేదా అహ్జాబ్ యుద్ధం ఊహకందని విధముగా, అసాధారణమైన విధముగా అంతిమ దశకు చేరుకున్నది. కాని ఇది చాలా భయంకరమైన యుద్ధం.**
**ఇప్పటి వరకు ఇంతకు మించిన భయంకరమైన పరిస్థితులు ముసల్మానులపై రాలేదు.**
**దీని తరువాత కూడ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో కూడ ఇంత పెద్ద కష్టం మరెన్నడు రాలేదు.**

---

**బనూ ఖురైజా నాయకుడైన కఅబ్ బిన్ అసద్ తన జాతి ప్రజలను ఉద్దేశించి ఇలా అన్నాడు. అల్లాహ్ ప్రమాణం! మీపై ఒక సంధిగ్ధ పరిస్థితి వచ్చి పడింది. దానిని మీరు చూస్తూనే ఉన్నారు. నేను మీ ముందు మూడు విషయాలను ప్రస్తావించుతాను. వాటిలో మీకు నచ్చిన దాని ప్రకారంగా నడుచుకోవచ్చును....... మొదటి విషయం: మనం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించుదాము. వారు సత్యవంతులని అంగీకరించుదాము. ఎందుకనగా అల్లాహ్ ప్రమాణం! వారు ఒక ప్రవక్తగా అవతరించబడ్డారనే విషయం మీకు కూడ తెలుసు....... రెండవ విషయం: మనం మన భార్యపిల్లలను చంపుకుందాం. ఆ తరువాత ఖడ్గాలు చేతపట్టుకోని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులపై విరుచుక పడుదాం. ...... .... ఈ రోజు శనివారం. అనగా సెలవు రోజు. బహుశ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు మన విషయంలో ఈ రోజు నిశ్చితంగా ఉండవచ్చును. కావున మీరు వారిపై దాడి చేయండి. బహుశా ఇలా మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులను మోసగించవచ్చును.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 11 అక్టోబర్ 2024, ( 11 ఇఖా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

ప్రస్తుతం అహ్జాబ్ యుద్ధంను గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. రాత్రివేళ వచ్చిన గాలి, వాన తూఫాన్ వలన మైదానం ఖాళీ అయిపోయింది అనే విషయాన్ని ప్రస్తావించాను. అన్యారాధులు మైదానంను ఖాళీచేసి వెళ్ళిపోయినా తరువాత జరిగిన ఘటనల వివరణలు ఇలా ఉన్నాయి. అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నేను శత్రువులను పారద్రోలాను అని తెల్పినప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. **అల్ ఆన నఘ్‌జూహుం వలా యఘ్‌జూననా** అనగా భవిష్యత్తులో మనం ఖురైష్‌లతో యుద్ధం చేయడానికి బయలుదేరుతాము. కాని మనతో యుద్ధం చేయుటకు బయటికి రావడానికి ఖురైష్‌లకు ధైర్యం ఉండదు. ఆ తరువాత నిజంగా అలాగే జరిగింది. ముసల్మానులపై దాడి చేయుటకు ఖురైష్‌లకు ధైర్యం, సహసం లేకుండ పోయింది. చివరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో మక్కా కూడ జయించబడింది. మొత్తానికి ఉదయం కాగానే చూడగా ఖందకం అటువైపు శత్రువు అనేవాడు ఒక్కడు కూడ లేడు. అందరికి అందరు పారిపోయారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులకు తమ ఇళ్ళకు వెళ్ళిపోవుటకు అనుమతినిచ్చారు. అందరు సంతోషంతో తమ ఇళ్ళకు బయలుదేరినారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 389-390, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993)**

ఖందకాన్ని 15 రోజుల పాటు ముట్టడించినట్లుగా పేర్కొనడం జరిగింది. మరొక కథనము మేరకు ఈ ముట్టడి 20 రోజుల వరకు కొనసాగినట్లు గలదు. మరొక కథనములో ఒక నెల వరకు ఈ ముట్టడి కొనసాగినట్లుగా పేర్కొన్నారు.

**(ఇమ్తిఅల్ అస్మా సంపుటి 1, పేజి 242, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఈ ఖందకం యుద్ధంలో 9 మంది అమరులైనారు. వారిలో ఒకరు సఅద్ బిన్ ముఅజ్ రజి. వీరు ఈ యుద్ధంలో గాయపడ్డారు. కొన్ని రోజుల తరువాత మృతి చెందారు. అనీస్ బిన్ ఔస్ రజి, అబ్దుల్లాహ్ బిన్ సుహైల్‌రజి, తుఫైల్ బిన్ నుఅమాన్ రజి, సఅలబ బిన్ అనమ బిన్ అద్దిరజి, కఅబ్ బిన్ జైద్ రజి, ఖైస్ బిన్ జైద్ బిన్ ఆమిర్ రజి, అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ ఖాలిద్‌రజి, అబూ సినాన బిన్ సైయిఫీ బిన్ సఖర్ రజి. మరో ఇద్దరు అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింలు యుద్ధం కంటే ముందు అమరులైనారు. వీరిని గూర్చి ముందే ప్రస్తావించడం జరిగింది. వీరు అబూ సుఫ్యాన్ సైన్యంను గూర్చి తెలుసుకోని రాడానికి వెళ్ళారు. కాని అక్కడే అమరులైనారు. ఇలా చూసినచో మొత్తం 11 మంది అమరులైనారు. ఆ ఇరువురు అనుచరులు సులైత్ మరియు సుఫయాన్ బిన్ ఔఫ్ అస్లమీ రజిలు.

అన్యారాధులకు చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. వారి పేర్లు ఇలా గలవు. అమర్ బిన్ అబ్దే వుద్, నౌఫిల్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ముఘైరా మరియు ఉస్మాన్ బిన్ మునబ్బా. ఇతడికి ఖందకం యుద్ధంలో ఒక బాణము తగిలింది. అనగా ఏ రోజున అన్యారాధులు మూకుమ్మడిగా దాడి చేశారో ఆ రోజున ముసల్మానులు బాణాలకు బదులుగా బాణాలతోనే సమాధానం ఇచ్చారు. ఫలితముగా అతడు గాయపడ్డాడు. ఆ తరువాత మక్కాకు చేరుకోని మరణించాడు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 364, 365, 390, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

అహ్జాబ్ యుద్ధం మహత్యము ద్వారా విజయం సాధించింది. ఈ విషయం మనకు చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా పేర్కొన్నారు. " సుమారుగా 20 రోజుల ముట్టడి తరువాత అన్యారాధుల సైన్యం మదీనా నుండి అపజయంతో, అపఖ్యాతితో తిరిగి వెళ్ళిపోయింది. వారికి సహాయం అందించుటకు బయటికి వచ్చిన బనూ ఖురైజా వారు కూడ కోటలోకి తిరిగి వెళ్ళిపోయారు. ఈ యుద్ధంలో ముసల్మానులకు ప్రాణ నష్టం ఎక్కువగా జరుగలేదు. అనగా కేవలం 5, 6 గురు ముసల్మానులు మాత్రమే అమరులైనారు. కాని ఔస్ తెగ ప్రధాన నాయకుడైన సఅద్ బిన్ ముఆజ్ రజికు ఎంతటి తీవ్రమైన గాయమైనదనగా, చివరికి ఆ గాయం వలన వారు కూడ అమరులైనారు. ఈ నష్టం ముసల్మానుల కొరకు తీరని నష్టంగా చెప్పవచ్చును. అన్యారధుల సైన్యంలో కేవలం ముగ్గురు మాత్రమే మరణించారు. కాని ఈ యుద్ధంతో ఖురైష్‌లకు ఎంతటి భయం పట్టుకున్నదనగా, ఆ తరువాత ఎన్నడు కూడ వారు ముసల్మానులకు వ్యతిరేకముగా ఇలా కూటమిని ఏర్పాటు చేసుకోని బయలు దేరుటకు లేదా మదీనాపై దాడి చేయుటకు ధైర్యం సరిపోలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ఒక్కొక్క అక్షరం పూర్తి అయినది. అన్యారాధుల సైన్యం వెళ్ళిపోయినా తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అనుచరులను ఇళ్ళకు బయలుదేరమని ఆదేశించారు. ముసల్మానులు యుద్ధ మైదానం నుండి బయలుదేరి మదీనాలోకి చేరుకున్నారు. ...... ఖందకం యుద్ధం లేదా అహ్జాబ్ యుద్ధం ఇలా ఊహించని విధముగా, అంచనాలకు అందకుండా ముగిసిపోయింది. అయినా కూడ ఇది చాలా భయంకరమైన యుద్ధం. అప్పటి వరకు ఇంత పెద్ద ఎత్తున ముసల్మానులకు ఎలాంటి ఆపద రాకుండెను. ఆ తరువాత కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో ఇలాంటి ఆపద రాలేదు. ఇది చాలా భయంకరమైన భూకంపం. ఈ భూకంపం ఇస్లాం భవనపు పునాదులను కదిలించింది. ఆ భయంకరమైన దృశ్యాలను చూసినప్పుడు ముసల్మానుల కన్నులు మసకబారిపోయాయి. వారి కాలేయాలే నోటిలోకి వచ్చినట్లుగా అయ్యింది. బలహీనులు ఇక మన పని అయిపోంది అని భావించుకున్నారు. ఇలాంటి భయంకరమైన భూకంపాలు సుమారుగా నెల రోజుల వరకుముసల్మానులపై వస్తూనే

ఉన్నాయి. కొన్ని వేలాది రక్తపిపాస రాబంధులు ముసల్మానుల ఇళ్ళను ముట్టడి చేసి వారి జీవితాలను కష్టాలలోకి నెట్టి వేశారు. ఆ కష్ట కాలంలో మరోవైపు బనూ ఖురైజా వారు ద్రోహానికి పాల్పడుతూ రెట్టింపు కష్టాలకు గురి చేశారు. ఈ విపత్తుకు మూలకారణం బనూ నజీర్‌కు చెందిన యూదులు. వారిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపకార దృక్పథంతో మదీనా నుండి శాంతి భద్రతలతో వెళ్ళిపోవుటకు అనుమతినిచ్చారు. ఈ యూద నాయకుల రెచ్చగొట్టు తనం వలనే, ఎడారికి చెందిన అరబ్‌లోని ప్రముఖ తెగలన్నియు ఇస్లాం పట్ల శత్రుత్వపు మైకంలో మునిగి ముసల్మానులను నామరూపాలు లేకుండా చేయడానికి మదీనాలో ఏకమైనారు. ఒకవేళ ఆ సమయంలో ఆ నరరూప రాక్షసులకు నగరంలోకి ప్రవేశించుటకు అవకాశం లభించినచో ఒక్క ముసల్మానుడు కూడ ప్రాణాలతో బయట పడకపోవును అనునది నగ్న సత్యం. ఆ దుర్మార్గుల దాడుల వలన ఏ పుణ్య స్త్రీ గౌరవం కూడ సురక్షితముగా ఉండేది కాదు. కాని ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం మరియు అతని రహస్యమయ హస్తముయే అట్టి గుంపును నిరాశ, నిస్పృహలతో వెనుకకు పంపించింది. ముసల్మానులు కృతజ్ఞతతో, దైవ స్మరణలతో, శాంతియుతముగా శ్వాస తీసుకుంటూ తమ ఇళ్ళకు చేరుకున్నారు. కాని బనూ ఖురైజా వారి ప్రమాదం ఇంకా అదే విధముగా పోంచి యున్నది. వీరు చాలా భయంకరమైన పరిస్థితులలో తమ ద్రోహాన్ని బహిర్గతం చేసి ఇప్పుడు ఎంతో నిశ్చింతగా తమ కోటలలో నిద్రపోతున్నారు. ఇక ఎవరు కూడ తమను ఏమి చేయలేరని భావించుకోసాగారు. కాని వారి నుండి పోంచి ఉన్న ప్రమాదానికి శాశ్వత పరిష్కారం కూడ తప్పనిసరియే. ఎందుకనగా వారు అక్కడ ఉండడం అనేది మదీనాకు చెందిన ముసల్మానులకు ఒక విష సర్పంకు తక్కువేమి కాదు. " దాగి ఉన్న శత్రువు కంటే తక్కువేమి కాదు. "మరోవైపు బనూ నజీర్ చేసిన ప్రయత్నం కూడ ఒక గుణపాఠంను నేర్పింది. అనగా బయటికి వెళ్ళిన పాము ఎంత ప్రమాదకరమో , ఇంట్లో ఉన్నటు వంటి పాము కూడ అంతే ప్రమాదకరమని తెలిసేలా చేసింది. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి ఎం.ఏ పేజి 595-596)**

మొత్తానికి వారికి అడ్డుకట్ట వేయడానికి బనూ ఖురైజా వారికి వ్యతిరేకముగా కూడ ఒక చర్య తీసుకోవడం జరిగింది దానినే బనూ ఖురైజా యుద్ధం అని అంటారు. ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం జుల్ ఖాయిదా అనగా మార్చి, ఏప్రిల్ 627వ సం॥లో జరిగింది. ఈ యుద్ధంను గూర్చి ఖుర్ఆన్ కరీంలో కూడ గలదు.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 597)**

(హుజూర్ అన్వర్ గారు నోటిలోనే అవూజు బిల్లాహి మినష్షైతానిర్రజీంను చదివి ఇలా అన్నారు. ) అల్లాహ్ తాలా తెల్పినాడు.

وَاَنۡزَلَ الَّذِيۡنَ ظَاهَرُوۡهُمۡ مِّنۡ اَهۡلِ الۡكِتٰبِ مِنۡ صَيَاصِيۡهِمۡ وَقَذَفَ فِىۡ قُلُوۡبِهِمُ الرُّعۡبَ فَرِيۡقًا تَقۡتُلُوۡنَ وَتَاۡسِرُوۡنَ فَرِيۡقًا ۔ وَاَوۡرَثَكُمۡ اَرۡضَهُمۡ وَدِيَارَهُمۡ وَاَمۡوَالَهُمۡ وَاَرۡضًا لَّمۡ تَطَـُٔوۡهَا ؕ وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرًا ۔(الاحزاب:27-28)

అనువాదం: గ్రంథము గల వారిలో నుండి వారికి సహాయం చేసిన వారిని అతడు వారి కోటలలో నుండి క్రిందికి దింపివేసేను. వారి హృదయములలో భయమును నింపెను. వారిలోని ఒక వర్గమును మీరు సంహరించుచుండిరి. మరో వర్గమును బంధీలుగా చేయుచుండిరి. వారి భూములు, వారి గృహములు, వారి ఆస్తి పాస్తులకు మిమ్ములను వారసులుగా చేసివేసెను. (ఇంతవరకు) మీరు పాదములతో నష్టపరుచని భూములకు కూడ (మిమ్ములను వారసులుగా చేసెను) అల్లాహ్ కోరిన వస్తువుపై సదా అధికారము గలవాడు.

బనూ ఖురైజాకు చెందిన సంక్షిప్త పరిచయం ఏమిటనగా, బనూ ఖురైజా యూదుల ఒక వర్గము. వీరు ఖురైజా యొక్క సంతానంనకు చెందినవారు. వీరు మదీనాకు సమీపంలో కొన్ని మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక పటిష్టమైన కోటలోకి వచ్చి నివసించు చున్నారు. అలా వారు ఆ పేరుతోనే పిలువబడుచున్నారు. ఖురైజా మరియు నజీర్ తెగల వారు సోదరులు. వీరు హజ్రత్ హారూన్ సంతానంకు చెందినవారు. ఒకరి సంతానం బనూ ఖురైజగా పిలువబడుతుంది. మరొకరి సంతానం బనూ నజీర్‌గా పిలువబడుతుంది.

**(తారీఖే ఇస్లాం వ వఫియాతుల్ ముషాహిర వల్ అఅలాము పేజి 320, దారుల్ కుతుబుల్ అరబి 1990) (సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 18, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993)**

ఈ యుద్ధానికి గల కారణాలను గూర్చి గత జుమా ప్రసంగంలో కూడ ప్రస్తావించడం జరిగింది. ఖందకం యుద్ధ ప్రస్తావనలో కూడ తెలియపర్చడం జరిగింది. బనూ ఖురైజా తెగవారు సరిగ్గా యుద్ధ సమయంలో ఒప్పందాన్ని ఉ ల్లంఘిస్తూ, ముసల్మానులకు వ్యతిరేకముగా ఖురైష్‌లకు సహాయంను అందించారు. అంతేగాకా వారికి మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్య జరిగిన ఒప్పందాలన్నింటిని రద్దు చేసుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖందకం యుద్ధం నుండి బయటకి వచ్చిన తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు తమ ఆయుధాలను ప్రక్కన పెట్టారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజి ఇంట్లోకి ప్రవేశించారు. నీళ్ళు తెప్పించుకోని తమ తలను కడుకొనసాగారు. మరొక కథనము ప్రకారంగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం స్నానం చేశారు. సువాసనను తెప్పించారు. ఆపై జొహర్ నమాజ్ చేశారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. మేము ఇంట్లో ఉండగా, ఒక వ్యక్తి మాకు సలాం చేశాడు. అతడు పిలవడం వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం త్వరగా అతని వైపు వెళ్ళారు. నేను తలుపు మధ్యలో నుండి చూస్తున్నాను. అక్కడ హజ్రత్ దిహ్‌య కల్బి రజి ఉన్నారు. వారు తన ముఖము నుండి దుమ్మును దూళిని దులుపుకుంటున్నారు. పైగా వారు తలపాగను చుట్టుకొని ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సవారి మెడను ఆనుకోని నిలబడి ఉన్నారు. ఆ వ్యక్తి ఇలా అన్నాడు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! మీరు ఆయుధాలను ప్రక్కన పెట్టారా? అల్లాహ్ ప్రమాణం! మేము ఇంకా ఆయుధాలను తీయలేదు. మరొక కథనములో ఈ పదాలు గలవు. ఎప్పటి నుండి అయితే మీకు శత్రువుల ఎదురైనారో అప్పటి నుండి దేవదూతలు తమ ఆయుధాలను తీసివేయలేదు. ఇప్పుడు కూడ మేము అహజాబ్ శత్రువు సైన్యాన్ని వెంబడించి తిరిగి వస్తున్నాము. అతను ఇలా అన్నాడు. ఇప్పటి వరకు దేవదూతలు ఆయుధాలను తీసివేయలేదు. పైగా మేము హమ్రాఉల్ అసద్ వరకు వెండించాము. అల్లాహ్ తాలా వారికి ఓటమిని ప్రసాదించాడు. ఇప్పుడు మీరు ఇటు వైపు ప్రయాణించండి అని అన్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎటువైపు? అని అడిగారు. అప్పుడు ఆ వ్యక్తి సైగ చేస్తూఅటు వైపు అని అనగా బనూ ఖురైజా వైపు అని సూచించాడు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. నేను లోనికి వచ్చాను. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చారు. నేను వారితో ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు మాట్లాడుతున్న ఆ వ్యక్తి ఎవరు? అని అడిగాను. అందుకు హుజూర్ (స) నీవు అతనిని చూశావా? అని అడిగారు. అప్పుడు నేను అవును చూశాను అని సమాధానం ఇచ్చారు. హుజూర్ (స) " నీవు ఆ వ్యక్తిని ఎవరి పోలికలలో చూశావు?" అని అడిగారు. అందుకు నేను హజ్రత్ దిహ్‌య కల్బి రజి పోలికలలో అని సమాధానం ఇచ్చాను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతను జిబ్రాయిల్ అని చెప్పారు. ఇక్కడ తెలిసిన విషయం ఏమనగా దేవదూతలు ఇంకా ఆయుధాలను తీసివేయలేదు. అతను జిబ్రాయిల్. బనూ ఖురైజా వైపు బయలు దేరమని నాతో అంటున్నారు .

వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖురైజా వైపు బయలు దేరండి. అసర్ నమాజ్ అక్కడే చదువుదాము అని ప్రకటింప జేశారు. మొత్తానికి అనుచరులు ప్రకటన వినగానే వెగంగా బయలుదేరినారు. అనుచరుల వినయం, విధేయతను చూసినచో తెలియునదేమనగా, మార్గ మధ్యలో అసర్ నమయం ఆయినది. బహుశా ఆ సమయం కూడ దాటిపోవుచున్నది. కొందరు అనుచరులు నమాజ్ సమయం దాటి పోవుచున్నది కావున నమజ్ చదువుకుందాం అని ఆలోచించి. నమాజ్‌ను చదివారు. బుఖారికి చెందిన విశ్లేషణ ఫతహుల్ బారి ప్రకారంగా చూసినచో కొందరు అనుచరులు ఇలా అన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అసర్ నమాజ్ బనూ ఖురైజా కోట వద్ద చదువుదాం అని అన్నారు. కావున సమయం దాటిపోవుచున్నచో దాటిపోనివ్వుము. మనం అక్కడికే వెళ్ళి చదువు కుందాం అని అన్నారు. కథనాల ప్రకారంగా చూసినచో వీరు సూర్యాస్తమయం తరువాత చేరుకున్నారు. ఆ సమయంలో వారు అక్కడికి చేరుకోని అసర్ నమాజ్‌ను చదివారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇరు వర్గాల వారిని ఏమి అనలేదు. అనగా నమాజ్ సమయం దాటి పోవుచున్నదనే భయంతో నమాజ్ చదివిన వారిని, మరియు సూర్యాస్తమయం తరువాత బనూ ఖురైజా కోటల వద్ద నమాజ్ చదివిన వారిని ఏమి అనలేదు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజిను పిలిపించి, వారికి సన్యానికి చెందిన నలుపు రంగు అఖబ్ అనే పేరుగల జెండాను ఇచ్చారు.

**(సహి బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ మరజిఇ అన్నబియ్యి సల్లల్లాహు అలైహి వస్లం మినల్ అహ్‌జాబ్... హదీస్ 4117, 4119, 4122) ( ఫతహుల్ బారి, హదీస్ కితాబుల్ మఘాజి సంపుటి 7, పేజి 519-520, ప్రచురణ ఖదీమీ కుతుబ్ ఖాని కరాచి) (సుబూలుల్ హుదా వ రిషాద్ సంపుటి 5, పేజి 3,4 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993) (అస్సహీ మిన్ సీరతున్నబీల్ అఅజమ్ సల్లల్లాహు అలైహి వసల్లంల సంపుటి 12 పేజి 10, ప్రచురణ అల్ మర్కజిల్ ఇస్లామీ లిల్ దరాసాతు)**

ఈ వివరణలు సహి బుఖారి మరియు కొన్ని చారిత్రాత్మక గ్రంథాలలో ప్రస్తావించబడ్డాయి. మరిన్ని వివరాలు ఇలా గలవు. ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజికు ఒక బృంధాన్ని ఇచ్చి ముందుగా వెళ్ళి చూడమని పంపించారు. ఆ తరువాత స్వయముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వెనకాల బయలుదేరినారు.

**(షరఅ జర్కానీ అలల్ మవాహిబ్ అల్ లిద్దనియతు సంపుటి 3, పేజి 68-69, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1996)**

హ‌(జ‌త్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విషయాన్ని గూర్చి ఇలా తెలిపారు. “ ఆc హ‌(జ‌త్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖందకం యుద్ధం నుండి తిరిగి వచ్చి మదీనాలోకి చేరుకున్నారు. ఆపై హుజూర్ (స) కష్టముగా తమ ఆయుధాలను, యుద్ధ వస్త్రాలు మొ॥ వాటిని తీసివేసి స్నానం చేసి వచ్చారో లేదో హుజూర్ (స)కు అల్లాహ్ తాలా దైవ స్వప్నం ద్వారా “ఎప్పటి వరకైతే ద్రోహానికి, తిరుగుబాటుకు పాల్పడిన బనూ ఖురైజాకు తగిన బుద్ధి చెప్పనిదే మీరు ఆయుధాలను తీసివేయకూడదు ” అని తెలిపాడు. అంతేగాకా హుజూర్ (స) కు “ ఆలస్యం చేయకుండా బనూ ఖురైజా వైపు బయలు దేరండి ” అని మార్గదర్శకం చేయడమైనది. అందువలన హుజూర్ (స) “ ప్రజలందరు బనూ ఖురైజా కోటల వైపు బయలు దేరండి. అక్కడికి చేరుకోని అసర్ నమాజ్ చదువుదాం ” అని అనుచరులలో సాధారణ ప్రకటన చేయించారు. ఈ క్రమంలో హుజూర్ (స) హ‌(జ‌త్ అలీ రజికు అనుచరులతో కూడిన ఒక బృంధాన్ని అప్పగించి వెంటనే ముందు ముందు పంపించారు. ”

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ‌(జ‌త్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు. ఎం.ఏ పేజి 597)**

అంతకు ముందు హ‌(జ‌త్ ఆయిషా రజి గారి ఆధారముగా కూడ ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. మొత్తానికి ఇదొక దైవ స్వప్నం. దీనిని గూర్చి హ‌(జ‌త్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి గారు “ బహుశా ఆ దృశ్యాన్ని హ‌(జ‌త్ ఆయిషా రజి కూడ దైవ స్వప్న స్థితిలోనే చూసి ఉండవచ్చును. ఇలా కూడ జరుగుతుంది ” అని పేర్కొన్నారు.

బనూ ఖురైజా వైపు బయలుదేరు ప్రస్తావన ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో హ‌(జ‌త్ ఇబ్నే ఉమ్మే మక్తూమ్ రజిను పర్యవేక్షకులుగా నియమించారు. ఆపై బనూ ఖురైజా వైపు బుధవారం రోజున బయలు దేరినారు. జుల్ ఖాయిదా మాసానికి చెందిన 7 రోజులు ఇంకా మిగిలి ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయుధాలను మరియు కవచాన్ని ధరించారు. శిరస్సు కవచాన్ని ధరించారు. చేతిలోకి ఈటను తీసుకున్నారు. ఢాలును మెడకు తగిలించుకున్నారు. తమ లుహైఫ్ అనే గుర్రంపై స్వారి అయ్యారు. ముసల్మానుల వద్ద 36 గుర్రాలు ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌లతో కలిసి బయలు దేరినారు. ఇబ్నే సఅద్ ఇలా తెలిపారు. హుజూర్ (స)తో పాటు 3000ల మంది ఉన్నారు. ముందుగా తెల్పినట్లుగా హ‌(జ‌త్ అలీ రజి ముహాజిర్ మరియు అన్సార్ అనుచరుల ఒక బృంధాన్ని తీసుకోని ముందుగానే బనూ ఖురైజా కోటల వద్దకు చేరుకున్నారు. హ‌(జ‌త్ అబూ ఖతాదహ్ రజి ఇలా తెలిపారు. మేము బనూ ఖురైజా వద్దకు చేరుకున్నాము. హ‌(జ‌త్ అలీ రజి కోట క్రింద జెండాను పాతినారు. వారు మమ్ములను చూడగానే ఒక యుద్ధం జరుగబోతుందనే నమ్మకం వారికి కల్గింది. అందువలన వారు కోటలోకి వెళ్ళి తలుపులు మూసుకోని, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) పవిత్ర సతీమణులను దూషించసాగారు. హ‌(జ‌త్ అబూ ఖతాదహ్ రజి ఇలా అన్నారు. మేము మౌనంగా ఉన్నాము. వారి దూషణలకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఇక మీకు, మాకు మధ్యలో ఖడ్గమే తీర్మాణం చేస్తుంది అని అన్నాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ బనూ ఖురైజా వద్దకు చేరుకున్నారు. బనూ ఖురైజాకు చెందిన ఒక కొండ అంచున ఉన్నటు వంటి బిఇరి ఉన్నా బావి వద్ద మరియు కోట సమీపంలో గుడారం ఏర్పాటు చేశారు.

**(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 2, పేజి 57, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1990)(సుబూలుల్ హుదా వ రిషాద్, సంపుటి 5, పేజి 5-6, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

దానిని బిఇరి అన్నా అని కూడ పిలుస్తారు. ఇది బనూ ఖురైజా వారి బావులలో ఒక బావి.

**(ముఅజముల్ బల్దాన్, సంపుటి 1, పేజి 355, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

దీనిని గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో హ‌(జ‌త్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వివరముగా పేర్కొన్నారు. “ హ‌(జ‌త్ అలీ రజి అక్కడి చేరుకున్నప్పుడు బనూ ఖురైజా వారు (ఖందకం యుద్ధం తరువాత వీరిలో బనూ నజీర్‌కు చెందిన ప్రధాన నాయకుడు మరియు విపత్తుకు మూల కారకుడు అయినా హుయ్యా బిన్ అఖ్తబ్ కూడ తన వాగ్దానం మేరకు వచ్చిబనూ ఖురైజాలో చేరిపోయాడు) తాము చేసిన ద్రోహానికి, తిరుగుబాటుకు సిగ్గుపడుతూ, క్షమించమని వేడుకోవడం, మన్నించమని అడగడం వంటివి చేయకుండా ఇంకా మూర్ఖముగా ఆc హ‌(జ‌త్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించసాగారు. అతి నీచాతి నీచముగా వ్యవహరిస్తూ పవిత్ర సతీమణులను గూర్చి చెప్పలేని విధముగా అసభ్యకరంగా మాట్లాడసాగారు. హ‌(జ‌త్ అలీ రజి మరియు వారి బృంధాన్ని పంపిన కొంత సమయం తరువాతనే ఆc హ‌(జ‌త్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆయుధాలను ధరించి మదీనా నుండి బయలు దేరినారు. ఆ సమయంలో హుజూర్ (స) ఒక గుర్రంపై స్వారి అయ్యారు. అనుచరులతో కూడిన ఒక పెద్ద సమూహం హుజూర్ (స)తో పాటు బయలుదేరింది. హుజూర్ (స) బనూ ఖురైజా కోటల సమీపంలోకి చేరుకోవడంతో హ‌(జ‌త్ అలీ రజి హుజూర్ (స) స్వాగతించడం కోసం కొంత దూరం వెనక్కి వచ్చారు. ఆపై హుజూర్ (స)తో ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్! నాకు తెలిసినంత వరకు మీరు ఇంతకన్న ముందుకు వెళ్ళవలసిన అవసరం లేదనుకుంటా!. ఇన్షా అల్లాహ్ మేము సరిపోతాము. హుజూర్ (స) అర్థం చేసుకున్నారు. ఆపై “ బనూ ఖురైజా వారు నా గురించి ఏమైన చెడుగా మాట్లాడుతున్నారా? ” అని అడిగారు. హ‌(జ‌త్ అలీరజి అడ్డుకుంటున్నారు అంటే తప్పకుండా ఏవో చెడు మాటలు మాట్లాడి ఉండవచ్చును అని గమనించారు. “ హ‌(జ‌త్ అలీ రజి ఇలా విన్నవించుకున్నారు. అవును, అవును. ఓ రసూలుల్లాహ్ ! ” అందుకు హుజూర్ (స) పర్వాలేదు, ముందుకు నడవండి అని అన్నారు. ఖద్ ఊజియ మూసా బిఅక్‌సర మిన్ హాజా. అనగా మూసా (అ)కు వీరి నుండి ఇంతకన్న ఎక్కువ బాధలు కలిగాయి. ” మొత్తానికి హుజూర్ (స) ముందుకు సాగారు. మరియు బనూ ఖురైజా వారి ఒక బావి వద్దకు చేరుకోని శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ”

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హ‌(జ‌త్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి. ఎం..ఏ పేజి 597-598)**

మరొక కథనము ప్రకారంగా ఆc హ‌(జ‌త్ సల్లల్లాహు అలైహి వసల్లం హ‌(జ‌త్ అలీ రజితో “ చింతించవలసిన పని లేదు. నా ముందు నన్ను దూషించేంత ధైర్యం వారికి లేదు. ” అని అన్నారు. ఆ తరువాత ఎంతో హుందాగా, నెమ్మదిగా నడుస్తూ ముందుకు వెళ్ళారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 5-6, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993)**

ఈ యుద్ధంలో ముసల్మానులు భోజనం చేసిన ఒక ప్రస్తావన కూడ వస్తుంది. అనుచరులందరు ఇషా సమయం వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. హ‌(జ‌త్ సఅద్ బిన్ ఉబాద్ రజి ఖర్జూర పండ్లకు చెందిన ఒక ఒంటెను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరుల కోసం పంపించారు. ఆ రోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఖర్జూర పండ్లు ఎంత మంచి అహారమో! అని అన్నారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 5, పేజి 5-6, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ 1993)**

ముసల్మానులు బనూ ఖురైజాను చుట్టు ముట్టిన మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సహరి సమయంలో ముందుకు కదిలారు. విల్లుకారులను ముందు వరుసలో నిలబెట్టారు. వారు యూదుల కోటలను చుట్టు ముట్టారు. వారిపై బాణాలు వేయడం ప్రారంభించారు. రాళ్ళను విసిరినారు. అటు వైపు యూదులు కూడ కోటల పై నుండి బాణాలు వేస్తున్నారు. రాళ్ళు విసిరినారు. అలా సాయంత్రం వరకు కొనసాగింది. ఆ తరువాత కోటల చుట్టు ప్రక్కల రాత్రి గడిపారు. ముసల్మానులు యూదులపై సమయం చూసి దాడులు చేస్తున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై నిరంతరం బాణాలు వేయిస్తూనే ఉన్నారు. చివరికి యూదులకు తమ వినాశనం కళ్ళ ముందు కదలాడింది. ముసల్మానులపై బాణాలు వేయడం వదిలివేశారు. ఆపై సంప్రదింపులు జరుపుదాం అని కబురు పంపారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సరే అన్నారు. యూదుల వైపు నుండి నబ్బాష్ బిన్ ఖైస్ హుజూర్ (స) వద్దకు రాయబారిగా వచ్చాడు. అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బనూ నజీర్ తెగవారు వెళ్ళిపోయినట్లుగా తమకు కూడ వెళ్ళిపోవడానికి అనుమతిని ఇవ్వాలని, ఇందుకోసం మీరు మా సామాగ్రిని, సంపదను తీసుకోండి, మా ప్రాణాలను వదిలి పెట్టండి, మేము మీ నగరం నుండి మా భార్య, పిల్లలను తీసుకోని వెళ్ళిపోతాము, మా ఒంటెలు మోసుకపోవు సామాగ్రి మాకు చెందుతుంది అని

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | “అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*




విన్నవించుకున్నాడు. యూదుల నుండి ఈ వినతి వచ్చింది. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి విన్నపాన్ని తిరస్కరించారు. అప్పుడు నబ్బాష్ మాకు మా ఒంటెలు తీసుకవెళ్ళునంత సామాగ్రి కూడ అవసరం లేదు అని విన్నవించుకున్నాడు. అందుకు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరస్కరించారు. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్మాణం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఇందుకు అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్మాణం ప్రకారం నడుచుకోవడానికి అయిష్టతను వ్యక్తపరిచాడు. ఆపై తమ జాతి ప్రజల వద్దకు తిరిగి వెళ్ళిపోయాడు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 5, పేజి 6, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1993)**

ఆ తరువాత బనూ ఖురైజా నాయకులు పరస్పరం చర్చించుకున్నారు. సంప్రదింపులు జరిపారు. నబ్బాస్ తన జాతి ప్రజల వద్దకు తిరిగి వచ్చి పరిస్థితులను గూర్చి పూర్తిగా వివరించాడు. మరోవైపు ముట్టడి సుదీర్ఘముగా కొనసాగుతున్నది. అందువలన బనూ ఖురైజా నాయకుడైన కఅబ్ బిన్ అసద్ తన ప్రజలను ఉద్దేశించి ఇలా అన్నాడు. అల్లాహ్ ప్రమాణం! మీపై ఒక పరీక్ష సమయం వచ్చింది. ఆ సమయాన్ని మీరు చూస్తూనే ఉన్నారు. నేను మీ ముందు మూడు విషయాలను ప్రస్తావించుతున్నాను. వాటిలో మీకు నచ్చిన దానిని అనుసరించవచ్చును. అందుకు వారు ఆ విషయాలు ఏమిటి? అని అడిగారు. కఅబ్ బిన్ అసద్ ఇలా అన్నాడు. మనం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల విధేయతను చూపాలి. వారు సత్యవంతులని స్వీకరించాలి. ఎందుకనగా అల్లాహ్ ప్రమాణం! వారు ప్రవక్తగా అవతరింపబడిన విషయం మీకు తెలిసిందే. ఏ అవతార పురుషుని గురించి మీ గ్రంథాలలో ప్రస్తావించబడినదో వారు వీరే. మనం విశ్వసించడం వలన మీ రక్తం, మీ సంపద, మీ మహిళలు రక్షించబడుతారు. దేవుని ప్రమాణం! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తయని మీకు కూడ తెలుసు. వారు బనీ ఇస్రాయీలులో కాకుండా అరబ్బులలో అవతరించారనే ఒక్క కారణంతోనే మీరు వారిని విశ్వసించుటకు వెనకాడుతున్నారు. కావున ఇప్పుడు వారు ఉన్నచోటనే అల్లాహ్ వారిని ప్రవక్తగా ప్రకటించాడు. అనగా వారు ఏ స్థితిలో ఉన్నప్పటికి వారిని అల్లాహ్ తాలా ప్రవక్తగా ఎన్నుకున్నాడు. ఇది చాలా స్పష్టమైనది. మరల ఇలా అన్నాడు. నేను ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి కూడ ఇష్టపడడం లేదు. కాని ఈ సమస్య, కష్టాలు మనకు ఈ హుయ్యా బిన్ అఖ్తబ్ వలనే వచ్చి పడ్డాయి. అతడు ప్రక్కనే కూర్చొని ఉన్నాడు. మరల కఅబ్ ఇలా అన్నాడు. బహుశా మీకు గుర్తుండి తీరాలి. ఇబ్నే జవ్వాస్, ఇతడు పురాతన యూద గొప్ప పండితుడు. ఆ పండితుడు మీ వద్దకు వచ్చినప్పుడు అతడు మీతో ఏమన్నాడు?. అతడు ఇలా అన్నాడు. నేను మధ్యపానంను, జూదం మరియు ఖర్జూర ప్రాంతమును అనగా బైతుల్ ముఖద్దస్ ప్రాంతాన్ని వదిలివేశాను. ఇప్పుడు నీళ్ళు ఖర్జూరము, జొన్నలు పండే ప్రాంతాన్ని వచ్చాను. అందుకు ప్రజలు అలా ఎందుకు చెప్పాడు? అని అడిగారు. అప్పుడు కఅబ్ బిన్ అసద్ ఇలా అన్నాడు. ఆ మహాత్ముడు ఏమి చెప్పాడనగా, ఆ నగరం నుండి ఒక ప్రవక్త అవతరించ బోతున్నాడు. ఒకవేళ నేను అప్పటి వరకు ప్రాణాలతో ఉన్నచో నేను వారిని అనుసరించుతాను, వారికి సహాయం చేస్తాను. ఒకవేళ వారు నా తరువాత వచ్చినచో వారి విషయంలో మిమ్ములను ఎవరు మోసం చేయకుండా మీరు జాగ్రతగా ఉండండి. అనగా మీరు వారిని స్వీకరించండి. కాని తిరస్కరించకండి. వారిని అనుసరించండి. వారికి సహాయం చేయండి. వారికి మిత్రులుగా మారండి. నేను రెండు గ్రంథాలను విశ్వసించుతున్నాను. మొదటి గ్రంథముపై, చివరి గ్రంథముపై. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించునట్టి దైవ గ్రంథమును కూడ విశ్వసించుతున్నాను. నా సలాంలు వారికి అందించవలెను. నేను వారి సత్యతను బలపర్చినానని వారికి తెలియజేయండి.

మరల కఅబ్ ఇలా అన్నాడు. కావున రండి! మనం వారి అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లంను స్వీకరించుదాము. వారిని బలపర్చుదాము. ఈ మాటలు విన్న తరువాత బనూ ఖురైజా వారు ఇలా అన్నారు. మేము తౌరాత్ తీర్మాణం నుండి అనగా తౌరాత్ ఈ విషయంలో ఏ తీర్మాణం చేస్తుందో దాని నుండి మేము ఎన్నడు దూరంగా వెళ్ళము. అది హజ్రత్ మూసా (అ) గారి గ్రంథము. ఆ గ్రంథాన్ని మరొక గ్రంథము వలన వదిలి వేయము. అప్పుడు కఅబ్ మరల ఇలా అన్నాడు. ఒకవేళ మీరు నా ఈ మొదటి మాటను వినకపోయినచో ఇక రెండవ సలహా ఉన్నది. దానిని వినండి. అదే మనగా, రండి! మనం మన భార్య పిల్లలను చంపుకుందాము. ఆ తరువాత ఖడ్గాలను పట్టుకోని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులపై విరుచుక పడుదాం. మన వెనకాల మనకు ఎలాంటి భారం ఉండకూడదు. అల్లాహ్ మన మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్యలో తీర్మాణం చేయునంత వరకు పోరాడుదాం. ఒకవేళ మనం చనిపోయినచో మన ఆనవాళ్ళు కూడ ఉండవు. మన వెనకాల మనకు వారసులు ఉండరు. అందువలన మనకు ఎలాంటి భయం ఉండదు. ఒకవేళ మనం విజయం సాధించినచో నా వయస్సు మీద ప్రమాణం చేసి చెబుతున్నాను!. భార్య పిల్లలు మనకు ఇంకా ఎక్కువగా దొరుకుతారు. అందుకు ప్రజలు ఏంటి? మేము మా భార్య పిల్లలను చంపుకోవాలా? అని నోరు వెళ్ళబెట్టారు. వారు లేకుంటే మన జీవితానికి ఏమైన అర్థం ఉన్నదా?. అని అన్నారు. అప్పుడు కఅబ్ ఇలా అన్నాడు. ఒకవేళ మీరు నా ఈ రెండవ సలహాను కూడ స్వీకరించనిచో ఈ మూడవ సలహాను పట్టించుకోనుము. ఈ రోజు సబ్త్ రాత్రి అనగా శనివారపు రాత్రి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు ఈ రాత్రి మన విషయంలో నిశ్చింతగా ఉండవచ్చునని భావిస్తున్నాను. కావున ఇప్పుడే మీరు వారిపై దాడి చేయండి!. ఇలా మనం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులను మోసం చేయవచ్చును. అందుకు ఆ ప్రజలు "ఏంటి? మేము మా శనివారపు పవిత్రతను అపవిత్రం చేసుకోవాలా?. మా కంటే పూర్వం ఎవరు ఆ రోజు చేయని పనిని మేము చేయాలా?. అలా కేవలం నీకు తెలిసిన వ్యక్తి చేసి ఉండవచ్చును. అలా చేసిన వారు నాశనమైపోతారనే విషయం కూడ నీకు తెలుసు అని అన్నారు. అలా వారు కఅబ్ యొక్క మూడు సలహాలలో ఏ ఒక్క సలహాను కూడ స్వీకరించకుండా తిరస్కరించారు. కఅబ్ తరువాత మరొక యూదుడు అమర్ బిన్ సుఅదా వారితో ఇలా అన్నాడు. ఓ యూదా సమాజామా! మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒప్పందం చేసుకున్నారు. ఆపై మీరు వారితో చేసుకున్న ఒప్పందాన్ని కూడ రద్దు చేసుకున్నారు. నేను మీరు చేసుకున్న ఒప్పందంలో కూడ పాల్గొనలేదు, మీరు చేసిన ద్రోహంలో కూడ పాల్గొనలేదు. ఒకవేళ మీరు వారి ధర్మమును స్వీకరించకుండా తిరస్కరించినచో కనీసం మీరు యూద ధర్మంపైనైన ఖచ్చితముగా నిలబడండి. ఒకవేళ మీరు వారిని తిరస్కరించుచున్నచో కనీసం మీరు యూద ధర్మబోధనలకు అనుగుణముగానైన నడుచుకోండి. వారికి పన్నులు చెల్లించండి. అల్లాహ్ ప్రమాణం! వారు మీ ఈ పన్నులను చెల్లించు విధానాన్ని స్వీకరిస్తారా? లేదా ? అనే విషయం నాకు తెలియదు. అందుకు ప్రజలు ఇలా అన్నారు. మేము మా ప్రాణాలను నిలబెట్టుకోవడానికి అరబ్బులకు ఎలాంటి పన్నులను చెల్లించము. అలా ఎన్నడు జరుగదు. మేము వారిని ఇలా పన్నులు చెల్లించము. అంతకంటే మరణమే ఉత్తమం. అప్పుడు మరల అమర్ ఇలా అన్నాడు. అలాగైనచో నేను మీ నుండి విడిపోతున్నాను. అలా అతడు ఆ రోజు రాత్రియే కోట నుండి బయటికి వచ్చి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాపలా దారుల ముందు నుండి వెళ్ళిపోయాడు. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజి ఆ కోటను పర్యవేక్షిస్తున్నారు. కావున ఎవరు నీవు? అని అతడిని అడిగారు. అందుకు అతడు నేను అమర్ బిన్ సుఉదాను అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా అతనితో వెళ్ళిపొమ్ము అని అన్నారు. ఆపై ఇలా దుఆ చేశాడు. **అల్లాహుమ్మ లా తహ్రిమ్నీ ఇఖాలత అసరాతిల్ కిరామి.** అనగా ఓ అల్లాహ్! మంచి వారి తప్పిదాలను కప్పిపుచ్చునట్టి సత్కార్యముల నుండి నన్ను దూరం చేయకుము. ఆ తరువాత అతనికి దారిని వదిలారు. అతడు నేరుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మస్జిద్‌కు వెళ్ళాడు. ఉదయం వరకు అక్కడే ఉదయం వేళ అతడు అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అతడు ఎక్కడికి వెళ్ళినది తరువాత ఎవరికి తెలియలేదు. అతనిని గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అతడు ఎంత గొప్పవాడనగా, అతని విధేయత వలన అల్లాహ్ తాలా అతనికి మోక్షాన్ని ప్రసాదించాడు.

**(సుబూలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 5, పేజి 6-8, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1993)**

అదే విధముగా కఅబ్ యొక్క ఆ మూడు ప్రస్తావనలను విన్నందున మరో ముగ్గురు వ్యక్తులు కూడ ఆ రాత్రియే కోటలో నుండి బయటికి వచ్చి ఇస్లాంను స్వీకరించారు. అలా వారు తమ ప్రాణాలను, తమ కుటుంబాలను, తమ సంపదను కాపాడుకున్నారు.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 5, పేజి 6-8, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1993)**

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

హ(జ్రత్ అబూ లుబాబ రజి గారి ప్రస్తావన కూడ లభిస్తున్నది. ఈ ఘటనను గూర్చి ఇలా వ్రాసారు. ఆ తరువాత నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోటలపై కఠినముగా వ్యవహరించసాగారు. వారిపై ముట్టడి భారంగా ఉండడంతో శనివారం రాత్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఈ విషయంలో మేము సలహాలు, సంప్రదింపులు జరుపుటకు మీరు మా వైపు హ(జ్రత్ లుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్‌ను పంపించండి ఒక సందేశాన్ని పంపారు. వీరు బనూ ఖురైజా మిత్రపక్షమైన ఔస్ తెగకు చెందిన ప్రముఖ వ్యక్తులు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని కోటలోకి పంపించారు. వారు హ(జ్రత్ లుబాబ రజిను చూడగానే పురుషులు వారి వద్దకు రావడం మొదలు పెట్టారు. స్త్రీలు మరియు పిల్లలు వారి ముందు ఏడవసాగారు. హ(జ్రత్ లుబాబ రజి వారి విషయంలో కొంచెం సున్నితముగా మారిపోయారు. అనగా వారి మనస్సు యూదుల కోసం మొత్తబడింది. వారు కావాలనే ఇలా ఎత్తుగడ వేశారు. కఅబ్ బిన్ అసద్ ఇలా అన్నాడు. ఓ అబూ లుబాబ! మేము కేవలం నిన్నే ఎన్నుకున్నాము. నిస్సందేహముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తీర్మాణనము ఆచరింపజేయుటకు కాకుండా మరే విషయానికి సిద్ధముగా లేరు అని మాకు అర్థమైనది. మేము వారి తీర్మాణంను అంగీకరించాలా? ఈ విషయంలో మీ అభిప్రాయం ఏమిటి? అని అడిగారు. అందుకు హ(జ్రత్ అబూ లుబాబ రజి అవును అని సమాధానం ఇచ్చారు. అంతేగాకుండా తమ చేతిని తమ మెడపై మెడను కోసినట్లుగా సూచన చేశారు. అలా మెడపై తమ చేతితో సైగా చేశారు. హ(జ్రత్ లుబాబ రజి మరల ఇలా తెలిపారు. అల్లాహ్ ప్రమాణం! నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్త నమ్మకాన్ని వమ్ము చేశానని ఇంకా అక్కడ ఉండగానే అర్థం చేసుకున్నాను. అందుకు నేను సిగ్గు పడ్డాను. కావున  ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని చదివాను. నేను క్రిందికి దిగి వచ్చేటప్పుడు నా గడ్డం నా కన్నీరుతో తడిసిపోయింది. నేను తిరిగి రావడం కోసం అనుచరులు ఎదురు చుస్తున్నారు. నేను కోట యొక్క రెండవ మార్గం ద్వారా నేరుగా మస్జిద్‌కు చేరుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోలేదు. నన్ను నేను ఒక స్థంభానికి కట్టుకున్నాను. శిక్షగా కట్టివేసుకున్నాను. నేను చేసిన పనిని అల్లాహ్ క్షమించేవరకు లేదా నాకు మరణం వచ్చే వరకు నేను ఇక్కడి నుండి వెళ్ళను అని పట్టుబట్టి కూర్చున్నాను. అంతేగాకా బనూ ఖురైజా వారి నేలపై నేను ఎన్నడు అడుగు పెట్టను, వారి నగరాన్ని చూడను అని అల్లాహ్ తాలాతో వాగ్ధానం చేశాను. అందుకు కారణం నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్త నమ్మకాన్ని వమ్ము చేశాను. నేను మస్జిద్‌కు వెళ్ళినట్లు మరియు నేను బంధించుకున్న విషయంను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినప్పుడు అల్లాహ్ తాలా అతని విషయంలో ఏదో ఒక తీర్మాణం చేయునంత వరకు అతనిని మీరు వదిలివేయండి.  ఒకవేళ అతడు నేరుగా నా వద్దకు వచ్చినట్లయితే నేను అతని కోసం క్షమాపణలు అడిగేవాడిని. కాని అతడు నా వద్దకు రాకుండా వెళ్ళిపోయాడు కావున అతనిని వదిలివేయండి అని అన్నారు. హ(జ్రత్ లుబాబ రజి ఇలా తెలిపారు. నేను చాలా బాధలో ఉన్నాను. చాలా రోజుల వరకు నేను ఏమి తినలేదు. నేను మరణించే వరకు ఇలాగే శిక్షించుకుంటాను, ఓ అల్లాహ్ నా తప్పును క్షమించుము అని పట్టుబట్టి కూర్చున్నాను. ఆ తరువాత నేను నాకు వచ్చిన ఒక కలను గుర్తు చేసుకున్నాను. అందులో నేను "ఎప్పుడైతే మేము బనూ ఖురైజాను ముట్టడించామో అప్పుడు చాలా దుర్వాసన గల నల్లటి మట్టిలో ఉన్నాను. అందులో నుండి బయటికి రాలేక పోతున్నాను. బహుశా నేను ఆ దుర్వాసనతోనే మరణించే వాడిని. ఆ తరువాత నేను ఒక నీటి వాగును చూశాను. అందులో నేను స్నానం చేస్తున్నాను. అలా నేను శుభ్రమైపోయాను. ఆ తరువాత నుండి నేను మంచి సువాసనను ఆస్వాదించసాగాను" అని చూశాను. దాని అర్థమును నేను హ(జ్రత్ అబూబకర్ రజిను అడిగాను. అందుకు వారు " నీవు ఒక వ్యవహారం వలన చాలా బాధపడుతుంటావు. ఆ తరువాత నీకు అట్టి బాధ నుండి మోక్షము లభించును" అని చెప్పారు. మొత్తానికి నన్ను నేను బంధించుకోని హ(జ్రత్ అబూబకర్ రజి గారి మాటలను గుర్తు చేసుకోసాగాను. ఆపై అల్లాహ్ తాలా నా తప్పును క్షమిస్తాడని నమ్మకాన్ని పెంచుకున్నాను. మరల వారు ఇలా తెలిపారు.  నేను అదే పరిస్థితిలో ఉన్నాను. అందువలన నేను చాలా బలహీనుడిని అయ్యాను. అలికిడి కూడ వినిపించడం లేదు. స్థంభానికి బంధించుకోని ఉన్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూస్తుండేవారు. ఇబ్నే హష్షామ్ ఇలా తెలిపారు. వారు 6 రోజుల వరకు అలా బంధించుకోని ఉన్నారు.  చివరికి అల్లాహ్ తాలా వారి తప్పును క్షమిస్తున్నట్లుగా సూక్తులను అవతరింపజేశాడు.

**వ ఆఖరూన అతరఫూ బిజునూబిహిం ఖలతూ అమలన్ సాలిహన్ వ్వ ఆఖర సయ్యిఅన్ అలా అల్లాహు అన్ యతూబ అలైహిం ఇన్నల్లాహ ఘఫూరు(రహీం.**

(అత్తౌబ:102)

కొందరు ఉన్నారు. వారు తమ పాపములను అంగీకరించారు. వారు సత్కార్యములను మరియు దుష్కార్యములను కలగలిపినారు. వారి పాపములను మన్నించుతూ అల్లాహ్ తాలా వారి వైపు మొగ్గుచూపడం సాధ్యంకానిది కాదు. నిశ్చయముగా అల్లాహ్ అధికముగా క్షమించువాడు, పదే పదే కరుణించువాడు.

హ(జ్రత్ లుబాబ రజి గారి క్షమాపణను గూర్చిన సూక్తి  రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సహరి సమయంలో అవతరించినది. ఆ సమయంలో హుజూర్ (స) హ(జ్రత్ ఉమ్మే సల్మా రజి ఇంట్లో ఉన్నారు.

హ(జ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీ సమయంలో చిరునవ్వు చిందిస్తూ ఉండడాన్ని నేను చూశాను. కావున ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ తాలా మిమ్ము ఎల్లప్పుడు నవ్వుతూ ఉండునట్లు చేయుగాకా!. మీరు ఎందుకు అలా చిరునవ్వు చిందిస్తున్నారు? అని నేను హుజూర్ (స)ను అడిగాను. అందుకు హుజూర్ (స) అబూ లుబాబ కు శుభవార్త అని తెలిపారు. అప్పుడు నేను అలాగైనచో ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! నేను వారికి ఆ శుభవార్తను అందించ వచ్చునా? అని అడిగాను. అందుకు హుజూర్ (స) ఎందుకు అందించకూడదు. ఒకవేళ నీవు అందించాలనుకున్నచో అట్టి శుభవార్తను అందించుము అని అన్నారు. కావున వారు తమ గది యొక్క గుమ్మం వద్దకు వెళ్లి నిలబడ్డారు. ఆపై ఇలా అన్నారు. ఓ అబూ లుబాబ! సంతోషించుము. అల్లాహ్ తాలా నీ తప్పును క్షమించి వేశాడు. అందుకు ప్రజలు వారి బంధనాలను త్రెంపడానికి వెళ్ళారు. కాని హ(జ్రత్ అబూ లుబాబ రజి ఆగండి! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే నా బంధనాలను విప్పుతారు అని అన్నారు. ఇలా అన్నారు. ఇప్పుడు నేను బంధించ బడి ఉన్నాను. ఒకవేళ నా బంధనాలను విప్పదలచినచో కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే నా బంధనాలను విప్పుతారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫజర్ నమాజ్ కొరకు వచ్చారు. ఆ క్రమంలో హుజూర్ (స) తమ శుభప్రదమైన చేతులతో ఆ బంధనాలను విప్పారు. హ(జ్రత్ అబూ లుబాబ! రజి ఇలా విన్నవించుకున్నారు.  ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం!  నేను ప్రాయశ్చిత్తంగా చేసిన వాగ్దానమేమనగా, నా వలన తప్పు జరిగినందున నేను నా జాతి ప్రజల గృహాలకు కూడ వెళ్ళను. పైగా నా సంపద మొత్తాన్ని  అల్లాహ్ మరియు అతని ప్రవక్త(స) మార్గంలో దానం చేయాలనుకున్నాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ లుబాబ! నీవు 1/3 వంతు దానం చేసినచో సరిపోతుంది.

**(సుబూలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 5, పేజి 8-9, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1993)**

మొత్తానికి ఇక్కడ తెలుసుకోవలసిన విషయమేమనగా లుబాబ రజిను గూర్చి ప్రస్తావించబడిన పై ఘటన యొక్క వివరణ సిహాహే సిత్తాలో ఎక్కడ కూడ లభించదు. హ(జ్రత్ లుబాబ రజి  ప్రజలకు హత్యచేయబడుతారనే సంకేతాన్ని కేవలం తమ అవగాహన మేరకు చేసినట్లు తెలుస్తుంది. కాని చారిత్రక గ్రంథాలలో మాత్రం ఈ ఘటనను గూర్చిన ప్రస్తావన గలదు.

హ(జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ ఘటనను ఇలా పేర్కొన్నారు. " బనూ ఖురైజా వారు ఆ కఠినమైన ముట్టడి వలన విసుగు చెంది వారు ఒక ఆలోచన చేశారు. అదేమనగా వారితో సత్సంబంధాలు ఉన్నటు వంటి ఒక ముసల్మానుడిని, అది కూడ తన సాధారణ స్వభావం వలన తమ ఎత్తుగడలో చిక్కుకునే వ్యక్తిని కోటలోకి పిలిపించుకోని, వారిని గూర్చి ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి అనుకుంటున్నారో తెలుసుకోవాలని, అందుకు అనుగుణముగా తదుపరి అడుగులు వేయవచ్చునని చూశారు. ఈ క్రమంలోనే వారు ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక రాయభారిని పంపుతూ, సంప్రదింపులు జరుపుకొనుటకు అబూ లుబాబ బిన్ మున్జిర్ అన్సారిని కోటలోకి పంపించగలరు అని విన్నవించుకున్నారు. హుజూర్ (స) అబూ లుబాబరజికు కోటలోకి వెళ్ళుటకు అనుమతిని ఇచ్చారు. ఇప్పుడు బనూ ఖురైజాకు చెందిన నాయకులు మరొక ఆలోచన చేశారు. అదేమనగా అబూ లుబాబ కోటలోకి రావడంతోనే యూద మహిళలు,

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు  అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

పిల్లలు అందరు వారి చుట్టు చేరుకోని భిగ్గరగా ఏడుస్తూ, తమ బాధలను, కష్టాలను వారికి తెలియజేస్తూ వారి మనస్సును పూర్తిగా ప్రభావితం చేయునట్లుగా చూడాలని ఎత్తుగడ వేశారు. మొత్తానికి వారి ఈ ఎత్తుగడ అబూ లుబాబపై పని చేసింది. వారు కోటలోకి చేరుకోవడంతోనే వారి కష్టాలకు కరిగిపోయారు. ఆపై వారు అబూ లుబాబ! మీరు మా పరిస్థితి చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన తీర్మాణం ప్రకారం మేము కోటలో నుండి బయటికి రావచ్చునా? అని వారు అడిగిన ప్రశ్నకు అబూ లుబాబ రజి నిర్మొహమాటంగా " రావచ్చును " అని సమాధానం ఇచ్చారు. కాని ఆ సమాధానం ఇస్తూ తమ మెడపై చేతిని త్రిప్పుతూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మిమ్ములను హతమార్చు ఆదేశాన్ని ఇచ్చెదరని సంకేతాముగా చూపారు. వాస్తవానికి ఇది పూర్తిగా తప్పు. నిజానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాంటి ఏ ఆలోచనను వ్యక్తపర్చలేదు. కాని వారి కష్టమును చూసి ప్రభావితులై అబూ లుబాబ ఊహాగానాలు, కల్పిత ప్రపంచంలో తేలియాడుతూ మరణం సంభించునని చెప్పకనే చెప్పారు. అబూలుబాబ యొక్క ఈ తప్పుడు సానుభూతి ( దీని వలన వారు తరువాత సిగ్గుపడుతూ , అట్టి తలవంపుతో వారు నేరుగా మస్జిద్‌కు చేరుకోని మస్జిద్ యొక్క స్థంభానికి తనను తాను బంధించుకున్నారు. చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమిస్తూ స్వయముగా ఆ కట్టును విప్పివేశారు. ) బనూ ఖురైజా వారి నాశనానికి కారణమైనది. అనగా వారు మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్మాణంను స్వీకరించము అని పట్టుబట్టి కూర్చున్నారు. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి ఎం.ఏ పేజి 598-599)**

మొత్తానికి ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్. పాకిస్తాన్ అహ్మదీయులు స్వయముగా తమ కోసం దుఆలు చేసుకోవలెను. ప్రస్తుత రోజులలో వారిని ఇంకా కష్టపెట్టాలని చూస్తున్నారు. కావున అల్లాహ్ ప్రీతిని పొందుటకు వారు గతంలో కన్న ఎక్కువగా ప్రయత్నించాలి. ఎందుకనగా నేను ముందుగా తెల్పినట్లుగా పరిస్థితులు రోజు రోజుకు దిగజారిపోతున్నాయి. అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!, కరుణించుగాకా!.

అదే విధముగా ప్రపంచంలో నివసించుతున్న పాకిస్తానీ అహ్మదీయులు, వారు కూడ ప్రత్యేకించి పాకిస్తానీ సోదరుల కోసం దుఆలు చేయాలి. అల్లాహ్ తాలా వారికి ఆయా కష్టాల నుండి త్వరగా విముక్తిని కల్గించుగాకా!. అదే విధముగా బంగ్లాదేశ్‌కు చెందిన అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయగలరు. వారు కూడ స్వయముగా దుఆలు చేసుకోవాలి. అల్లాహ్ తాలా అన్ని దుష్టత్వముల నుండి వారిని కాపాడును గాకా!. అక్కడ కూడ అహ్మదీయులు చాలా కష్టాలను ఎదుర్కొంటున్నారు. అదే విధముగా దీవులలో ఉంటున్నటు వంటి అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా వారిని కూడ అన్ని రకాల దుష్టత్వముల నుండి కాపాడుగాకా! వారిపై కూడ జరిమాన విధిస్తున్నారు. జైలులో బంధిస్తున్నారు. వారిని కూడ పట్టుకుంటున్నారు. అల్లాహ్ తాలా వారి విశ్వాసాన్ని ఇంకా పటిష్టం చేయును గాకా!. స్వీడన్‌కు చెందిన అహ్మదీయులు కూడ యుద్ధ పరిస్థితుల వలన చాలా దుర్భర పరిస్థితులలో ఉన్నారు. కావున వారి కోసం కూడ దుఆలు చేయగలరు.

అన్ని చోట్ల ఒక కలిమా పరుడి చేతిలో మరొక కలిమా పరుడు కష్టాలను ఎదుర్కొంటున్నాడు. ఈ కారణం వలనే ముస్లిమేతర ప్రజలు నిర్భయముగా ముసల్మానులకు నష్టాన్ని చేకూర్చుటకు ప్రయత్నిస్తున్నారు. చాలా దుఆలు చేయగలరు.

అల్లాహ్ తాలా ఇస్రాయీల్ ప్రభుత్వ, అమెరికా ప్రభుత్వ, మరియు అగ్ర రాజ్యాల చేతులు కట్టిపడవేయగలడు. అతని చేతిలోనే అన్ని శక్తులున్నాయి. కాని అందుకోసం ముసల్మానులు కూడ తమ నడవడికను అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా ఉండెటట్లు చేసుకోవాలి. సోదరుడు మరొక సోదరుడికి ఆదర్శవంతుడిగా నిలువలెను. పరస్పర విభేదాలను అంతం చేసుకోవలెను. కాని ఈ దృశ్యాలను కనిపించడం లేవు. అప్పుడే అల్లాహ్ తాలా యొక్క సహాయపు వాగ్దానం పూర్తి గావించబడుతుంది.

అలా కానిచో సాధ్యంకాదు. ముసల్మానులు ఒక విశ్వాసిగా మారవలెను. అల్లాహ్ తాలా మనకు మరియు ముసల్మానులందరికి ఇట్టి భాగ్యమును ప్రసాదించు గాకా! .... ఆమీన్.

**(అల్ ఫజల్ ఇంటర్నేషన్నల్ 1 నవంబర్ 2024, పేజి 2-6)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

**(16 వ పేజి తరువాత)**

గౌ॥ శ్రోతలారా! చివరలో నేను గొప్ప ప్రగతి గురించి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీలతో పాటు కొన్ని విశ్వాసభరిత సంఘటనలను కూడ ప్రస్తావించదలచితిని. గత రెండు సంవత్సరముల నుండి ప్రపంచము భయంకరమైన ప్రపంచ వ్యాప్త కరోనా మహమ్మారి వలన ప్రతి విభాగము అతలాకుతలమైనది. దీనికి తలవంచని శాఖ అంటు ఏది లేదు. ప్రతి చోట కష్టము, ఆపదలు దర్శనమిస్తున్నాయి. అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రతి మైదానములో ప్రగతిపథాన నడుస్తుంది. హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ద్వారా ప్రవేశపెట్టిన అహ్మదియ్యహ్ జమాఅత్ అభివృద్ధి నివేదికయే అల్లాహ్ తఆలా జమాఅత్‌కు అన్ని విభాగాలలో అభివృద్ధి అందిస్తున్నాడని నిరూపిస్తుంది. జమాఅత్ సభ్యులలో శుభము కలుగుతుంది. జమాఅత్ ధనములో శుభము కలుగుతుంది. అహ్మదియ్యహ్ ఖిలాఫత్ ఆధ్వర్యములో అంతర్జాతీయ అహ్మదియ్యహ్ జమాఅత్ రోజు రోజుకు ప్రపంచములోని ప్రతి చోట అభివృద్ధి ధంకా మోగిస్తుంది.

చివరిలో నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్వాస భరిత పంక్తిని ప్రవేశపెట్టి నా ఉపన్యాసమును ముగిస్తాను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"నూతన భూమి, క్రొత్త ఆకాశము వుండును. సత్యపు సూర్యుడు పడమర నుండి ఉదయించే రోజులు దగ్గరలోనే వున్నాయి. ఐరోపాకు నిజమైన దేవుని గురించి తెలియును. అనంతరం పశ్చత్తాప ద్వారము మూసివేయబడును. ఎందుకనగా ప్రవేశించువారు చాలా శ్రమటోడ్చి ప్రవేశింతురు. స్వభావరీత్యా హృదయ ద్వారములు మూసుకున్న వారు, కాంతిని కాక అంధకారమును ప్రేమించు వారు మాత్రమే మిగిలిపోవుదురు. ఇస్లాం తప్ప ఇతర పక్షములన్ని నాశనమైపోవును. ఇతరత్రా దాడులన్ని నిష్ఫలమై పోవును. ఒక్క ఇస్లాం ఆకాశ దాడి తప్ప. ఎందుకనగా అది దాజ్జాలి శక్తిని ముక్కలు ముక్కలు చేయనిదే చల్లబడదు. అరణ్యవాసులు, ఎలాంటి విద్యలు లేని నిరక్షరాస్యులు సైతం తమలో భావించు, గ్రహించుకునే నిజమైన దైవ ఏకత్వము అన్ని దేశాలలో వ్యాపించు రోజులు సమీపములోనే వున్నాయి. ఆ రోజు కృత్రిమ పరిహారము మిగలదు, కృత్రిమమైన దేవుడు వుండడు. దేవుని ఒక్క హస్తము అవిశ్వాస ప్రణాళికలన్నిటిని సర్వనాశనం చేయును. కాని ఇదంతా ఏదేని ఖడ్గము లేదా తుపాకీతో కాక సత్యస్వభాము గల ఆత్మలకు జ్యోతి ప్రసాదించడంతో జరుగును. నేను చెప్తున్న ఈ విషయములు అప్పుడు అర్థమగును."

**(తబ్లీఘె రిసాలత్ సంపుటి 6 పుట 8)**

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా నాకు పదే పదే ఇట్లు వార్తనందించెను. అతడు నాకు చాలా వైభవము ప్రసాదించును, నా పట్ల అభిమానము ప్రజల హృదయములలో నాటును, నా సంస్థను ప్రపంచమంతటా వ్యాపింపజేయును, వర్గములన్నిటిపై నా వర్గమునకు విజయము ప్రసాదించును. నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఉత్తమ ప్రతిభ పొంది తమ సత్య కాంతితో, తమ నిదర్శనములతో, సంకేతముల ఆధారంగా అందరిని మౌనము దాల్చే విధంగా చేయుదురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి దాహము తీర్చుకొనును. ఈ సంస్థ వేగంగా పెరుగును, వ్యాపించును, తుదకు మొత్తం ప్రపంచమును ఆవహించుకొనును. మధ్యలో చాలా ఆకంటకములు కలుగును, ఆపదలు సంభవించును. కాని దేవుడు అన్నిటిని మధ్యలో నుండి తొలగించును, తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ నన్ను సంబోధిస్తు ఇట్లనెను. నేను నీకు శుభము తర్వాత శుభము ఎంతగా అందింతుననగా చక్రవర్తులు నీ వస్త్రముల ద్వారా శుభము అన్వేషింతురు."

**(తజల్లియాతె ఇలాహియ్యహ్ - రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 408-410)**

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఓ సర్వ జనులారా! భూమ్యాకాశములను సృష్టించిన దేవుని భవిష్యవాణి ఇది. అతడు తన ఈ జమాఅత్‌ను అన్ని దేశములలో వ్యాపింపజేయును. నిదర్శనములు, సంకేతముల ఆధారంగా అందరిపై వారికి విజయము నొసంగును. ప్రపంచములో ఈ ఒక్క ధర్మము మాత్రమే గౌరవముతో గుర్తించబడు రోజులు సమీపములో వచ్చును. అల్లాహ్ తఆలా ఈ ధర్మము, సంస్థలో మహా గొప్ప స్థాయి, మహిమాన్విత శుభములు కలిగించును. ఈ సంస్థను అంతమొందించుటకు ఆలోచిస్తున్న ప్రతి ఒక్కరిని అల్లాహ్ అసఫలము చేయును. ఈ విజయము శాశ్వతంగా అనగా ప్రయళ దినము వరకు కొనసాగును."

(తజ్కిరతుష్షహాదతైన్-రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 66-67)

వ ఆఖిరు దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ఆధారంగా అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతి

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్-అర్రహ్మా నిర్రహీం-మాలికి యౌమిద్దీన్-ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ-సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

గౌ॥ సభాధ్యక్షులు గౌరవనీయులైన శ్రోతలారా! నా ఉపన్యాస శీర్షిక "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ఆధారంగా అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతి" అని మీరు ఇప్పటికే విన్నారు. అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతి ప్రకారము ఎప్పుడైనా ఒక అవతారపురుషున్ణి, ప్రవక్తను పంపిననప్పుడు ఎంతో బలహీన, దీన స్థితిలో అతను అవతరించును. ప్రవక్త, అతనిని నమ్మినవారు తమ ఆధ్యాత్మిక ప్రయాణమును చాలా పీడిత స్థితిలో ప్రారంభిస్తారు. ప్రపంచము వారిని హింసించును, బాధ పెట్టును, ఇలా వారి ప్రాపంచిక జీవితమును చాలా కఠినతరం చేయును. నలు వైపుల నుండి వారిని బాధలకు గురి చేయును. వారు అవమానమును ఎదుర్కొంటారు. బెదిరింపులకు గురవుతారు. హీనులుగా భావించబడుతారు. అతడు తనను పంపించిన అల్లాహ్ పేరును వ్యాపింపజేయుటకు, అతని సహాయముతోనే తన గమ్యము వైపు వెళ్తుండును. అల్లాహ్ అతని హస్తమును పట్టుకొని అతనికి అతనిని విశ్వసించినవారికి ధైర్యము కల్పిస్తాడు. అతని సత్య నిదర్శనముగా భయపడకు అని చెప్తాడు.

అనగా అల్లాహ్‌ను అతని ప్రవక్తను వ్యతిరేకించు వారు నిశ్చయముగా నీచులలో గణింపబడుదురు. "నేను, నా ప్రవక్తలు గెలుపొందుదురని" అల్లాహ్ నిర్ణయించి వున్నాడు. అల్లాహ్ నిశ్చయముగా బలవంతుడు. శక్తిమంతుడు.

(అల్ ముజిదలహ్:21-22)

అల్లాహ్ తఆలా తన అవతరాపురుషులకు ధీమా కల్పిస్తు ఇట్లనెను.

**ఇన్నహుం లహుముల్ మన్సూరూన్ ం వ ఇన్న జున్దనా లహుముల్ గాలిబూన్ ం వలఖద్ సబఖత్ కలిమతునా లి ఇబాదినాల్ ముర్సలీన్ ం** (అస్సాఫాత్:172-174)

అనగా మా నిర్ణయము మా దాసులు అనగా ప్రవక్తల కొరకు ముందే జరిగి వున్నది. (అదేమనగా) వారికి సహాయము చేయబడును. మా సైన్యమే (విశ్వాసుల పక్షము) జయము పొందును.

సారాంశమేమనగా సందేశహరులందరు ఎంతో బలహీన స్థితిలో అవతరిస్తారు. అనంతరం ఆయా బలహీనుల సత్య సంకేతము ఏమగుననగా అన్ని రకాల బాధలను భరిస్తుంటారు కాని సహనమును కోల్పోరు. ప్రవక్తకు అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించును. **వస్తయీనూ బిస్సబ్రి వస్సలాతి వ ఇన్నహా లకబీరతున్ అలల్ ఖాషియీన్** ం (అల్ బఖరహ్:46) అనగా శాంతిచిత్తులై ప్రార్థనలు (నమాజ్) చేయుచూ సహాయ్యమును అర్థింపుము. నిజమునకు వినయశీలురకే ఇది సాధ్యము.

ఇంకా ఇట్లు దుఆ నేర్పించెను. **రబ్బన అఫ్రిఘ్ అలైనా సబ్రన్ వ సబ్బిత్ అఖ్దామనా వన్ సుర్నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్** (అల్ బఖరహ్:46) అనగా 'ఓ మా ప్రభువు! మాపై సర్వ క్షమాశక్తిని వర్షించుము. యుద్ధ రంగమున మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుతున్న పోరాటము నందు మాకు సహాయమునందించుము.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు నుండి అనగా హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం నుండి వారి సల్లం వరకు ఈ దైవ పద్ధతిని అవలంభించడం జరిగింది. వాస్తవానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారి అనుచరులు అతి పీడిత జీవితము గడిపినారని ఇస్లాం చరిత్ర సాక్ష్యముగా వున్నది. వారి సమాజ హక్కులు హరించబడెను. వారు ఇండ్ల నుండి వెల్లగొట్టబడిరి. వారికి హత్యా బెదిరింపులు ఇవ్వబడెను. వారిలో అనేక మంది హతమార్చబడిరి. ఈ హత్యోదంతం అనేక సంవత్సరములు కొనసాగెను. ముస్లిములు సహనము వహించి, దుఆలో అల్లాహ్ సహాయము కోరిరి. ఈ పీడితుల గొప్పతనము ఏమనగా హింసలు, దౌర్జన్యములు భరించి తీవ్ర ఇబ్బందులకు గురైనను వారికి అల్లాహ్ విజయము ప్రసాదించినప్పుడు వీరు తమ శత్రువులను క్షమిస్తారు. ఇదే సత్యమునకు అద్భుత సంకేతము.

గౌ॥ శ్రోతలారా! ఇదే దేవుని పద్ధతి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసులు ఈ కాలపు మసీహ్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర కాలములో కూడ కొనసాగెను. వారి అలైహిస్సలాం ఈ శుభకర కాలములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగానే ఇట్లు భవిష్యవాణీలు చేసిరి. వారి కాలము కూడ ఇబ్బందులతో మొదలగును, వారి కాలపు దురదృష్టవంతులైన వ్యతిరేకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులతో వ్యవహరించిన విధంగానే వారితో వ్యతహరింతురు. దీని గురించి ప్రపంచ నాయకులు, మహిమలు నేటికి కొనసాగుతున్న హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. ఇస్రాయీల్ సంతతివారు 72 వర్గములలో విభజించుకొనిరి. నా పక్షము 73 వర్గములలో విభజించుకొనును. ఒక్కటి తప్ప మిగతావన్ని నరకములో పడును. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఒక్కదాని లక్షణము ఉమిటి? అని ప్రజలు అడిగిరి. వారిట్లు బదులిచ్చిరి. దాని లక్షణము ఏమనగా నా ఆరంభ పరిస్థితి, నా అనుచరుల పరిస్థితి వలె వారి స్థితి వుండును. నేను, నా అనుచరులు వ్యతిరేకతను ఎదుర్కొన్నాము. అలాగే వాగ్దత్త మసీహ్, అతని అనుచరులు వ్యతిరేకతను ఎదుర్కొందురు.

మహా గొప్ప పుణ్యాత్ములు హజ్రత్ ముహ్‌యుద్దీన్ ఇబ్నె అరబి రహ్మతుల్లాహ్ అలైహి ఇట్లు వ్రాసిరి. **ఇజా ఖరజ హాజల్ ఇమాముల్ మహ్దియ్యు లమ్ యకుల్లహు ఆదావున్ ఇల్లల్ ఫుఖహాఅ ఖాస్సతన్** అనగా ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరించినప్పుడు అతని కాలములో విద్యావంతులు ప్రత్యేకంగా అతనికి శత్రువులుగా మారుదురు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభ కాలములో భవిష్యవాణి ప్రకారము వారి బంధువుల నుండి ఈ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా మౌల్వీలు అతిఘోరంగా వారికి వ్యతిరేకులుగా మారిరి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బంధువులలో వారి చిన్నాన వరుస సోదరులు మిర్జా నిజాముద్దీన్, మిర్జా ఇమాముద్దీన్ వారికి బద్ధ శత్రువులుగా మారి ఇట్లనేవారు. వారు (అ) నవూజుబిల్లాహ్ దుకాణము తెరుచుకున్నారు. కొన్ని సార్లు వారు వారి (అ) ఇంటి వైపు ముఖము పెట్టి రాత్రంతా తిట్టుటకు ఒకరిని నియమించేది. ఒక సారి ఇటువంటి వ్యక్తి గురించే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పాపం! రాత్రంతా తిట్టి తిట్టి అలసిపోయాడు. కొంత భోజనము పంపండి. సుబహానల్లాహ్! తమ యజమాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వము లో వీరి (అ) ప్రవర్తనలు ఎంతో గొప్పగా వుండెను. ఖాదియాన్‌లో వారి బంధువులతో పాటు అహ్మదియేతరులు, ముస్లిమేతరులు కూడ తీవ్ర వ్యతిరేకత, బద్ధ శత్రుత్వము నెరిపేవారు. ఒకసారి హజ్రత్ అహ్మద్ నూర్ కాబ్లీ గారిట్లు వేడుకొనిరి. హుజూర్! శత్రువులు చాలా ఇబ్బంది పెడుతున్నారు, దూషిస్తున్నారు. ఎదురించుటకు మాకు మీరు అనుమతి ఇవ్వండి. బదులుగా వారు (అ) ఇట్లనిరి. సహనము పాటించండి. సహనమును ఎన్నడు వీడకండి. సహనము వహించలేనిచో కాబుల్‌కు వెళ్లిపోండి. అడ్డుగా గోడ నిర్మించి వారి (అ) దారిని అడ్డుకొనిరి. తద్వారా వారికి, వారి అనుచరులకు తీవ్ర ఇబ్బంది కలిగెను. వాజ్యము మోపబడెను. హుజూర్ అలైహిస్సలాం వాజ్యము గెలిచిరి. మీరు వారితో నష్టపరిహారము వసూలు చేసుకోగలరని చెప్పబడగా హుజూర్ వారిని క్షమించిరి. ఇది బంధువుల స్థితి. రెండవ వైపు మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ మొత్తం భారత దేశములో పర్యటించి 200 మంది మౌల్వీలతో ఫత్వాలు సమకూర్చి నవూజుబిల్లాహ్ వారు (అ) అవిశ్వాసులు, దజ్జాల్, వారి వెనుక నమాజ్ ఆమోదించబడదని, వారికి సలాం చేయుట లేదా మాట్లాడుట, సామాజిక సంప్రదింపులు నెరుపుట అధర్మమని తీర్పు వెల్లడించెను.

దీని ఫలితముగా మొత్తం భారత దేశములో వ్యతిరేకత తూఫాన్ వీచెను. అహ్మదీయులు దండించబడుతుండిరి, వారి ఆస్తులను దోచుకుంటుండిరి. తుదకు కొందరిని హతమార్చిరి. వీరిలో హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ గారు అమరులు, హజ్రత్ మౌలానా అబ్దుల్లతీఫ్ గారల అమరులై అహ్మదియ్యత్ ఆకాశములో ప్రకాశిస్తున్న నక్షత్రములుగా మారిరి.

ఒక వైపు వ్యతిరేకత ఎదురవుతున్నను మరో వైపు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా జమాఅత్ అభివృద్ధి గురించి వార్తలు అందిస్తుండెను. వారికి గొప్ప విజయముల శుభవార్తలు అందిస్తుండెను. వారికి శుభవార్తనిస్తు అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను.

"నువ్వు ఓటమికి గురైన అనగా బాహ్యరూపంలో ఓటిమికి గురైన తర్వాత విజయుడగుదువు. నీకు శుభము జరుగును. నీవు మోయలేని భారమును మొత్తం మేము దించివేయుదుము. నీ వ్యక్తిత్వము, నీ గౌరవము, నీ ప్రతిష్టను అల్లాహ్ తఆలా వ్యాపింపజేయదలచెను. అల్లాహ్ తఆలా నీ ముఖమును ప్రత్యక్ష పరచును. నీ నీడ పొడిగించబడును. ఒక హెచ్చరించువాడు ప్రపంచములో అవతరించెను. ప్రపంచము అతనిని అంగీకరించలేదు. కాని అల్లాహ్ తఆలా అతనిని ఆమోదించి, పెద్ద దాడులతో అతని సత్యమును బహిర్గతపరచును. త్వరగా అతనికి ఒక పెద్ద దేశమును అందించును.... నిధులు అతని కొరకు తెరువబడును....నేను నీకు భూ అంచుల వరకు గౌరవముతో ఖ్యాతిని ప్రసాదింతును. మేము నిన్ను మసీహ్ ఇబ్నె మర్యమ్‌గా చేసితిమి."

(తజ్కిరహ్:148-149)

గౌ॥ శ్రోతలారా! ఈ మహా అద్భుత భవిష్యవాణీల మేరకు ఆకాశ విజయముల పరంపర హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకర కాలములోనే మొదలైనది. వారు 1884వ సం॥లో బరాహీనె అహ్మదియ్యహ్ రచించినప్పుడు మొత్తం దేశములో అది ప్రశంసలు అందుకున్నది, దాని ద్వారా ఇస్లాం గౌరవము, స్థాయి ప్రత్యక్షం కావడం మొదలైనది. వ్యతిరేకులు సైతం ఇట్లనిరి. వారు బరాహీనె అహ్మదియ్యహ్ ద్వారా ఇస్లాంకు గొప్ప సేవలందించారు. 1400 సం॥లలో దానికి సాటి లేదు. 1891వ సం॥లో దైవాదేశము, సువార్తవాణి ప్రకారము మసీహ్, మహ్దీ అని ప్రకటించినప్పుడు తీవ్ర వ్యతిరేకత ఎదురైనది. అప్పటి ప్రముఖ మౌల్వీలలో ఒకరైన మౌల్వీ నజీర్ హుసేన్ ఢిల్లీ, మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ, ముహమ్మద్ బషీర్ గారు చర్చలు జరిపారు. మౌల్వీలు పవిత్ర ఖుర్ఆన్, హదీస్ నుండి వారు మసీహ్ జీవించి వున్నారని నిరూపించలేక పోయారు. ఈ గొప్ప విజయము ఇప్పటికి కొనసాగుతుంది. ఇప్పుడైతే మౌల్వీలు మసీహ్ బ్రతికి ఉన్నారనే అంశమున మాట్లాడానికే జంకుతారు. ప్రస్తుతం మసీహ్ మరణము, ఖత్మె నబువ్వత్, వాగ్దాత్త మసీహ్ సత్యము లాంటి అంశముల గురించి పవిత్ర ఖుర్ఆన్, హదీసుల నుండి నిదర్శనములు ఇవ్వలేక తిట్ల పురాణంతోనే సరిపెట్టు కుంటున్నారు. పవిత్ర ఖుర్ఆన్ స్పష్టంగా ఇట్లు తెలిపెను.

**యా హసరతన్ అలల్ ఇబాది మా యాతిహిం మ్మిన్ రసూలి ఇల్లా కానూ బిహీ యస్తహ్‌జిఊన్ ం (యాసీన్:31)**

అనగా వారి వద్దకు ఏ ప్రవక్త ఎప్పుడు వచ్చినను వారు అతనిని నీచముగా చూచుచు (పరిహసించుచుందురు) (నిరాకరించు) దాసులపై విచారము.

1891వ సం॥లోనే జల్సా సాలానా (వార్షిక సభ)కు పునాది వేసి అల్లాహ్ తఆలా తెలిపిన ప్రకారం ఇట్లు ప్రకటించిరి.

"ఈ సభను సాధారణ సభల వలె భావించకండి. సత్యమును బలపర్చుటకు, ఇస్లాం కలిమా విజయము కొరకు దీనికి పునాది వేయబడెను. దీని పునాది రాయిని అల్లాహ్ తఆలా స్వహస్తముచే పెట్టెను. దీని కొరకు జాతులను సిద్ధము చేశాడు. అవి త్వరలోనే వచ్చి ఇందులో ప్రవేశించును. ఎందుకనగా ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పని. అతనికి ఏదియును అసాధ్యము కాదు."

(ఇష్తిహార్ 7 డిసంబర్ 1891)

అప్పుడు మొదటి సభలో 70 మంది పాల్గొనిరి. శత్రువులు వారిపై ఫత్వాలు జారి చేయించి ముస్లిములను వారితో కలవకుండా చేస్తూ వారి బైఅత్ చేయకుండా నిలువరించిరి. అటువంటి శత్రువులందరు ఘోరంగా విఫలమైరి. ఖాదియాన్‌లో రాకపోకలు అధికమయ్యెను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత అహ్మదియ్యహ్ ఖిలాఫత్ మొదటి సంవత్సరం మొదటి వార్షిక సభలో మూడు వేల మంది పాల్గొనిరి. అలాగే ఖిలాఫత్ కాలములో జల్సా సాలానా అలంకరణలు అన్ని విధాలా పెరుగుతూ పోయినవి. సభ ప్రేక్షకుల సంఖ్య వందలు, వేల నుండి లక్షల వరకు చేరెను. ప్రపంచములోని పాతిక దేశాల ప్రతినిధులు పాల్గొనసాగిరి. మేధావులైన అహ్మదియేతరులు, ముస్లిమేతరులు, రాజకీయ నాయకులు, మంత్రులు, ప్రభుత్వ అధికారులు ఇందులో పాల్గొనడం, ఇందుకు తమ సందేశములు పంపడంను తమకు గర్వ కారణంగా భావించసాగిరి. ప్రతి మతమును ప్రేమ, ఆప్యాయత, శాంతి కొరకు పిలుపునిచ్చేందుకు ఒక వేదిక లభించినది. ఇచట కులమతాలు, ప్రాంతాలకతీతంగా ప్రతి ఒక్కరు తమ శాంతియుతత సందేశమును అందిస్తారు. అల్‌హందులిల్లాహ్. ఇప్పుడు ఈ సభ ఎమ్.టి.ఏ. ద్వారా ప్రపంచ నలుమూలలో సైతం తిలకించ బడుతుంది. ప్రపంచములోని అనేక భాషలలో దీని ప్రత్యక్ష అనువాదము చేయబడుతుంది. 2021వ అనగా ఇదే సంవత్సరంలో జరిగిన ఇంగ్లాండ్ వార్షిక సభలో ఒక విచిత్ర దృశ్యము కనిపించెను. వివిధ దేశములలో వార్షిక సభను తిలకించేవారు పరస్పరం తమను తాము దర్శించుకోగలిగారు. దీని ద్వారా గత ధర్మమూర్తుల ఈ భవిష్యవాణి పూర్తి అయినది. **ఇన్నల్ మువిున ఫీ జమానిల్ అల్‌ఖాయిము వహువ బినల్ మష్‌రిఖి లియరా అఖాహుల్లజీ ఫిల్ మగ్రిబి వకజా అల్లజీ ఫిల్ మగ్రిబి యరా అఖాహు అల్లజీ ఫిల్ మష్‌రిఖి.** (బహారుల్ అన్వార్ షేఖ్ ముహమ్మద్ బాఖిర్ అల్‌మజ్లిసి బాబ్ 27 పుట 441) అనగా ఇమామ్ మహ్దీ కాలములో ఒక విశ్వాసి తూర్పులో వున్నను అతడు పడమరలో వున్న తన సోదరుణ్ణి చూడగలడు. ఇలాగే పడమరలో వున్న వ్యక్తి తూర్పులో వున్న తన సోదరుణ్ణి చూడగలడు.

ఇలాగే ఇట్లు కూడ చెప్పిరి. **యునాదీ మునాదిన్ మినస్సమాయి బిఇస్మిల్ మహ్దీ ఫయస్‌మవు మినల్ మష్‌రిఖి వమినల్ మగ్రిబి హత్తా లా యబ్ఖా రాఖిదున్ ఇల్లస్‌తైఖజ** (అఖ్బద్దుర్రి ఫిల్ అఖ్బారిల్ మున్తజిర్ అల్ ఫస్లుస్సాలిస్ పుట 171 ముద్రణ ఉర్దన్) అనగా మహ్దీ నామమున పిలిచేవాడు పిలుచును. అతని పిలుపు తూర్పు, పడమరలో ప్రతి వ్యక్తి వినును. తుదకు నిద్రిస్తున్న ప్రతి ఒక్కరు నిద్ర లేచును.

ఇంతేకాక ఈ సభ బైఅత్ ద్వారా మొత్తం ప్రపంచ ఆత్మలను ఐక్యత హారములో పొదుగుతున్నది. ఈ విషయము గురించి హజ్రత్ షాహ్ రఫీవుద్దీన్ గారి భవిష్యవాణి ఇట్లు గలదు. ఇమామ్ మహ్దీ కాలములో బైఅత్ చేయబడుతున్నప్పుడు **హాజా ఖలీఫతుల్లాహిల్ మహ్దియ్యి ఫస్‌మవూ లహూ వఅతీవూ** అనగా ఈ మహ్దీ ఖలీఫతుల్లాహ్. అతనిని అంగీకరించండి. అతని విధేయత వహించండి. (ఖియామత్ నామ పుట 4) వార్షిక సభ సత్యము, వాగ్దత్త మసీహ్ విజయమునకు బైఅత్ దృశ్యము ఒక అద్భుత నిదర్శనము.

కావున వార్షిక సభ సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల సత్యము, అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతిలో ఒక పునాది రాయిగా గలదు. అనంతరం 1894వ సం॥లో అల్లాహ్ తఆలా తన అనుగ్రహముతో మాత్రమే ఇమామ్ మహ్దీ గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము సూర్య చంద్ర గ్రహణ సంకేతమును ప్రత్యక్షపరచెను. తద్వారా సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు ఒక అద్వితీయ సంకేతముగా బహిర్గత పరచెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ఆకాశ సాక్ష్యముగా సూర్యుని వలె మెరుస్తూ వారి సత్యమును నిరూపించెను. కాని ప్రజలు ఈ ఆకాశ సాక్ష్యముతో ప్రయోజనము పొందనప్పుడు గత దైవ గ్రంథముల భవిష్యవాణీల ఆధారంగా ఇమామ్ మహ్దీ కాలములో మహమ్మారి (ప్లేగు వ్యాధి) వ్యాపించవలసి వుండెను. 1898వ సం॥లో హుజూర్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలాతో వార్త అందుకొని మహమ్మారి గురించి భవిష్యవాణి చేసిరి. ఈ భవిష్యవాణి గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో సైతం ప్రస్తావన గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దీని గురించి భవిష్యవాణి చేశారు. పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్నమల్ అధ్యాయపు సూక్తి 83లో ఇట్లు ప్రస్తావన గలదు.

**వ ఇజా వఖఅల్ ఖౌలు అలైహిం అఖ్‌రజనా లహుం దాఅబ్బతన్ మ్మినల్ అర్‌జి తకల్లిముహుం అన్ననాస కానూ బిఆయాతినా లా యూఖినూన్.**

(అన్నమల్:83)

అనగా వారి నాశనపు భవిష్యత్ వాణి పూర్తి అయినపుడు మేము వారి కొరకు భూమి నుండి ఒక పురుగును పుట్టిం తుము. మానవులు మా సంకేతములను విశ్వసింప నందు వలన అది వారిని కాటేయును.

హదీసులో ఇట్లు వ్రాసి వున్నది. ఇమామ్ కాలమును గుర్తించు సంకేతము ఏమనగా అప్పుడు తీవ్ర మహమ్మారి వ్యాపించును. ఏడుగురు వున్న గృహములో ఐదుగురు మరణింతురు. ఇట్లనిరి. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ కంటే ముందు రెండు రకాల మరణములు సంభవించును. అనగా ఎర్రటి మృత్యువు, తెల్లటి మృత్యువు. ఎర్రటి మృత్యువు అనగా యుద్ధములు. తెల్లటి మృత్యువు అనగా మహమ్మారి. ఇది ఎంత తీవ్రంగా ప్రబలుననగా ఏడుగురు వున్న గృహములో ఐదుగురు మరణింతురు.

**(బహారుల్ అన్వార్ పుట 156 ఇక్మాలుద్దీన్ ముద్రణ అల్‌హైదర్ అన్నజఫ్)**

కావున ఈ భవిష్యవాణీల ఆధారంగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల సువార్తవాణి దర్పణంలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో భారత దేశములో భయంకరమైన మహమ్మారి ప్రబలినది. ఇందులో లక్షలాది మంది మృత్యువువాత పడ్డారు. కాని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా ఇట్లు సమాచార మందించెను. నీ నాలుగు గోడల మధ్య వున్నవారు టీకా వేసుకోకున్నను మహమ్మారి నుండి

రక్షించబడు దురు. అనంతరం అల్లాహ్ తఆలా ప్రపంచానికి ఒక మహిమ చూపెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశములో లేదా వారి అలైహిస్సలాం అనుచరులలో ఒక్క వ్యక్తి కూడ మృతి చెందలేదు. దీనికి భిన్నంగా వారి విరోధులైన ఉలమాలు వారి అలైహిస్సలాంను అవమానపరిచేవారు అనేక మంది మహమ్మారి బారిన పడి మృతి చెందారు. హుజూర్ అలైహిస్సలాం మసీహ్, మహ్దీగా ప్రకటించుకొనిరి, వారి అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారము మహమ్మారి వ్యాపించినది, వారి అలైహిస్సలాం భవిష్యవాణి మేరకు వారి ప్రహరీలో వున్న వారందరు అల్లాహ్ తఆలా దయానుగ్రహముతో సురక్షితంగా వుండిరి. ఈ సమయంలో తండోపదంతండాలుగా ప్రజలు హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినట్లు ప్రపంచము సాక్ష్యముగా వున్నది. ఇలా మహమ్మారి కూడ వారి అలైహిస్సలాం అద్భుత ప్రగతికి ఒక సంకేతముగా నిలిచెను.

గౌ॥ శ్రోతలారా! హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శు భకరమైన హయాంలో వారు అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతి కొరకు చేసిన భవిష్యవాణీలలో ఒకటి అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ గురించి గలదు. దీనిని ప్రస్తావిస్తు హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం అల్ వసియ్యత్ పుస్తకములో ఇట్లనిరి.

"మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది, అది ప్రళయ దినము వరకు ఉంటుంది. అయితే నేను వెళ్ళనంతవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉంటుంది. ఈ దైవ వాగ్దానము **బరాహీనే అహ్మదియ్యా**లో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను, నీ అనుయాయులు గల ఈ సంఘానికి ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెల్పినాడు." (అల్ వసియ్యత్:పుట 8)

దీని ప్రకారము 1908 మే 27వ తేదీన అహ్మదియ్యాహ్ జమాఅత్‌లో ఖిలాఫత్ (ఉత్తరాధికాదిత్వము) ప్రారంభమై ఇప్పటికి 113 సంవత్సరములు గడుస్తున్నవి. అహ్మదియ్యాహ్ జమాఅత్ ఖిలాఫత్ ద్వారా ఎంత వేగంగా అభివృద్ధి చెందినదనగా ప్రపంచములో మరెక్కడ ఇందుకు ఉదాహరణ లభించదని ప్రజలు సాక్షులుగా వున్నారు.

అహ్మదియ్యత్ ఖాదియాన్ నుండి బయలు దేరి నేడు ప్రపంచ పటములోని 213 దేశములలో వ్యాపించినది. ఈ విషయమును హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వార్షిక సభ ఇంగ్లాండ్ 2019లో ప్రసంగించిన సందర్భంగా జమాఅత్ ప్రగతిని ప్రస్తావిస్తు తెలియజేశారు. 2018-2019 వరకు అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రపంచములోని 213 దేశములలో వ్యాపించినది. హుజూర్ వివరిస్తు ఇట్లు తెలిపారు. ఇప్పటి వరకు యు.ఎన్.ఓ.లో 195 దేశములు ప్రాతినిథ్యము వహిస్తున్నాయి. ఇవి కాక ఇంకా కొన్ని దేశములు వున్నాయి. కాని వాటికి యు.ఎన్.ఓ.లో ప్రాతినిథ్యము లేదు. అయినను అవి ఒక దేశముగా తమ ఉనికిని కొనసాగిస్తున్నాయి. ఇంకా హుజూర్ ఇట్లనిరి. 1984వ సం॥ నుండి ఇప్పటి వరకు 121 దేశములలో జమాఅత్ వ్యాపించినది. ఈ రకంగా 1889 వ సం॥ నుండి 1984వ సం॥ వరకు కేవలం 92 దేశములలో జమాఅత్ వ్యాపించగా ప్రస్థానము తర్వాత కేవలం 37 సం॥లలో 121 దేశములలో జమాఅత్ స్థిరంగా ఏర్పడినది. కావున హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తఆలా అందించిన విజయ భవిష్యవాణీలు సత్యమైనవని, అవి నిర్ణీత సమయములో పూర్తి అయినవని, వారి సత్యమునకు ఇవి ప్రకాశిస్తున్న సంకేతములని ఈ అఖండ విజయము స్పష్టము చేస్తున్నది.

దీనికి తోడు హుజూరె అన్వర్ తాజా అనగా 2021వ సం॥ వార్షిక సభ సందర్భమున ఒక్క సంవత్సరంలో జమాఅత్‌కు లభించిన ఆశ్చర్యకర ప్రగతి వివరములను తెలియజేశారు. అది వారి అలైహిస్సలాం సత్యము, అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ సత్యమునకు గట్టి సాక్ష్యముగా నిలిచెను. మన ఇమామ్ మహ్దీ అవతరణ గురించి, వారి విజయము గురించి మన నాయకులు, ఆదర్శమూర్తులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణీలు కూడ నిజమేనని ఈ విజయము ద్వారా తెలుస్తుంది.

హుజూర్ అఖ్దస్ కేవలం ఒక్క సంవత్సరంలోని అభివృద్ధిని ప్రస్తావిస్తు ఇట్లనిరి. ఒక్క సంవత్సరంలో 403 క్రొత్త జమాఅత్‌లు స్థాపించబడినవి. 829 చోట్ల మొదటి సారి జమాఅత్ ప్రారంభమైనది. 211 మస్జిదులు నిర్మించబడినవి. 92 దేశములలో 384 పుస్తకములు, లీఫ్ లెటస్ 39 భాషలలో ముద్రించబడినవి. 129 నూతన ప్రచార కేంద్రములు స్థాపించబడినవి. ప్రపంచములోని 102 దేశములలో జమాఅత్ వ్యాసములు ప్రచురించబడినవి. 90 దేశముల గ్రంథాలయములలో పుస్తకములు పెట్టించబడినవి. 1970 పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి. 103 దేశములలో 69 లక్షల కంటే అధిక లీఫ్‌లెట్స్ పంచి పెట్టబడినవి.

అల్‌హందులిల్లాహ్! ప్రస్తుతం ఎమ్.టి.ఏ. 8 చానళ్లు ప్రసారమగుతున్నవి. 24 గంటలు ప్రపంచములోని 17 భాషలలో ఇస్లామ్ కార్యక్రమాలు ప్రసారమగుతున్నవి. వీటి ద్వారా లక్షల మంది ప్రయోజనము పొందుతున్నారు.

27 రేడియో స్టేషన్లు నడుస్తున్నవి. పుస్తక శిబిరములను 22 లక్షల మంది సద్వినియోగం చేసుకున్నారు. హ్యూమేనిటి ఫస్ట్ ద్వారా 345 వైద్య శిబిరములు నిర్వహించబడినవి.

75 వేల కంటే అధిక వాఖిఫీన్ అనగా జీవితము సమర్పించు బాల బాలికలతో కూడిన ఆధ్యాత్మిక సైన్యము సిద్ధమగుతుంది.

సుమారు (3000) మూడు వేల వాటర్ పంప్ సెట్లు ఏర్పాటు చేయబడెను.

కేవలం 2020-21 సం॥లో 1,21,179 క్రొత్త బైఅత్‌లు అయినవి. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.

చివరలో అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతి గురించి ప్రత్యేకంగా ఖాదియాన్ దారుల్ అమాన్ అభివృద్ధి గురించి సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం గొప్ప భవిష్యవాణీలను కూడ నేను ప్రస్తావించదలచితిని. ఇది ఐదవ ఖిలాఫత్ శుభకర కాలములో ఎంతో ఉన్నత రీతిలో పూర్తి అయినది. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.

హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు భవిష్యవాణి చేసిరి.

"ఖాదియాన్ సూర్యుని వలె ప్రకాశించి, ఇదొక సత్యవంతుని స్థలమని నిరూపించు రోజు ఒకప్పుడు తప్పక వచ్చును." (దాఫివుల్ బలా-రూహానీ ఖజాయిన్ సంపుటి 18)

ఖాదియాన్ ఈ అభివృద్ధి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకర కాలము నుండి నాలుగవ ఖిలాఫత్ కాలము వరకు క్రమంగా జరిగినది. అనంతరం ఐదవ ఖిలాఫత్ పవిత్ర కాలములో గొప్ప విప్లవాత్మక అభివృద్ధి మొదలైనది.

ఖాదియాన్ ప్రచారము ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షంగా ప్రపంచ నలుమూలలో ఉర్దు, అరబి, ఆంగ్ల ప్రసారాల ద్వారా జరుగుతుంది.

ఖాదియాన్‌లో శరవేగంగా అహ్మదీ జనాభా పెరుగుతుంది.

ఖాదియాన్‌లో చాలా అందమైన భవనములు నిర్మించబడుతున్నవి. వీటిలో కేంద్ర మస్జిదుల నిర్మాణము, విశాలత, ఇతర వీధులలో మస్జిదుల నిర్మాణము, మినారతుల్ మసీహ్ అలంకరణ, దారుల్ మసీహ్ మరమ్మతు, బహెష్తి మఖ్‌బరహ్‌లో ద్వితీయ శక్తి బహిర్గతమైన ప్రాంత అలంకరణ, స్మారకం, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర సమాధి చుట్టు క్రొత్తగా నిర్మించిన ప్రహరి గోడ. దీని నిర్మాణ సందర్భమున ఖాదియాన్ జమాఅత్ సభ్యులకు కాపలా విధులు నిర్వహించే గొప్ప అనుగ్రహము లభించినది. జామిఅహ్ అహ్మదియ్యాహ్ నిర్మాణము. కార్యాలయము నిర్మాణము. నూరుద్దీన్ గ్రంథాలయ గొప్ప సముదాయం. గెస్ట్ హౌజ్‌ల నిర్మాణము. లజ్నా ఇమాఇల్లాహ్ భారత్ కార్యాలయ నిర్మాణము. నూర్ ఆసుపత్రి గొప్ప భవన నిర్మాణము. ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్. పాత పాఠశాలలో సదర్ అన్జుమన్ అహ్మదియ్యాహ్ కార్యాలయముల నిర్మాణముతో పాటు గౌరవప్రదమైన సెటింగ్ మరియు అలంకరణ.

అల్‌హందులిల్లాహ్! నేడు ఖాదియాన్ గతము కంటే అధిక రీతిలో ప్రపంచ ఆకర్షణ కేంద్రంగా నిలిచినది. ఇదంతా ఖిలాఫత్ గొప్ప అనుగ్రహము. ఖాదియాన్ హక్కులు చెల్లించుటకు, తమ తమ బాధ్యతలను నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మీలో ప్రతి ఒక్కరి బాధ్యత ఏమనగా .... తన సంపూర్ణ ప్రగతి, అభివృద్ధికి మూలము ఖిలాఫత్ తో ముడిపడు వుండుటలోనే గలదని ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. తమను తాము ఇమామ్‌తో జోడించుకొని వున్న వ్యక్తి మాత్రమే జమాఅత్‌కు ప్రయోజనము కలిగించగలడు. తమను తాము ఖిలాఫత్‌తో జోడించుకొని వుండని వ్యక్తి ప్రపంచ విద్యలు ఎన్నిటిలో ఆరితేరినను అతని స్థాయి శూన్యమే. మీ తెలివి తేటలు, ప్రణాళికలు ఖిలాఫత్ ఆధ్వర్యములో వున్నంత వరకు, తమను తాము ఇమామ్ విధేయులుగా వుంచుకొన్నంత వరకు, అతని సంజ్ఞల ప్రకారము నడుచుకొన్నంత వరకు అల్లాహ్ తఆలా సహాయ, సహాకారము మీకు అందుతుండును." **(అల్ ఫజల్ దిన పత్రిక 30 మే 2003 పుట 2, బదర్ 18-25 డిసెంబర్ 2008)** **(13 వ పేజిలో చదవగలరు)**

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర.

## (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమ కోణంలో)

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వస్సలాం గారి పావనమైన జీవితంలో వెలుగొందు ప్రత్యేకమైన అంశం హజ్రత్ ముహమ్మద్ సల్లెల్లాహు అలైహి వస్సలాం గారి స్వభావమునకు చెందిన సులక్షణాల పట్ల అత్యంత ప్రేమాభిమానలు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నైజంలో అల్లాహ్ తాలా పై గల అభిమానం తరువాత, వారి ప్రియతమ నాయకుడి అభిమానమే ఇస్లాం చరిత్రలో మరొకరు కనిపించని స్థాయిలో ఒదిగి పోయినది. అంతే గాక వారి (అ) కి వారి ప్రియతమ నాయకుడు, ప్రవక్తలందరికి అధిపతి, దేవుని ప్రేమ స్వరూపుడు. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా (స) గారి పట్ల త్యాగస్ఫూర్తిని, స్థాయిని చేరుకొనునంతగా అభిమానం కల్గియుండిరి.

మరొక విధముగా తెలుప దలచినచో ఆ మహ ప్రవక్త కోసం తన సర్వస్వంను అర్పించుటయే తన జీవిత లక్ష్యముగా భావించుకొనిరి. నిజమైన అభిమానమునకు కావలసిన అర్హతలన్నియు వారి (అ)లో గలవు. ఆ మహ ప్రవక్త అభిమానముతో వారి (అ) ప్రతి వెంట్రుక ముడిపడి యున్నది. లేదా ప్రవక్తల పట్ల అభిమానం, త్యాగ స్ఫూర్తిలో వారి(అ) పరిపూర్ణ ప్రావీణ్యత లభించినదని చెప్పుకోవచ్చును. ఇంతటి ప్రావీణ్యత నేటి వరకు ఏ ఒక్కరికీ కూడ లభించ లేదు, ఇకపై కూడ మరెవరికీ లభించదు. ఈ ప్రేమాభిమానాలు, ఆకాంక్ష వారి (అ) బాల్యం నుండి వారి అణువణువులో గలదు. వారు (అ) ఇట్లు తెలిపిరిః-

అనగాః- ఓ రసూలుల్లాహ్ః- నేను పాలు త్రాగు వయస్సు నుండి నా అణువణువులో నీ అభిమానం ఒదిగి యున్నది.

(ఆయినా కమాలాతే ఇస్లాం పుట;27)

అందువలనే యుక్త వయస్సు ఆరంభములోనే సత్య స్వప్నం ద్వారా వారికి తమ ప్రియతమ నాయకుడు, సృష్టికారకుడు హజ్రత్ ముహమ్మద్ (స) గారిని దర్శించుకునే భాగ్యము లభించినది. ఆ దర్శనభాగ్యం తరువాత నుండి వారి జీవితపు చివరి క్షణం వరకు ప్రవక్తగారి అభిమానంలో లీనమై జీవితంను గడిపిరి. (సీరతుల్ మహ్ది సంపుటి; పుట 550, రివాయత్ సంఖ్య 572) ప్రవక్త గారి ఆస్థానంలో ప్రథమ ప్రవేశంను గూర్చి అత్యంత అద్భుతముగా వర్ణించుతూ వారు (అ) ఇట్లు తెల్పిరిః-

యుక్త వయస్సు ప్రారంభ సమయంలో ఒక రాత్రి స్వప్నంను చూపాను. ఆ స్వప్నంలో నేను ఒక విలాసవంతమైన భవనంలో యున్నాను. అది చాలా పరిశుభ్రముగా, అందముగా యున్నది. ఆ భవనములో హజ్రత్ ముహమ్మద్ (స) గారిని గూర్చి చర్చించు కోసాగిరి. అచట ఉన్న జనులతో హుజుర్ గారు ఎక్కడు న్నారని నేను ప్రశ్నించితిని. వారు ఒక గది వైపు సంజ్ఞ చేసిరి. నేను ఇతరులతో కలసి ఆ గదిలోకి ప్రవేశింతిని. నేను హుజుర్ (స) గారి సన్నిదికి చేరుకోగానే హుజుర్ (స) గారు నన్ను చూసి చాలా ఆనందించిరి. వారి అంద చందాలు, వారి మృదుత్వము, వారి ప్రేమా, ఆప్యాయతలో కూడిన చూపులు నేటి వరకు నాకు గుర్తున్నవి. వాటిని నేను ఏన్నడు మర్చిపోలేను, వారి ప్రేమ నన్ను ఆకర్షించినది. వారి అందమైన రూపురేఖలు నన్ను వారి అభిమానిగా మార్చి వేసినవి.

(ఆయినా కమాలితే ఇస్లాం, 546)

శ్రోతలారా!. ఈ దర్శనంలో దైవ ప్రవక్త ముహమ్మద్-ఎ-అరబీ (స) యొక్క తేజోవంతమైన ముఖము వారి (అ) ని ఎంతగా ఆకర్షించి నదనగా వారు (అ) శాశ్వతముగా హుజుర్ గారికి అంకితమైపోయిరి. వారు (అ) తమ ప్రపంచమునే మరచి పోయిరి కాని, ఇంత వైభవోపేతమైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వెలుగును మరచి పోలేక పోయిరి. వారి (స) స్పర్శలన్నింటిని చివరికి వారి హృదయము, మేథస్సును కూడ వారి ప్రియతమ నాయకుడి ఇష్టాను సారమే మలిచివేసిరి. అంతేగాకా తమ కంటూ ప్రత్యేకతయే లేనట్లుగా మహ ప్రవక్త పట్ల విధేయతను ప్రదర్శించితిరి. తమ ప్రియతమ నాయకుడిని అనుసరించగా కలుగు శుభములను గూర్చి వారు (అ) ఇట్లు తెల్పిరిః-

“ అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రాహీం (అ), ఇస్హక్ (అ), ఇస్మాయిల్ (అ), యాఖూబ్ (అ), యూసూఫ్ (అ), మూసా (అ), మరియమ్మ కుమారుడైనా ఏసుక్రీస్తుతో సంభాషించినట్లు, సంబోధించినట్లుగానే మన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో కూడ సంభాషించినాడని, సంబోధించినాడని, మరియు వారిపై అత్యంత తేజోవంతమైన, పావనమైన వాణి అవతరించినదని, అదే విధముగా నాకు కూడ ఆ విధమైన సంభాషణ, సంబోధన భాగ్యమును కూడ కల్గింపజేసినారని, కాని నాకు ఈ భాగ్యము కేవలం హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం అనుసరణ వలనే లభించినదని నేను ప్రమాణ పూర్వకముగా తెల్పుచున్నాను. ఒక వేళ నేను హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం సమాజమునకు చెందిన వాడిని కానిచో, నా సత్కార్యములన్ని పర్వతములకు సమనాముగా యున్నా కూడా నాకు ఆ సంభాషణ, సంబోధన భాగ్యము లభించి యుండేది కాదు.

(తజల్లియాతే ఇలాహీ, రూహని ఖజాయిన్ సంపుటి 20, పుట 411-412)

మేము సర్వమునంతయు వారి నుండే పొందితిమి. ఇందుకు నీవే సాక్ష్యం దేవుడా!

ఆ సత్యమును ప్రదర్శించినది కేవలం ఈ దర్శన భాగ్యము మాత్రమే.

మరల ఇట్లనిరిః-

“నేను ఏ ఉపాధ్యాయుని నామమును ఎరుగను - ఎందుకనగా నేను కేవలం ముహమ్మద్ ముస్తఫా (స) గారి పాఠశాలలోనే విధ్యను అభ్యసించాను.”

అదే విధముగా తమ ప్రియతమ నాయకుడి వైభవమును కీర్తించుతూ వారు (అ) ఎంతో ఘనముగా ఇట్లు తెల్పిరిః-

నా తల, ముహమ్మద్ (స) గారి కాలి దూళికై అర్పితమైనది.

నా హృదయము ఎల్లప్పుడు ముహమ్మద్ (స)కే అంకితమై యుండును.

ప్రవక్త (స) తల నీలాల సాక్షిగా చెబుతున్నా, నేను ముహమ్మద్ (స) యొక్క తేజోవంతమైన ముఖంపై అర్పితుడనైనాను. ఈ మార్గంలో నన్ను హతమార్చినా, కాల్చి వేసినా కూడ నేను వారి ఆస్థానం నుండి వెనుదిరగను.

మొత్తానికి హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో వారు (అ) పూర్తిగా లీనమైయారు. ప్రపంచము నా గూర్చి ఏమి అనుకుంటుంది?. నా గూర్చి ప్రజలుఏ విధముగా సంభాషించు కుంటున్నారనే చింతన కూడ వారికి ఏమాత్రం ఉండేది కాదు. కేవలం వారికి, వారి నాయకుని పట్ల స్వచ్ఛమైన ప్రేమ ధ్యాస మాత్రమే ఉండేది.

దేవుని తరువాత ఒకవేళ నేను ఎవరినైన ఆరాదిస్తున్నచో అది కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంగారినే.

అలా చేయడం ఒకవేళ అవిశ్వాసమైనచో ప్రపంచములో నాకన్న పెద్ద అవిశ్వాసుడు మరెవ్వరు లేరని నేను తెలుపుచున్నాను.

దేవునిపై గల ప్రేమ తరువాత నేను హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో లీనమైనాను. ఒక వేళ ఎవరి దృష్టిలోనైన ఈ విషయం అవిశ్వాసమైనచో దేవుని పై ప్రమాణం చేసి తెలుపుచున్నాను, ప్రపంచములో అందరికన్న పెద్ద అవిశ్వాసున్ని నేనే.

వాస్తవమేమనగా ప్రేమాభిమానాలు గల ప్రపంచంలో ఇది చాలా అరుదైన పంక్తి.

**అభిమానాలు, త్యాగములు, స్ఫూర్తిల, ఆధారముః-**

ప్రియ శ్రోతాలారా! ప్రేమ, కస్తూరి సువాసన ఆ రెండు ఎంత దాచినా దాగవు. అన్ని చోట్ల వాటిని గూర్చి చర్చలు జరుగుతూనే ఉంటాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హృదయములో తమ నాయకుడు హజ్రత్ ముమమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం కోసం తమ ప్రాణాలను కూడ త్యాగం చేయుటకు సిద్ధపడునంత అభిమానం యుండెను. ఇందుకు ప్రపంచమే ఒక సాక్ష్యం. దైవదూతలు కూడ ఇందుకు సాక్ష్యమిచ్చిరి. తమ కుటుంబ సభ్యులు బందుమిత్రులు, ఇతరులందరు కూడ ఈ విషయన్ని అంగీకరించిరి. ఇదే ఆ ప్రేమాభిమానానికి చెరగని గుర్తింపు. అందువలనే అల్లాహ్! తాలా వారికి ఈ కాలపు మార్గదర్శకత్వపు బాధ్యతలను అప్పగించెను. అందుకే వారు ఇలా తెల్పిరిః-

“ఒక సారి నాపై దైవ వాణి అవతరించినది. దాని అర్థం ఏమిటనగా దైవదూతలు అన్వేషణలో ఉన్నారు. అనగా ధార్మిక పునరుద్దరణ కోసం దైవాదేశముతో ఉత్తేజంలో ఉన్నారు. కాని ఆ కార్య నిర్వహణ కోసం సరైన వ్యక్తిని పొందలేక పోతున్నారు. అందుకే వారు అన్వేషించ సాగిరి. ఆ అన్వేషణలోనే నేను ఒక స్వప్నములో ఈ విధముగా చూసాను, కొందరు ఒక శ్రద్ధాలుడి కోసం అన్వేషించ సాగిరి. వారిలో ఒక వ్యక్తి నా ముందుకు వచ్చి నా వైపు సంజ్ఞ చేయుచు “హజ రజులున్ యుహిబ్బు రసూలుల్లాహ్” అనగా ఈ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితమైన అభిమానమును కల్గియున్నాడని తెల్పెను. ఈ పదము యొక్క భావం ఏమనగా ఈ కార్యనిర్వహణ కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమను కల్గియుండుట అనివార్యము. కావున ఆ అర్హత ఈ వ్యక్తిలో గలదు. (బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహని ఖజాయిన్;598)

ఇతరుల సాక్ష్యం కోసం బాబు ముహమ్మద్ ఉస్మాన్ లక్నవి గారి ప్రసంగాన్ని ప్రవేశ పెట్టుచున్నాను. వారు 1918 సం॥లో ఖాదియాన్ వచ్చి ఒక హైందవ వ్యక్తి లాలా బడామల్, లేదా బహుశా లాలా మలామల్‌ను కలిసిరి, వీరి ఇరువురి పేర్లు

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రచనలలో మనకు అనేక మార్లు మనకు తారస పడుతుంటాయి. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను బాల్యం నుండి చూసినారు కావున వారి వ్యవహారశైలి ఎలా యుండెను? అని ప్రశ్నించిరి. అందుకు వారు సమాధానముగా,

"నేటి వరకు తమ ప్రవక్త పట్ల ఇంత అభిమానం కల్గియున్నా ఏ ముస్లిం వ్యక్తిని నేను చూడలేదు" (సీరతుల్ మహ్ది భాగం 3, పుట 19)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మొదటి భార్య సంతానము వలన కల్గిన కుమారులలో ప్రథమ కుమారుడు, ఖాన్ బహదుర్ అనే బిరుదును పొందిన శ్రీ॥శ్రీ॥ మిర్జా సుల్తాన్ అహమ్మద్ గారు. డిప్టి కమిషనర్ అధికారం నుండి పదవి విరమణ పొంది, ప్రపంచములో తన కంటూ గొప్ప ప్రాముఖ్యతను సాధించుకొనిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారి జీవితంలో వారిపై విశ్వాసం తీసుకు రాకున్నను, రెండవ ఖలీఫా గారి కాలంలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

హజ్రత్ బషీర్ అహ్మద్ యం.ఏ (ర) గారు ఇట్లు తెల్పిరిః- వారు అహ్మదీయేతరులుగా ఉన్న రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సులక్షణాలను, వారి అలవాట్లను గూర్చి తెలుసుకోవలనే కుతూహలం నాలో కల్గినందున, నేను వారిని ప్రశ్నించగా, అందుకువారు ఇలా సమాధానం ఇచ్చిరిః-

"నేను ప్రత్యేకించి నాన గారిలో (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారిలో) చూసిన విషయము ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాటను కూడ సహించే వారు కాదు. ఒక వేళ ఎవరైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాట మాట్లాడినను వారి (అ) ముఖం ఎరుపు రంగుగా మారేది. కోపం వలన కన్నులు బెదిరింపుగా చూసేవి. వెంటనే అక్కడి నుండి వారు వేళ్లిపోయో వారు.(మరల ఇట్లనిరి) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని, నాన్న గారు చాలా అభిమానించేవారు, ఇలాంటి ప్రేమను నేను మరోకరిలో చూడలేదు. ఇలా మిర్జా సల్తాన్ అహ్మద్ గారు ఈ మాటనే పదేపదే ఉచ్ఛరించేవారు"

(సీరాత్-ఎ- తయ్యిబా పుట 34, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు.)

అదే విధముగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు స్వయముగా ఇలా తెల్పిరిః- "నేను ఒకరోజు తప్పకుండా మరణించ వలసినదే, ఆ ఆకాశ చక్రవర్తిపై మనస్పూర్తిగా ప్రమాణం చేస్తు తెల్పునది ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గూర్చి చర్చించు నప్పుడు, వారి (స) నామమును ఉచ్చరించు వేళలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కన్నుల వెంట నీరు దారలుగా కారక పోవడంను, నేను ఏన్నడు చూడలేదు. వారి (అ) హృదయము, మేథస్సు శరీరమంతయు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో మునిగి పొయినది."

శ్రోతలారా! హజ్రత్ మౌలాన గులాం రసూల్ రాజీకి గారు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల మిర్జాగులాం అహ్మద్ గారికి గల ప్రేమాభిమానలను వీక్షించే అహ్మదీయ్యత్‌ను స్వీకరించిరి. వారికి హజ్రత్ మౌల్వీ ఇమామోద్దిన్ (ర) గారి సన్నిధిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ సలల్లాహు (అ) రచనలలో ఒకటైన ఆయినా కమాలాతే ఇస్లాం, మరియు ఆ రచనలలో గల కొన్ని పద్యాల పుటలు లభించగా వాటిని చూసి వారు ఇట్లు తెల్పిరిః-

"నేను పద్యాల పుటలు చదవడం ప్రారంభించగానే అందులో ఈ పద్యమును వచ్చినది."

ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం ఉనికిలో అద్భుత తేజస్సు గలదు.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికియే అద్భుత వజ్రవైఢూర్యం.

నేను ఈ పద్యమును ప్రారంభము నుండి చివరి వరకు శ్రద్ధతో చదివాను. ఫలితముగా నాలో ఏర్పడిన భావతత్వం వలన నా కన్నుల వెంట నాకు తెలియకుండానే కన్నీటి దారులు ప్రవహించసాగెను. నేను చివరి పంక్తికి,

"వాస్తవానికి మహత్యములు నేడు బహిర్గతము కాకున్నను -ముహమ్మద్ (స) శిష్యుడి ద్వారా అవి నేడు బహిర్గతమగును."

వరకు చేరుకోగానే ఇంతటి అద్భుత మహత్యమును ప్రదర్శించు ఆ మహా పురుషుని సాన్నిహిత్యం లభించినచో ఎంత భాగుండునో అని హృదయములో ఆ కాంక్ష మెదలయ్యెను. ఆ తరువాత నేను ఆ పద్యమును పూర్తిగా చదివి ఆ పుటను త్రిప్పి చూడగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి మరో పద్యపు లేఖనమును పొందినాను.

నలువైపుల నా దృష్టిని కేంద్రీకరించి చూసాను.- హజ్రత్ ముహమ్మద్ (స) వంటి ధర్మమును, నేను ఎక్కడ చూడలేదు.

ఈ పద్యమును కూడ చదువుచూ,

"అవిశ్వాసుడు, మొసగాడు, కపటుడు, అని నాకు నామకరణం చేసారు. సమాజ చింతనలో ఎన్నో పేర్లు పెట్టబడ్డాయి నాకు."

నేను ఈ పంక్తి వరకు చేరుకోగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము అవిశ్వాసుడు మొసగాడు, కపటుడు అని పిలుచూ వారిపై నా హృదయములో చాల కోపం కల్గినది. మౌల్వీ ఇమామోద్దిన్ (ర) గృహము నుండి బయటికి వచ్చినచో ఆ మహాపురుషున్ని గూర్చి తెలుసుకోవలనే తపన నాలో కల్గుచుండెను. అందుకే వారి రాక కోసం ఎదురు చూస్తున్నాను. మౌల్వీ గారు ప్రాంగణంలోకి రాగానే ఈ పద్యాలు ఏ మహా పురుషునివి. వారు ఏ యుగానికి చెందినవారని నేను ప్రశ్నించగా, మౌల్వీ గారు (ర) ఈ వ్యక్తి పేరు మౌల్వీ గులాం అహ్మద్. వారు తానే మసీహ్ మరియు మహ్ది నని కూడ వాగ్దనం చేసినారని, గుర్దాస్‌పూర్ జిల్లా ఖాదియాన్ గ్రామములో నేటికి యున్నారని సమాధానం ఇచ్చిరి. ఆ సమాధానం వినినా వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)గారి కోసం నా నోటి నుండి వచ్చిన మొదటి పదం,"

"ప్రపంచ మొత్తములో వీరిని మించిన ముహమ్మద్ ప్రవక్త అభిమాని మరొకరు లేరు కావచ్చును." (హయాతె ఖుదూసి పుట 16-18)

ప్రియ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అనుచర వర్గంలో ఒకరు ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు ఉండేవారు, వారు ఉన్నత చదువులు చదువక పోయినను, సమయస్పూర్తితో సమాధానం ఇచ్చే వారి లక్షణం వలన వారిని ఆచార్యులని పిలుచుకొనే వారు. వారు చాలా స్వచ్ఛత గలవారు. కాని క్రోపము, ఉద్రేకముల సమయంలో అప్పుడప్పుడు వారు తమ సమతూల్యతను పోగొట్టుకునే వారు. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సమావేశ మందిరంలో ఒక అనుచరుడు ఫలాన చోట, ఫలాన వ్యతిరేకుడు హుజూర్ గారిని ఉద్దేశించి చాలా చులకనగా మాట్లడినాడు, దూషించినాడని, తెల్పగా ఈ ఆచార్యుల వారు చాలా ఉద్రేకమునకు లోనై, ఒకవేళ అక్కడ నేను ఉన్నచో అతని తలను పగల కొట్టె వాడినని సమాధానం ఇచ్చిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అలా చేయకుడదని, మనము సహనం, ఓర్పు రెండింటినీ ప్రదర్శించాలని వారికి నచ్చజెప్పిరి. అందుకు ఆ ఆచార్యుల వారు కోపంలో ఉన్నందున ఆవేశంతో ఇలా అనిరి. వా! మీ నాయకున్ని (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను) ఎవరైన ఏమైన అన్నచో వెంటనే వారిని ముబాహిల కోసం ఆహ్వానించి, వారిని నరకమునకు పంపుతారు. కాని మేము మాత్రం మా గురువుని ఎవరైన, ఏమైన అన్నచో సహనం వహించలా?.

శ్రోతలారా! ఆచార్యుల వారు ఇక్కడ దురుసుగా వ్యవహరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను మించి సహనం పాటించిన వారు ఈ ప్రపంచములో ఎవరున్నారు?, ఎక్కడున్నారు?, అయినా కూడ ఈ చిన్న వాక్యము ద్వారా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి గల అభిమానం బహిర్గతమవుతుంది. ఇందుకు ఉదా॥ ఈ ప్రపంచములో మరెక్కడా మనకు లభించదు.

శ్రోతలారా! హజ్రత్‌ముహమ్మద్ (స) గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎంతో పౌరుషం ఉండేది. చూపరులకు పదునైన ఖడ్గంలా కనిపించేది. ఈ క్రమంలో ఒక వాక్యము వినిపించెదను. ఇది ఒక ముస్లిమేతర ధార్మిక నాయకుడిని వాక్యం. అతడు ఆ కాలంలో ఎంతో, ధైర్యంగా హజ్రత్ ముహమ్మద్ (స) కు వ్యతిరేకముగా దూషణలు చేసేవారు. అతని నాలుక వారి (స) కు వ్యతిరేకముగా కత్తెర వలె పని చేసేది. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రైలు కోసం ఎదురు చూస్తూ స్టేషన్‌లో కూర్చుండిరి. ఆ వ్యక్తి వారి వద్దకు వచ్చి వారి (అ) కి సలాము చేసెను. అతని సలాంకు హుజూర్ (అ) ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తమ దృష్టిని మరొక వైపు త్రిప్పుకొనిరి. అతడు రెండవసారి రెండవ వైపుకు తిరిగి సలాం చేసెను. అయినా కూడ హుజూర్ (అ)గారు మౌనం పాటించిరి. అందుకు ఆ ముస్లిమేతర ధార్మిక పండితుడు నిశబ్దంగా వెనుదిరిగి వెళ్ళి పోయెను. అక్కడ వున్న అనుచరులలో ఒకరు బహుశా హుజూర్ గారు అతని సలామును వినలేదు కావచ్చునని భావించి, హుజూర్ సన్నిధికి వెళ్ళి, హుజూర్ ఫలాన వ్యక్తి మీకు సలాములు తెల్పినాడు అని విన్నవించెను. ఆ అనుచరుడి నోటి వెంట ఆ పదాలు వినగానే

"మన ప్రవక్తను దూషించుచూ, నాకు సలాములు తెల్పుచున్నాడా,"

అని హుజూర్ (అ) ఆవేశంతో సమాధానం ఇచ్చిరి.

గౌరవనీయులైన శ్రోతలారా! హుజూర్ గారికి ఎంతో మంది హిందువులు, సిక్కులు, మొ॥ వారు మిత్రులు గలరు. వారందరితో ఎంతో అన్యోన్యతతో మెలిగే వారు. కాని ఒకసారి పౌరుషం చూపవలసిన సమయం వచ్చినప్పుడు వారు తప్పకుండా పౌరుషంను ప్రదర్శించేవారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) గారు, హుజూర్ గారికి ప్రవక్త (స) పట్ల గల పౌరుషంను గూర్చి వివరించుచూ ఒక వాక్యమును ఇలా వినిపించిరి.

"రెండవ ఖలీఫా గారు మాకు ఇలా వినిపించే వారు. డిసెంబర్ 1907వ సం॥లో ఆర్యులు వచూవలి లాహోర్‌లో జల్సా ఏర్పాటు చేసారు. ఆ జల్సాకు ఇతర

ధర్మాల వారిని ఆహ్వానించిరి. వారి ఆహ్వానాన్ని స్వీకరించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక ఉపన్యాసంను వ్రాసి, హజ్రత్ మౌల్వీ హకీం నూరోద్దీన్ (ర) గారి పర్యవేక్షణలో కొంతమంది జమాఅత్ సభ్యులను ఆ జల్సాలో పాల్గొనుటకు పంపిరి. కాని ఆర్యులు నిబంధనలను ఉల్లంఘిస్తూ వారి ఉపన్యాసములో హజ్రత్ ముహమ్మద్ (స) ని దూషించు పదములను చాలా కఠినముగా ఉపయోగించిరి. ఆ కార్యక్రమము గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు సమాచారం అందగానే వారు (అ) మన జమాఅత్ సభ్యులు ఆ సమావేశం నుండి ఎందుకు లేచి బయటకు రాలేదని వారిపై ఆక్రోషంను ప్రదర్శించిరి. అంతే గాకా హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించు సమావేశంలో ఒక ముస్లిం వ్యక్తి కూర్చొని ఉండడం అత్యంత అల్పమైన విశ్వాసి లక్షణమన్ని కూడ తెల్పిరి. ఆ సందర్భములో వారి (అ) ముఖము ఎర్రగా మారినది. అంతేగాకా మన సభ్యులు ధార్మిక పౌరుషంను ప్రదర్శించలేదని, ఆర్యులు దూషించడం ప్రారంభించిన వెంటనే అక్కడి నుండి రావలసినదని వారు (అ) చాలా కోపగ్రస్థులైరి."

(సీరతుల్ మహ్ది, భాగము1, ఉల్లేఖనం సంఖ్య 196)

ప్రియ శ్రోతలారా! ఆ సమావేశంలో ఆర్యులు ఇస్లాం ధర్మముపై, ఇస్లాం ధర్మస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవితంపై చేసిన ఆరోపణలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ రచనలో ఒకటైనా చష్మామారుఫత్ పుస్తకంలో కూలంకుశంగా సమాధానాలను వ్రాసిరి. అదే విధముగా హజ్రత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుగ్రహం మరియు ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని విజ్ఞాన, వివేక ఆధారాలతోనే గాకా, తమ ఉనికిని కూడ అందుకు ఆధారముగా చూపిరి.

ఇస్లాం ధర్మము సజీవ మైనదని, తెల్పుచు వారు (అ) ఇతర ధర్మాల వారిని పోటికి ఆహ్వానించుచూ ఇట్లు తెల్పిరి.:-

ఈ భూమిపై ఇస్లాం ధర్మము ఎంత పవిత్రమైనదనగా, దాని సత్యతను నిరూపించుటకు ఒకవేళ అవిశ్వాసులందరు ఒకవైపు ఉండి, మరోవైపు నేను ఒక్కడినే ఉంటూ, మా దైవ ఆస్థానంలో ఏదేని అద్భుతంను ప్రదర్శించమని ప్రార్థించినచో అతడు తప్పకుండా నా ప్రార్థనను ఆలకించి నాకు సహాయమును అందించునని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. కాని గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ఆ సహాయం నేను వారందరి కన్నా ఉత్తముడైనందునే కాకుండా కేవలం నేను మనస్ఫూర్తిగా హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వాసించిన కారణం చేతనే లభించును." (చష్మా-ఎ-మాఆరుఫత్-పుట 324)

అదే విధముగా 1893 వ సం॥ లో అమృతసర్ పట్టణ సమీపంలో గల జండియాల అనే ప్రాంతంలో క్రైస్తవులతో (జంగే ముఖద్దస్) పవిత్ర యుద్ధం నామముతో చర్చా సమావేశం నిర్వహించబడినది. డాక్టర్ మార్టన్ క్లర్క్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు వారి (అ) అనుచరులను తేనేటి విందుకు ఆహ్వానించగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కేవలం అతడు హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించి నందున మరియు వారి (స) ని అసత్యపు ప్రవక్తగా (నవూజ్ బిల్లాహ్) భావించినందున ఆ తేనేటి విందును నిరాకరించిరి. ఆ ఆహ్వానంను వారు (అ) ఇష్టపడకుండిరి. అంతే గాక వారి తప్పుడు సిద్ధాంతాలను ఖండించే విషయములో కాకుండా మరే సందర్భములో కూడ వారితో కూర్చోవడానికి మన మనస్సు అంగికరించ కూడదని తెల్పిరి.

(సీరత్ మసీహ్ మౌవూద్ (అ) సేకరణ యాకుబ్ అలీ ఇర్ఫాని గారు 272)

ప్రవక్త పట్ల గల పౌరుషమునకు చెందిన మరోక సంఘటనను వినుము.:-

వారి (అ) పినతల్లి (మిర్జా గులాం హైదర్ గారి భార్య) గారి నోటి నుండి ప్రవక్త సల్లల్లాహ్ (అ) ను గౌరవించుటలో చిన్న తప్పిదము జరిగినది. అందుకు వారికి తమ పినతల్లి పట్ల గల గౌరవ మర్యాదలు, ప్రేమ పూర్వక భావాలు ఉన్నా కూడ, వారి (అ) కి ఆ సంభాషణ వలన చాలా బాధ కల్గినది, ఫలితముగా వారు భుజించుచున్న భోజనంను వీడి వారి ఇంటి నుండి బయటకు వచ్చిరి. ఆ తరువాత వారి ఇంటికి వెళ్ళడమే మానివేసిరి. (సీరత్ మసీహ్ మౌవూద్, సంపుటి 2, పుట 270)

అల్లాహ్! అల్లాహ్! తమ ప్రియతమ గురువు కోసం ఎంతటి పౌరుషం, ఎంతటి ఉన్నత్తమైన ఆదర్శమును, సులక్షణాలను ప్రదర్శించుటకు ధైర్యం చూపిరి.

గౌరవనీయులైన శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరించిన కాలంలో ఇస్లాం ధర్మము ఇతర ధార్మికులతో ఎంతో అవమానము, ఎన్నో ఆరోపణలను ఎదుర్కొను చుండెను. ప్రత్యేకించి క్రైస్తవ ఫాద్రిలు హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవనంపై హృదయ విషాదకర మాటలతో దాడులు చేయసాగిరి. వారి అవమానాలతో, వారి హేళనలతో, వారి దుష్పదాలతో విసుగు, కలత చెందిన వారు (అ) ఇట్లు హెచ్చరించిరి.

"ఆ వ్యతిరేకులు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితం, వారి సులక్షణాలపై చేసే హేళన, దుస్సంభాషణలు నా హృదయాన్ని గాయపర్చినాయి. దేవుని పై ప్రమాణం చేసి చెబుతున్నాను. నా సంతానమంతయు మరియు వారి సంతానము, వారి సంతానపు సంతానము, నా మిత్రులు, నా సహాయకులు, నా సన్నిహితులు నా కన్నుల ముందు హతమార్చబడినను లేదా నా చేతులు, కాళ్ళు నరికి వేసినను, నా ఆకాంక్షలన్ని నానుండి దూరం చేసినను నాకు ఎలాంటి బాధ కలుగదు కాని, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అపవిత్ర దాడులు చేసినచో వాటి కన్న అధికముగా బాధ కల్గును. "(అనువాదము: అరబీ ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి5, పుట 15)

ప్రియమైన శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రియతమ నాయకుడి అనుసరణలో ఎంతగా లీనమైనారో మనకు ఈ విషయము ద్వారా తెలియును. వారి(అ) జీవితంలోని ప్రతి అడుగులో, ప్రతి కదలికలో వారి(అ) గురువు గారి అనుసరణకు చెందిన ఆనవాళ్ళు మనకు అధికముగా లభించును. ఈ అంశంలో నేను ముందుగా హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారి ఒక ప్రమాణ పూర్వక అంశంను మీకు వినిపించెదను. వారు ఇట్లు తెల్పిరి:

"నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా.........హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి హజ్రత్ ఆయిషా (ర) " కానా ఖుల్ఖుహు ఖుర్ఆన్" అని సత్యమును పలికినట్లు, నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి "కానా ఖుల్ఖుహు హుబ్బు ముహమ్మదిన్ వ ఇత్తిబాయిహి అలైహిస్సలాం అని నిశ్చయముగా తెలుపెదను" (సీరతుల్ మహ్ది, ఉల్లేఖన సంఖ్య 975)

అనగా ఏ విధముగానైతే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సులక్షణాలు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణముగా యుండెనో, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సులక్షణాలు కూడ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమకు మరియు అనుసరణకు, సంపూర్ణ విధేయతకు అనుకూలముగా యున్నవి.

ఒక వాజ్యము విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని రోజులు గుర్దాస్‌పూర్‌లో బస చేసిరి. వేసవి కాలం అయినందున రాత్రి వేళలో కూడ వేడి ప్రభావం అధికముగా యుండెను. హుజూర్ (అ) గారు రాత్రి వేళలో విశ్రాంతితో నిద్రించుటకు అనుచరులు హుజూర్ (అ) గారి కోసం భవనంపై మంచమును వేసి యుంచిరి. కాని ఆ భవనమునకు చుట్టు రక్షణ గోడలు లేనందున హుజూర్ గారు అచట నిద్రించుటకు సముఖత చూపలేదు. పైగా రక్షణ గోడలు లేని భవనంపై నిద్రించకూడదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు మీకు తెలియదా? అని తమ అనుచరులను కూడ మందలించి, ఆ రాత్రి క్రింది గదిలోనే నిద్రించిరి. (సీరతే తయ్యాబా, పుట 109)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక రోజు తమ గదిలో నిద్రించుచుండిరి. ఆ రోజే ఇతర ప్రాంతాల నుండి వచ్చిన అతిథులు కూడ వారి (అ)తో అదే గదిలో నిద్రించుచుండిరి. రాత్రి వేళలో ఎవరో ఒకరు వచ్చి హుజూర్ (అ) గారి కోసం తలుపు తట్టగా, అచట నిద్రించుచున్న అతిథులలో ఒకరు మేల్కొని తలుపులు తెరుచుటకు లేచుచుండెను. వారిని చూసి హుజూర్ (అ) గారు " ఆగండి. మీరు అతిథులు, అతిథులను గౌరవించాలని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఉపదేశించిరి," అని తెలుపుచూ వారే స్వయముగా వెళ్ళి తలుపులు తెరిచిరి. (సీరతే తయ్యాబా, పుట 110)

గౌరవ నీయులైనా శ్రోతలారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడికను ఆదర్శముగా తీసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితమును గడిపిరి. అంతేగాకా తమ అనుచర వర్గమును కూడ వారి (స) అడుగుజాడలోనే నడువలెనని ఆదేశించిరి. ప్రత్యేకించి పురుషుల నుద్దేశించి వారు (అ) ఇలా హితోపదేశం చేసిరి.

"పురుషులు తమ స్త్రీలకు గృహ పనులలో సహాయమును అందించవలెను. ఇది కూడ ఒక సత్కార్యమె. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ తమ స్త్రీలకు ఇంటి పనులలో సహాయము అందించేవారు. " ( సీరతుల్ మహ్ది, సంపుటి5, పుట318)

వారి అనుచరులలో ఒకరు మిర్జా దీన్ ముహమ్మద్ గారు ఇలా తెల్పిరి: హుజూర్ (అ) గారు నన్ను ఫజర్ నమాజ్ కోసం మేల్కొల్పుటకై తమ చేతి వ్రేళ్లను నీటిలో ముంచి ఆ నీటి బిందువులను నా ముఖంపై చల్లేవారు. ఒకరోజు నేను హుజూర్ మీరు నన్ను పిలిచినచో నేను మేల్కొంటాను కదా? అని విన్నవించగా,

" మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ విధానాన్నే అనుసరించేవారు"

అని ఆ సత్య దాసుడు సమాధానం ఇచ్చిరి.

(సీరతుల్ మహ్ది సంపుటి3, పుట 20)

శ్రోతలారా! ఈ సంఘటనలన్నియు ప్రజల మధ్యనే జరిగినవి కాని, మానవుని అసలైన రూపం అతని ఏకంత సమయంలో బహిర్గత మవుతుందని కొందరు భావిస్తుంటారు. ఏకంతములో ఎలాంటి నాటకములు ప్రదర్శించలేరు, ఈ వాస్తవాన్ని తెల్పుచూ హ॥జ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇలా తెల్పిరి. "హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు హ॥జ్రత్ ముహమ్మద్ (స) తో ఉన్న ప్రేమ కేవలం వ్రాత పూర్వకమైనది, ప్రదర్శించుట వరకే పరిమితమైన ప్రేమ కాదు, వారి (అ) సంభాషణలు, ఆచరణ, కదలికలు, నిశ్చల స్థితిలోను ఆ ప్రేమ సజీవమైనదిగా, బలమైనదిగా, మనకు దర్శనమిచ్చును. ఒకసారి వారు ఏకంతములో ఉన్న సమయంలో హ॥జ్రత్ ముహమ్మద్ (స) ఆస్థానంలో హస్సాన్ బిన్ సాబిత్ (ర) గారి పద్య పంక్తిని పదే పదే పఠిస్తుండిరి. అంతేగాక వెను వెంటనే వారి కన్నులలో నుండి కన్నీరు దారలు కారుచుండెను,"

(తారీకే అహ్మదియ్యత్ సంపుటి2, పుట 577-578)

ప్రియ శ్రోతలారా! ఇచట ఒక నిమిషం నిలబడి ఆలోచించండి. ఒకరి మిత్రుడు లేదా బంధువు మరణించినచో ఆ బాధను సమయం అనే ఔషదం నెమ్మది నెమ్మదిగా మాయం చేస్తుంది. కాని ఈ అభిమానిని ఒక్కసారి చూడండి, తమ ప్రియుడు పరమపదించి 1300సం॥ లైనను, వారి మరణపు స్మరణ గుర్తుకు రాగానే ఆ ఉద్వేకములో ఒక తూఫాన్ అల వచ్చినట్లు వారిలో ఉద్వేగం నిండుతుంది. అంతేగాక ఒక అనుచరుడు 1400సం॥ పూర్వం వ్రాసిన ఒక పంక్తిని నేటికి పఠించుచూ ఈ పంక్తి నా నోటి నుండి వచ్చినచో ఎంత బాగుండునో! అని ఆవెదనతో రోదించడం జరుగుతుంది. వాస్తవము ఏమనగా, హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం కోసం మరణించుటకు కూడ వెనుకడాని తత్వం వారిది.

శ్రోతలారా! ప్రేమాభిమానపు అర్ధమును పదాలలోకి తీసుకరాలేము, వర్ణించలేము. ఇది ఎంత సున్నితమైన అంశమనగా, దానిని అర్థం చేయించలేము, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి.

నా ఈ విరహ వేదనను, విరహ వేదనను అనుభవించు వారె అర్థం చేసుకొందురు. నా ప్రపంచమును వారు తెలుసుకొందురు. ప్రేమను ఎవరు అంచన వేయలేరు.

హుజూర్ (అ)గారికి హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పై గల అభిమానమును, ప్రేమను ఎవరు అంచన వెయలేరు, హ॥జ్రత్ మున్షి జఫర్ అహ్మద్ సాభ్ కపుర్తల గారి ప్రత్యక్ష సాక్ష్మేమనగా, ఒకసారి అనుకోకుండా హుజూర్ (అ) గారికి విపరీతమైన తలనొప్పి వచ్చెను ఫలితముగా వారి చేతులు, కాళ్ళు మంచువలే చల్లగా మారిపోయెను, నేను తలపై చేయి వేసీ చూడగా వారి నరాలు బలహీనతగా కనిపించెను, అప్పుడు హుజూర్ గారు ఈ విధముగా తెల్పిరి. ఇస్లాం పై చేయబడిన ఆరోపణలలో నీకు గుర్తున్నా ఏదైన ఆరోపణను తెలుపుము. ఆ ఆరోపణనకు సమాధానం వ్రాసినచో నాలో ఉచ్ఛాహం పెరుగును, ఆ ఉత్సాహం వలన నా శారీరం సాధారణ స్థాయికి చేరుకొనునని వారు (అ) తెల్పిరి. అందుకు నేను హుజూర్ నాకు ఈ సమయంలో ఏ ఆరోపణ కూడ గుర్తుకు రావటం లేదని సమాధానం ఇచ్చాను. ఆ తదుపరి వారి (అ) ఒకవేళ నీకు హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పొగుడ్తూ వ్రాసిన పద్యాలలో ఏదైన పద్యము గుర్తున్నచో చదివి వినిపించమని అడిగిరి. అందుకు నేను బరాహీనే అహ్మదియ్యలో గల " ఏ ఖుదా, ఏ చారయే ఆజర్మా" పద్యమును మదుర స్వరంతో చదివి వినిపించగా, వారు (అ) పడుకొని ఆ పద్యమును ఆలకించ సాగిరి. కొంత సమయంలోనే వారి (అ) శరీరంలో ఉష్ణోగ్రత హెచ్చించడం ప్రారంభమయ్యెను. ఇంతలోనే నాకు ఒక ఆరోపణ గుర్తుకొచ్చినది. నేను ఆ ఆరోపణను వినిపించగానే హుజూర్ (అ) ఉద్రేకముతో లేచి కూర్చొనిరి. ఉపన్యాస రూపంలో వారు (అ) ఆ ఆరోపణలను ఖండిస్తూ సమాధానం నిచ్చిరి. ఆ ఉపన్యాసం వినుటకు అనేకులు వారి వద్దకు చేరిరి. ఇలా హుజూర్ (అ) గారి తల నొప్పి మాయమయేను. ( అన్ హాబే అహ్మద్, సంపుటి 4, పుట 95-96)

అదే విధముగా మిర్జా బషీర్ అహ్మద్ (ర) ఇట్లు తెల్పిరి:

" ఒకసారి మోహ॥ర్రము మాసములో హుజూర్ (అ) గారు తమ తోటలో మంచంపై విశ్రాంతి తీసుకొనుచూ, మా సోదరి ముబారకా బేగం, మా సోదరుడు కీ॥శే॥ ముబారక్ అహ్మద్ వారివురు మా అందరిలో చిన్నవారైనందున మోహ॥ర్రము కథను వినిపించెదను రండి అని, హుజూర్ (అ) గారు వారిద్దరిని తమ వద్దకు పిలుచుకొనిరి. వారు సమీపంనకు చేరగానే హుజూర్ (అ) గారు ఎంతో విషాధకరముగా హ॥జ్రత్ ఇమాం హుస్సేన్ (ర) గారి అమరత్వపు గాథను వినిపించిరి. వారు (అ) ఆ గాథను వినిపిస్తూ, కన్నీరు మున్నీరైనారు. ఆ విషాధ కథనాన్ని వినిపించిన తరువాత హుజూర్ (అ) ఎంతో బాధతో

"ఆ దుష్ట యజీద్లు మన మహా ప్రవక్త (స) మనువడిపై ఈ విధముగా దౌర్జన్యము చేసిరి. కాని అల్లాహ్ తాలా ఆ దుర్మార్గులను అతి తొందరలో శిక్షించును"

అని శపించిరి. ఆ సమయంలో వారు చాలా ఆవేదనకు లోనైనారు. తమ ప్రియతమ నాయకుడి సహృదయుడి వీరమరణ గాథ వారి(అ) మదిలో అశాంతిని నెలకొల్పెను. హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై గల అభిమానం వలనే వారి (అ)కి ఇంతగా బాధ కల్గినది.(జల్సా సాలానా ఉపన్యాసము రభ్వా 1960, హ॥జ్రత్ సయ్యదా నవాబ్ ముబారకా బేగం)

మరోచోట వారు (అ) ఇలా తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి.

హ॥జ్రత్ ముహమ్మద్ (స) సౌందర్యముపై, నా హృదయము, ఆత్మ అర్పితము. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబీకుల పాదాల దూళిపై కూడ అర్పితుడనైనాను.

శ్రోతలారా! వాస్తవానికి హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలన్నియు, అవి పద్యా భాగంలో గాని, గద్య భాగంలో గాని, ఉర్దూ, ఫార్సి మరియు అరబీ మొ॥ భాషలలో గాని, వాటిలో కేవలం హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై గల ప్రేమాభిమానాలు, గౌరవ మర్యాదలు, త్యాగ స్ఫూర్తి, అంకిత భావాలతో మాత్రమే నిండియున్నాయి. వాటిలో నుండి రెండు ఉపదేశాలను మీ ముందు చదివి వినిపించెదను.

హుజూర్(అ) ఇలా తెల్పిరి: "అతి శ్రేష్టమైన తేజస్సు మానవుడికి ఇవ్వబడినది, అనగా సంపూర్ణ మానవుడికి. ఆ తేజస్సు దేవదూతలలో లేదు, నక్షత్రాలలో లేదు, చంద్రునిలో లేదు, సూర్యునిలో లేదు, భూ మండలంపై గల నదులలో లేదు, సముద్రాలలో లేదు, ముత్యాలలో లేదు, పగడాలలో లేదు, వజ్ర వైఢుర్యాలలో లేదు, మొత్తానికి ఆ తేజస్సు భూమ్యాకాశాలలో గల ఏ వస్తువులలోను లేదు. కేవలం మానవునిలోనే గలదు. అనగా, సంపూర్ణ మానవునిలో. సంపూర్ణత యొక్క ఆరంభము, అంతము, ఉన్నత స్థాయి, శ్రేష్ఠమైన స్థాయి గల వారు కేవలం మన ప్రియతమ ప్రవక్త, ప్రవక్తల నాయకుడు, జీవన కారకుడు హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రమే. " (ఆయినా కమాలాతే ఇస్లాం)

"హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తల నాయకుడిగా, (ఖాతమున్నబియీన్‌గా) విశ్వసించనంత వరకు, మనో వాంచనల నుండి దూరము ఉండనంత వరకు, తమ సంభాషణల, ఆచరణల ద్వారా హుజూర్ (స) ఖాతమున్నబియ్యీన్‌గా నిరూపించనంత వరకు మీరు స్వచ్ఛమైన ముస్లింలు, హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని అనుసరించు వారు కాజాలరని నిశ్చయముగా గుర్తుంచుకోగలరు. ......... హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శాశ్వత ప్రవక్తుత్వమును ప్రపంచములో స్థిరపర్చుటకు, అసత్య ప్రవక్తుత్వములను అంతమొందించుటకు అల్లాహ్ తాలా నా హృదయములో ఈ ఉద్రేకమును రేపెను. అంతేగాకా హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వమును, గౌరవమును మరల స్థిరపర్చుట కోసమే అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను సృష్టించెను. (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 64)

మరల మన ప్రవక్త (స) ను పొగుడుచూ తమ అరబీ పద్యములో ఈ విధముగా వ్రాసిరి.

"ఓ నా ప్రవక్తా! నీవు ప్రేమా మార్గం ద్వారా నా హృదయములో, నా మేథస్సులో, నా ఆత్మలో ప్రవేశించావు. ఓ నా ప్రవక్త! నా ఆత్మ ఏనాడో నీ అధీనములోనికి చేరినది. కావున నా శరీరము నీ వద్ద విహరించుటకు తపన పడుచున్నది. నాకు విహరించు భాగ్యము లభించినచో ఎంత బాగుండునో!.

మరల వారు ఇట్లు తెల్పిరి:

ఓ నా ప్రవక్తా ! నేను తప్పక మరణించెదను, కాని నా హృదయములో గల నీ ప్రేమకు ఎన్నడు మరణం లేదు. నా సమాధి నుండి కూడ నీ ప్రేమాభిమానాల సంభాషణలే వినిపిస్తుంటాయి.

ప్రియ శ్రోతలారా! హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హృదయములో ప్రవక్త (స) గారి కోసం తమను తాము అర్పితం చేసుకోవాలనే తపన ఉండేది. దానిని వారు (అ) ఈ విధముగా వివరించిరిః-

" నా ప్రాణము, నా దేహం అన్ని ముహమ్మద్ (స) మార్గంలో అర్పించడమైనవి. ఇదే నా హృదయాకాంక్ష. నా ఆకాంక్ష నెరవేరినచో ఎంత భాగుండెనో!."

మరల వారు ఇట్లు తెల్పిరి: ఓ నా ప్రవక్తా! ఒకవేళ, మీ వీధిలో మీ అభిమానుల తలలు నరికి వేయబడుచున్నచో, అందరికన్న ముందర నేనే మీ అభిమానినని అని ఎలుగెత్తి ప్రకటించెదను.

(ఆయినా కమాలాతే ఇస్లాం)

అంకిత స్వభావపు ఈ స్ఫూర్తి, కేవలం బాహ్యముగానే కాకుండా, వారి జీవితంలో అనుక్షణం, వారి నైజపు అణువణువు, వారి హృదయపు ప్రతీ కోణం ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమై పోయినది. వారి

ధర్మ సేవలో తమ జీవితము నంతయు అర్పించిరి. ఇస్లాంను సజీవ పర్చుటకు, దాని వైభవమును ప్రపంచమునందు చాటుటకు వారు (అ) ఎంతో ఆవేదనతో ప్రార్థనలు చేసిరి. జీవితమంతయు ఇస్లాం వ్యతిరేకులతో రచనల ద్వారా ఆధ్యాత్మికముగా ధర్మ యుద్ధం చేసిరి. వారు (అ) ప్రతి చోట ఇస్లాం వ్యతిరేకులను ఓడించిరి. వారిని నిస్సహాయకులుగా, నిష్ప్రయోజకులుగా మిగిల్చిరి.

రూహానీ ఖజాయిన్ లాంటి అద్భుత రచనలను వారు తమ జ్ఞాపకముగా విడిచి వెళ్ళిరి. వారు (అ) చేసిన ఇస్లాం సేవలకు, త్యాగాలకు ఆ రచనలు నిలువెత్తు నిదర్శనాలు. అన్యులు కూడ వారి రచనలను ఎలుగెత్తి చాటిరి. అంతేగాకా వారిని ఇస్లాం యొక్క విజయవంతమైన సైన్యాధిపతిగా కూడ కీర్తించిరి.

వాస్తవానికి ఇస్లాం సేవలో విజయము సాధించుటకు, ఇస్లాం వైభవమును ప్రపంచములో చాటి చెప్పుటలో గల ముఖ్య కారణం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల స్వచ్ఛమైన అభిమానము. ఈ స్ఫూర్తి కోసమే వారు అనేక రకాల బాధలను ఎదుర్కొన్నారు. దుర్భాషణలను సహించారు. వారి(అ) పై అవిశ్వాసపు ముద్ర కూడ పడినది. అయినా కూడ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నామము చెరిగిపోకుండా, పూర్వం కన్నా అధిక వైభవముతో ప్రజ్వరిల్లునట్లు చేస్తూ, వారు తమ అంకిత భావమును చెరిగిపోకుండా కాపాడుకొనిరి.

ప్రియ శ్రోతలారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌఊద్(అ)కు గల అంకిత భావం ఈ క్రింద పేర్కొనబడిన వారి ప్రయత్నముల ద్వారా కూడ తెలుస్తుంది. వారు తమ మరణమునకు కొన్ని రోజుల ముందే "పైఘామే సులహ్" శాంతి సందేశపు నామముతో ఒక పుస్తకమును రచించిరి. ఆ రచనలలో హిందు ముస్లింల మధ్యగల సంఘర్షణ, విద్వేషమునకు మూల కారణం ధార్మిక విభేదాలని నిశ్చయించిరి. అంతేగాకా అన్ని ధర్మాల పండితులను, అవతారులను గౌరవించుటయే ఇస్లాం బోధనల సారాంశమని కూడ వారు (అ) తెలియజేసిరి. ఫలితముగా వివిధ ధర్మాల వారి మధ్య సంధి కుదుర్చుటకు వారు (అ) తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చిరి.

"ఒకవేళ హిందువులు, ఆర్యులు మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని దైవ ప్రవక్తగా స్వీకరిస్తూ, ఇక ముందు వారిని వ్యతిరేకించకుండా, దుర్భాషలాడకుండా ఉండుటకు సిద్ధముగా ఉన్నచో అహ్మదీయులమైన మేము ఎల్లప్పుడు వేధాలను, ఉపనిషత్తులను, వారి పండితులను గౌరవిస్తూ, వారి పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించు కొందుమని అందరి కన్న ముందు ఆ ఒప్పంద పత్రముపై సంతకము చేయుటకు నేను సిద్ధముగా ఉన్నాను. ఒకవేళ అలా ఆచరించని యెడల మేము మూడు లక్షల రూపాయలను జరిమానాగా హిందువులకు చెల్లించెదమని తెల్పుచున్నాను. కావున హిందువులు స్వచ్ఛందముగా సంధిని కోరుచున్నచో వారు కూడ ఈ విధముగా ఒప్పంద పత్రముపై సంతకాలు చేసి ఇవ్వవలెను. ఆ ఒప్పంద పత్రములో వ్రాయబడు అంశం ఈ విధముగా ఉండవలెను. మేము హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వమును అంగీకరించెదము, మరియు వారి(స)ని దేవుని సత్య ప్రవక్తగా విశ్వసించెదము. ఇకపై వారిని గౌరవముగా పిలుచుకొందుము. మీరు గౌరవించినట్లే గౌరవించెదము. ఒకవేళ ఒప్పందము ప్రకారం నడుచుకొనని యెడల మేము కూడ మూడు లక్షల రూపాయలను అహ్మదీయులకు జరిమానాగా చెల్లించెదము.(పైఘామే సులహ్, పుట 25)

ప్రియ శ్రోతలారా! ఇది ఎంతో అత్యంత వైభవోపేతమైన సంధి. ఈ సంధి నిబంధనలను అనుసరించినచో ధార్మిక అల్లరులు అంతమగును. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం హృదయములో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల అభిమానమే ఈ అరుదైన సంధికి ప్రేరేపించిన అంశం. ఈ స్వచ్ఛమైన సంధి మార్గమును ప్రపంచము ముందు ప్రవేశపెట్టినా కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను దూషించు వారిని హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) ఇలా హెచ్చరించిరి.

" దైవ భీతిని వీడి, మా గౌరవనీయులైన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల దుర్భాష లాడి, నిందలు వేసి, వారిని చెడుగా చిత్రీకరించిన వారితో మేము ఎలా సంధిని కుదుర్చుకో గలము?. మేము భూ సొరంగాలలో దాగిన పాములతో, పొదల చాటున దాగినతోడేళ్ళతో సంధిని కుదుర్చుకుంటాము గాని, మా పంచ ప్రాణాలకు, మా తల్లి దండ్రులకు సమానులైన మా ప్రవక్తపై అపవిత్ర దాడులు చేయువారితో మేము సంధిని కుదుర్చుకోలేమని నిశ్చయముగా తెలుపుచున్నాను. దేవుడు మా అందరికి ఇస్లాంలో మరణంను ఇచ్చును గాకా! మా విశ్వాసం వృధా అయ్యే ఏ కార్యమును మేము ఆచరించము.

(రూహానీ ఖజాయిన్ సంపుటి 23, పుట 459)

వ ఆఖిరు దొవానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

**(2వ పేజి తరువాత)** ఆ సమాజం ఇస్లాం వ్యాప్తి కోసం ఆర్థిక త్యాగాలు చేయుటలో ఎల్లప్పుడు ముందే ఉంటుంది. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహముతో వారి (అ) అభిమానులు ప్రపంచములోని 209 దేశాలలో ఉన్నారు. సత్య స్వప్నంల ద్వారా, దైవవాణుల ద్వారా, దివ్య దృశ్యంల ద్వారా వేల మందికి వారి (అ) సత్యమును గూర్చి తెలుపబడినది. వ్యతిరేకతలు కొనసాగుచున్నా కూడ వారి (అ) అభిమానుల హృదయాలలో వారి ప్రేమ తటస్థముగానే నిలిచి యున్నది.

(5) వివిధ రకాల వ్యతిరేకతలు, వివిధ రకాల అవరోధాలు, బలహీనతలు, నిస్సహాయ స్థితిలో కూడ వారు (అ) తమ లక్ష్యమును సాధించిరి. అం త తో గా కా ప్రపంచమంతయు ఇస్లాం ప్రచారంను వ్యాపింపజేయాలనే ఉత్తేజమును తమ హృదయాలలో కల్గి యున్న ఒక సమాజమును వారు (అ) ఏర్పాటు చేసిరి. గౌరవ మర్యాదల దృష్ట్యా, ఆర్థికపరంగా, కీర్తి ప్రతిష్ఠల దృష్ట్యా అల్లాహ్ తాలా వారికి ఎల్లప్పుడు సహాయ సహకారములు అందించుతూనే వచ్చాడు.

**వారి(అ)కి దైవ సహాయ సహకారములు, వారి (అ) శత్రువులకు అవజయాలు, వినాశకాలు:**

పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు:
నీ కన్న ముందు గడిచిన ప్రవక్తలను కూడ వీరు హేళన చేస్తూ, అవమాన పర్చారు. కాని వారిలో ఎవరైతే హేళన చేసేవారో, ఎవరైతే అవమాన పర్చారో వారందరు కూడ చివరికి వాటినే అనుభవించవలసి వచ్చినది. అతని అవతారులను, ప్రవక్తలను ఎదురించినచో వారు నాశనం చేయబడుదురు. ఇతరుల కొరకు ఒక గుణపాఠంగా నిలుచుదురు. ఇది అల్లాహ్ తాలా యొక్క సాంప్రదాయము.

ఈ విషయమును గూర్చియే హజ్రత్ మసీహ్‌మౌఊద్ అలైహిస్సలాం గారికి ఈ దైవవాణి అందినది. **ఇన్నీ ముహీనున్ మన్ ఇరాద ఇహానతిక**

అనగా నిన్ను అవమానించుటకు ప్రయత్నించే వారిని నేను నాశనం చేయుదును.

ఈ సాంప్రదాయమును అనుసరించి, తన వాగ్దానము ప్రకారం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం శత్రువుల స్థితి ఎంత ఘోరముగా మారినదనగా చూసేవారి గుండెలు కదిలిపోవును, వినేవారు ఆశ్చర్యమునకు లోనగుదురు.

అన్ని చోట్ల నీవే విజయము ప్రసాదించితివి- దుష్టులను నీవే హతమార్చితివి,
అందరి ప్రయత్నములు విఫలమైనవి- ఫసుబుహానల్లజి అఖ్జల్ హాది

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ అహలే హదీస్ వర్గమునకు చెందిన నాయకుడు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారికి బాల్యం నుండి పరిచయం గలదు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి రచన బరాహీనే అహ్మదియ్యను గూర్చి ఒక పీఠికను కూడ వ్రాయడం జరిగినది. అందులో అతను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి సేవలకు సాటి లేదని కూడ కొనియాడిరి. కాని తరువాత కాలంలో వారు (అ) మసీహ్ మరియు మహ్దిగా వాగ్దానం చేయగానే అతడు వ్యతిరేకించసాగెను. చాలా కోపాన్ని ప్రదర్శించెను. అంతేగాకా తాను బరాహీనే అహ్మదియ్యను గూర్చి వ్రాసిన పీఠిక వలనే వారి (అ) హృదయములో ఇలాంటి ఆలోచనలు వచ్చి ఉండవచ్చునని ఆలోచించుకో సాగెను. పైగా తనకు తాను గొప్ప పండితుడిననే అహం కూడ పెరిగినది. ఆ ఆలోచనతోనే అతడు నేను మిర్జాగారి గౌరవమును పెంచాను. నేను అతని గౌరవమును అగౌరవముగా మార్చుదునని తల బిరుసు తనంతో మాట్లాడెను.

ఈ నిర్ణయముతోనే అతడు తన ఇంటి నుండి బయలు దేరెను. భారతదేశములోని ఒక మూల నుండి మరో మూల వరకు ప్రయాణాలను కొనసాగించెను. రెండు పదుల సంఖ్యలలోని ధార్మిక పండితుల నుండి అవిశ్వాస తీర్మాణం వ్రాయించెను. ఆ అవిశ్వాస తీర్మాణంలో కేవలం మిర్జాగారే కాకుండా వారిని నమ్మిన వారు కూడ అవిశ్వాసులే అని, వారితో మాట్లాడిన వారు కూడ అవిశ్వాసులేనని, వారిని అవిశ్వాసుడిగా భావించని వారు కూడ అవిశ్వాసులేనని తీర్మాణం కూడ వ్రాయించిరి. ఆ తీర్మాణంను భారతదేశపు అన్ని పత్రికలలో ప్రచురింపజేసెను. తాను చేసిన ఈ ప్రయత్నము వలన మిర్జాగారికి అవమానము జరుగునని తలచెను. కాని ఆ తీర్మాణం ప్రచురించిన తరువాత ఎలాంటి బాహ్య చర్యలు తీసుకోకుండానే ముహమ్మద్ హుస్సేన్ బటాల్వి గౌరవమే క్షీణించసాగెను. చివరికి అతని చేష్టల వలన వారి వర్గీయులే వారిని వదిలించుకొనుటకు ప్రయత్నించిరి.

మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ (ర) ఇట్లు తెల్పిరి: "స్టేషన్‌లో తన సామాగ్రి తానే వీపుపై మరియు భుజమున వేసుకొని, చిన్న చిన్న వస్తువులను చేతిలో పట్టుకొని వెల్లుచుండగా నేను చూసాను. ప్రజలు అతనిని ప్రక్కకు నెట్టుకుంటూ ముందుకు వెళ్ళుచుండిరి. అతని గూర్చి పట్టించుకున్న వారే లేరు. ప్రజలలో వారిపై గల నమ్మకం ఎంతగా దిగజారినదనగా, వారికి ఎవరు వంట సామాగ్రిని కూడ అరువుగా ఇచ్చుటకు సిద్ధముగా లేకుండిరి. కుటుంబ సభ్యులే వారితో సంబంధాలను తెంచుకొనిరి. అతని ఒక కుమారుడు ఇస్లాం నుండి మతభ్రష్టుడయ్యెను. మొత్తానికి అన్ని రకాల గౌరవ మర్యాదాలను పోగొట్టుకొని, అనాథగా మిగిలి చివరికి దిక్కులేని మరణంను పొంది ఇతరుల కొరకు ఒక గుణపాఠంగా మిగిలిరి.

అదే విధముగా మౌల్వీ సనాఉల్లాహ్ అమృతసరి, అహలే హదీస్ పత్రికకు చెందిన సంపాదకుడు అహలే హదీస్ వర్గములో ఒక నాయకుడిగా గుర్తింపు పొందిరి.

అతడు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించుటలో ఉత్సాహం ప్రదర్శించెను. అందుకు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాను సారముగా,

అతనిని ముబాహిలా కొరకు ఆహ్వానించెను. కాని ముబాహిలలో తనకు నష్టం వాటిల్లునని గ్రహించిన అతడు, పదే పదే ముబాహిలా కోసం ప్రోత్సహించిన కూడ ముబాహిలాను స్వీకరించలేదు. అందుకు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక దుఆను వ్రాసి పంపిరి. ఆ దుఆ ను తన పత్రికలో ప్రచురించమని కూడ కోరిరి. ఆ దుఆలో అసత్యవంతుడు, సత్యవంతుని జీవితంలో మరణించవలెనని ఒక ఆంకాక్షను బహిర్గత పర్చిరి. ఆ దుఆను ప్రచురించుటకు కూడ మౌల్వీ గారు సముఖతను చూపించలేదు. పైగా అది ప్రామాణికము కాదని వాదించసాగిరి. అంతేగాకా అసత్యవంతుడే ఎక్కువ కాలం జీవించునని , ఆ దుఆ విధానం సరైనది కాదని, దేవుని కార్యము కూడ ఇందుకు నిదర్శనమేనని, అందువలనే హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ ముసల్మ కజ్జాబ్ చాలా కాలం వరకు జీవించియే ఉన్నాడని తిరస్కరించెను. అతని ప్రకటణనే ప్రామాణికముగా తీసుకున్న అల్లాహ్ తాలా అతని ప్రామాణికమును అనుసరించే అతనిని శిక్షించెను. ఆ మౌల్వీ కి చాలా కాలం వరకు జీవితంను ప్రసాదించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత కూడ చాలా కాలం వరకు జీవించే యున్నాడు. ఆ విధముగా ఆ మౌల్వీ తన ప్రచురణలతో ముసల్మా కజ్జాబ్‌తో పోలికలు కల్పించుకున్నాడు.

మరల తన శక్తి సామర్థ్యముల వరకు ఒక వర్గం వారు పోరాడిరి.

అయిన కూడ వారికి ఎలాంటి మార్గము లభించలేదు.

పవిత్రుడు, పావనుడు అతడు. అసత్యకోరులకు సహాయం అందించడు.

అలా కానిచో నమ్మకమే కనుమరుగు అవును. సత్యవంతులు సిగ్గుతో తల దించుకొందురు.

మొత్తానికి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువులను అవమాన, అగౌరవపర్చి, నామ రూపాలు లేకుండా నాశనం చేసెను. సత్యవంతుని జీవితంలో అసత్యవంతుడు నాశనమగుననే ప్రామాణికమును స్వీకరించిన వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితంలో నే నాశనమైపోయిరి. కాని అసత్యవంతుడు చాలా కాలం జీవించి యుండుననే ప్రామాణికమును స్వీకరించిన వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తదుపరి కూడ చాలా కాలం వరకు జీవించే యున్నాడు. ఈ విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంపూర్ణ ప్రతిఛాయ అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువులు సమాప్తం అబూజహల్ మరియు ముసల్మా కజ్జాబ్ వలే ముగిసినది. కావున ఇది యాదృశ్చికం కాదు. ఒకవేళ యాదృశ్చికమే అయినచో వారి వారి ప్రామాణికములకు అనుగుణముగా శిక్ష ఎందుకు విధించబడినది?.

అల్లాహ్ తాలా తన ప్రవక్తల మరియు అవతార పురుషులకు దేవదూతల ద్వారా సహాయ సహకారములు అందించును. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు సహాయ సహకారములు అందించుటలో దేవదూతలు కూడ నిమగ్నమైనారు. చిత్ర విచిత్రమైన విధానాల ద్వారా వారి(అ) ని కష్టాల నుండి రక్షించేవారు. ప్రాపంచిక విధి విధానాలను కూడ వారి (అ) సహాయమునకు అనుగుణముగా మార్చేవారు.

ఒకసారి ఎదురైన సంఘటణ ఇలా కలదు. వారు(అ) మరియు ఇతర ధర్మాలకు చెందిన కొందరు వ్యక్తులు ఒక భవనముపై నిద్రించుచుండిరి. అనుకోకుండా వారికి ఒక్కసారిగా మేలుకువ వచ్చినది. భవనము కూలిపోవునని వారు భావించిరి. బాహ్యముగా భవనము కూలిపోవుటకు ఎలాంటి ఆధారాలు కనిపించడం లేవు. భవనము పైకప్పు నుండి కేవలం కర్రను కోయునట్లుగా శబ్దం వస్తున్నది. వెంటనే వారు (అ) తమ తోటి వారందరిని మేల్కొలిపి భవనం కూలిపోవుటకు సిద్ధముగా ఉన్నది, కావున త్వరగా ఈ భవనమును ఖాళీ చేయవలెనని సూచించిరి. కాని వారు మాత్రం ఇది కేవలం భ్రమ అని, ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని, మరల నిద్రకు ఉపక్రమించిరి. కొద్ది సమయం తరువాత మరల వారిని వారు (అ) మేల్కొలిపి. వెంటనే భవనము ఖాళీ చేయవలెనని ఆదేశించిరి. అందుకు వారందరు మీరు కేవలం మీ భ్రమ వలన ఇతరులను అనవసరముగా ఇబ్బందులకు గురి చేయుచున్నారని తమ అభిప్రాయమును వెల్లడించిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాత్రం తమ వలనే ఇంకా ఆ భవనము కూలిపోకుండా ఉన్నదని అర్ధం చేసుకొనిరి. అందుకే ఒకవేళ ముందుగా నేను వెళ్ళినచో ఈ భవనము వెంటనే కూలిపోవును అని తలచి వెంటనే వారు అందరిని ముందుగా భయటికి పంపి, చివరిగా వారు(అ) భయటికి వచ్చిరి. ఈ క్రమములో వారు ముందుగా కేవలం ఒక అడుగు మాత్రమే మెట్లపై పెట్టి, మరో అడుగు తీసి రెండవ మెట్టుపై పెట్టుటకు కాలును భవనపు పై కప్పు నుండి ఎత్తిరి, వెంటనే భయంకరమైన శబ్దం చేస్తు ఒక్కసారిగా భవనపు పై కప్పు క్రిందపడి పోయెను. అక్కడ ఉన్నవారందరు ఆశ్చర్యముతో దిక్కులు చూడసాగిరి. అంతేగాకా తమను ప్రాణాలతో కాపాడినందుకు వారి(అ) కి కృతజ్ఞతలు కూడ తెల్పిరి. పైగా వారి(అ) వలనే తమ ప్రాణాలు నిలిచినాయని భావించుకొనిరి.

కొన్ని సందర్భాలలో వారి(అ) శత్రువులు వారిని హతమార్చుటకు వచ్చేవారు. కాని వారి(అ)ని హతమార్చుటకు వచ్చే వారిని గూర్చి ముందుగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా తెలుపే వాడు లేదా వారి (అ) వ్యవహార శైలితో వారే హతులయ్యేవారు. అనగా వారి సులక్షణాలను చూడగా, వచ్చిన వారి మనసు ప్రాయశ్చిత్తముతో మారిపోయేది. వారి (అ) హస్తములపై బైఅత్ చేసి హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (ర) వలే శత్రుత్వంను వీడి విధేయతను అనుసరించేవారు.

అల్లాహ్ తాలాను సాక్షిగా నిలబెట్టుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ వాగ్దానమును ఈ విధముగా బహిర్గతమొనర్చెను. "ఓ నా అత్యున్నత వైభవోపేతుడా!, పావన ప్రియుడా!, సదా జీవనం గలవాడా!, సత్యప్రియులకు మార్గదర్శనం చేయువాడా!. నీ నామము ఎల్లవేళల శుభప్రధమైనది. నీ మహత్తర కార్యములకు ఏనాడు ఆవరోధములు ఉండవు. నీ శక్తి వంతమైన హస్తములు ఎల్లప్పుడు అద్భుత కార్యములను చేసి చూపును. ఈ 14వ శతాబ్ధపు కాలంలో నీవే నన్ను ఇలా సంభోదిస్తూ అవతారుడిగా పంపినావు. సిద్ధము కమ్ము!, నేను నిన్ను ఈ కాలంలో ఇస్లాం వైభవమును చాటి చెప్పుటకు, ఇస్లాం స్వచ్ఛతను ప్రపంచములో వ్యాపింప జేయుటకు, విశ్వాసానికి పునరుజ్జీవనము పోసి దానిని పటిష్ట పర్చుటకు ఎన్నుకున్నాను, నా దృష్టిలో నీవు అంగీకరించ బడినవాడవు, నేను నా సింహాసనం వద్ద నిన్ను కీర్తించెదను, నీవు సమయం వృధా చేయబడని మసీహ్ మౌవూద్‌వు, నీవు నా ఆరాధన మరియు మనోరంజకమునకు సమానమైన వాడవు మరియు ప్రజలకు సందేశం అందిచుటకు నిన్ను నేను ఎన్నుకున్నాను, మీ అందరివైపు నేను పంపబడినానని, మీ అందరిలో ప్రథమ విశ్వాసిని నేనే అని ప్రకటించుమని " కూడ తెల్పినావు. అంతేగాకా "నేను నిన్ను ఇతర ధర్మాలపై ఇస్లాం తేజస్సును ప్రదర్శించుటకు, మరియు భూమండలంపై గల సర్వ ధర్మాలలో ఏ ఒక్కటి కూడ శుభములలో, వివేకంలో, బోధనలలో, దైవ సహాయ సహకారములలో, దేవుని అద్భుతమైన, మహత్తరమైన చిహ్నాలు బహిర్గతమవడంలో ఇస్లాంనకు సాటిగా నిలువకుండ ఇస్లాం ఘనతను చాటమని, నీవు నా ఆస్థానంలో పవిత్రుడవని, అందుకే నా కార్యము కొరకు నిన్ను ఎన్నుకున్నానని..." తెల్పినావు.

(అనుబంధము, తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ 5, పుట 324)

మరల వారు ఇట్లు తెల్పిరి: " నా సత్యతను నిరూపించుటకు అతడు ఎన్ని నిదర్శనాలను ప్రదర్శించినాడగా, ఒకవేళ ఈ రోజు వరకు అనగా జులై 16, 1906 వరకు వాటిని ఒక్కొక్కటిగా లెక్కించినచో సుమారుగా మూడు లక్షలకు పైగా ఉండునని దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. ఒకవేళ నేను చేస్తున్న ప్రమాణాన్ని విశ్వసించనిచో నేను వాటి అన్నింటికి సాక్షాధారలను చూపించెదను. కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, అల్లాహ్ తాలా అన్ని వేళలా నన్ను తన వాగ్దానము ప్రకారం శత్రువుల నుండి కాపాడెను. మరి కొన్ని నిదర్శనములు ఏ విధముగా ఉన్నాయనగా, అతడు తన వాగ్దానమును అనుసరించి నా అవసరములను, నా కోరికలను నెరవేర్చెను. మరి కొన్ని నిదర్శనములు ఏ విధముగా ఉన్నాయనగా, అతని వాగ్దానము ప్రకారం " ఇన్ని ముహీనున్ మన్ ఆరాద ఇహానతక" అనుగుణంగా నాపై దాడులు చేయువారిని నాశనం చేస్తు నామరూపాలు లేకుండ చేసెను. మరి కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, నాపై కావాలని వాజ్యములను అంటగట్టిన వారిపై అతడు తన భవిష్యవాణుల ద్వారా నాకు విజయమును ప్రసాదించెను. మరి కొన్ని నిదర్శనాలు నా అవతరణ సమయంనకు చెందినవి. ఎందుకనగా ప్రపంచము ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇలాంటి నిదర్శనాలు ఏ అసత్యవంతుడి కోసం బహిర్గతము కాలేదు. మరి కొన్ని నిదర్శనాలు ప్రపంచపు పరిస్థితులను చూసినచో తెలుస్తుంది. అనగా ప్రపంచ పరిస్థితులు కూడ ఒక ఇమాం అవతరణ కొరకు ఎదురు చూస్తున్నట్లు గోచరించును. మరి కొన్ని నిదర్శనములు నా మిత్రుల కోసం నేను చేసిన దుఆలు స్వీకరించబడడం వలన బహిర్గతమైనవి. మరి కొన్ని నిదర్శనాలు నా శత్రువుల కోసం నేను చేసిన శపథపు దుఆల వలన బహిర్గతమైనది. మరి కొన్ని నిదర్శనాలు కొన్ని భయంకరమైన వ్యాదుల నుండి స్వస్థత కోసం చేసిన దుఆల వలన బహిర్గతమైనవి. వారు స్వస్థత చెందుదురని ముందుగానే నాకు తెలుపబడినది. మరి కొన్ని నిదర్శనాలు ఏవిధముగా ఉన్నాయనగా, నా కోసం, నా సత్యతను నిరూపించడం కోసం సాధారణముగా అల్లాహ్ తాలా భూమ్యాకాశముల ద్వారా ప్రదర్శితము చేసెను. మరి కొన్ని నిదర్శనములు ఏ విధముగా ఉన్నాయనగా, నాకు సహకరించుటకు పేరుగాంచిన కవులకు, ఉన్నత కుటుంబీకులకు స్వప్నములు కూడ వచ్చెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని కూడ వారు స్వప్నంలో చూసిరి. అందులో ఆస్థాన పండితుడు, సింధు ప్రాంతములో సుమారు ఒక లక్ష వరకు శిష్యులు గల ఖ్వాజా గులాం ఫరీద్ గారు. మరి కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, కొన్ని వేల మంది జనులు వారికి స్వప్నంలో ఇతడు సత్యవంతుడు, ఇతడు దైవం నుండే పంపబడినవాడని చూసినందులకే వారు నా బైఅత్ పరంపరలో చేరిరి. మరి కొందరికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు స్వప్నంలో కనిపించి ప్రపంచము అంతరించిపోవుటకు సిద్ధముగా ఉన్నది. ఇతడు దైవం నుండి చివరి ఉత్తరాధికారి, మసీహ్ మౌవూద్ అని తెలుపడం వలన వారు కూడ నా బైఅత్ పరంపరలో చేరిరి. మరి కొన్ని నిదర్శనాలు ఏ విధముగా ఉన్నాయనగా, నేను జన్మించుటకు, యుక్త వయస్సుకు చేరుటకు పూర్వమే నా నామమును ప్రస్తావిస్తూ నేనే మసీహ్ మౌవూద్‌నని కూడ ప్రకటించిరి. అందులో నేమతుల్లా వలి, లుధియానా జిల్లా, జమాల్‌పూర్ ప్రాంతానికి చెందిన మియాఁ గులాబ్ షా మొ॥వారు గలరు."

(హఖీ ఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 71-72)

**వ్యతిరేకులు మరియు తిరస్కరించు వారిని గూర్చి వారిట్లు తెల్పిరి:**

" నన్ను అంతమొందించుటకు వారు ఎంచుకోని మార్గమే లేదు, నన్ను బాధ పెట్టుటకు వారు చేయని ప్రయత్నమే లేదు. వారు పెట్టిన శాపనార్ధములలో ఇంకా ఏమైన మిగిలినవా?, హత మార్చవలెననే ఫత్వాలు జారిచేయించడంలో ఇంకా ఎవరైనా మిగిలినారా?, నాకు ఇబ్బందులు, దు:ఖములను కలుగజేయుటలో ఏక్కడైనా సున్నితమును ప్రదర్శించారా?, అలాంటప్పుడు మరి ఏ హస్తము నన్ను వీటి అన్నింటి నుండి కాపాడినది?. ఒకవేళ నేను అసత్యుడనే అయినచో దేవుడే స్వయముగా నన్ను అంతరించుటకు ప్రయత్నించును. కాని ప్రజలు ప్రయత్నిస్తున్నా కూడ వారి ప్రయత్నాలను వృధా చేయడు. పవిత్ర ఖురాన్ కూడ అతనికే సాక్ష్యమునివ్వడం, భూమ్యాకాశములు రెండు అతనికి అనుకూలంగా అద్భుతాలు ప్రదర్శించడం, వివేకం అతడే అర్హుడని అంగీకరించడం, అతని మరణం కోసం ఎదురు చూసే వారే, అతని జీవితంలో మరణించడం ఇవే అసత్యవంతుడి లక్షణాలా?. నా వ్యతిరేకతలో ముందున్న నా శత్రువులకు కల్గినట్లుగా, ప్రవక్త కాలం తరువాత ఏనాడు కూడ దైవజనులనబడే వారికి, సత్య ప్రియులనబడే వారికి భిన్నముగా వారి అభిప్రాయాలను వ్యతిరేకించు వ్యక్తికి ఈ విధముగా స్పష్టముగా అపజయము, అవమానము కలగడంను నేను ఎక్కడా చూడలేదు. ఒకవేళ వారు నా గౌరవంపై దాడి చేసినచో చివరికి వారే అగౌరవమునకు గురి అయినారు. ఒకవేళ వారు నా ప్రాణంపై దాడి చేస్తూ అతని సత్యము, అసత్యమునకు గల ప్రమాణమేమటినగా అతడు మాకన్నుల ముందే మరణించునని ప్రకటించిన వారే నా కన్నుల ముందు మరణించిరి." (తౌహఫ గొల్డివియా)

**అహ్మదీయ శత్రువుల వ్యతిరేకత, బాధ పెట్టు విషయాలకు భిన్నముగా దైవ సహాయ సహకారాలు వారి (అ) కి అందినవి. వాటిని గూర్చి వారి(అ) వదాలలో:**

"నా సహాయార్థం దేవుని సంపూర్ణమైన, పవిత్రమైన చిహ్నాలు వర్షం వలే వర్షించాయి. ఒకవేళ పూర్తి అయిన ఆ భవిష్యవాణులన్నింటిని ప్రోగు చేసినచో 60 లక్షల కన్న అధికముగా ఉండును. .......ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో ఆ దేవుని సాక్షిగా తెలుపునది ఏమనగా, నా కోసం బహిర్గతమైన ఆ చిహ్నాలన్నియు నా సత్యతను నిరూపించుట కోసమే ప్రదర్శించ బడినాయని తెలుపుచున్నాను. ఒకవేళ వాటికి సాక్ష్యములను సేకరించినచో ప్రపంచములో ఏ చక్రవర్తి వద్ద లేని సైన్యం కన్న అధికముగా నా సాక్ష్యులు ఉండెదరు. "

(ఏజాజ్ అహ్మద్ అనుబంధము నుజూలే మసీహ్)

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: "ఇటువంటి వ్యక్తిని దైవం నాశనం చేయుటకు బదులు, తన శక్తి వంతమైన నిదర్శనాలతో అతనికి సహకరిస్తూ, అతని వాగ్దానాన్ని నిజము చేయుట కోసం ఆకాశంలో సూర్య, చంద్ర గ్రహణాలను భవిష్యవాణులకు అనుగుణముగా గ్రహణంను పట్టించి, ఆ విధముగా భవిష్యవాణి రూపంలో పూర్వపు గ్రంథాలలో అనగా పవిత్ర ఖురాన్, హదీస్‌లలో మరియు వాగ్దానం చేసిన వ్యక్తి రచన అయిన బరాహీనే అహ్మదియ్యాలో కూడ పేర్కొనబడినట్లు పూర్తి చేసి ప్రపంచానికి చూపించి, మరియు సత్యవంతుల వలే శతాబ్దపు సమయానుకూలంగా దాని ప్రారంభములోనే అతనిని అవతరింపజేసి, క్రైస్తవ ధర్మము విజయము పొందు సమయంలో క్రైస్తవ ధర్మపు సిద్ధాంతాలను రద్దుచేయుటకు వచ్చు మసీహ్ మౌవూద్‌గా అతనిని వాగ్దానములతో నిలబెట్టి, అడుగడునా అతనికి సహకరించుచూ, సుమారు 10 లక్షల కన్న ఎక్కువ అతనికి అనుకూలమైన నిదర్శనాలను చూపించి, అతనికి ప్రపంచములో గౌరవమును కల్పించి, అతనిని స్వీకరించు విధముగా భూమండల మంతయు అతని కీర్తి ప్రతీష్టలను వ్యాపింపజేసి, కొన్ని వందల భవిష్యవాణులను అతని హక్కులో పూర్తి చేసి, మసీహ్ మౌవూద్ రాక కోసం ప్రవక్తలు నిర్ధారించిన రోజులలోనే అతనిని జన్మింపజేసి, అతని దుఆలను స్వీకరించి, అతని ప్రసంగాలలో ప్రభావాన్ని కల్పించి, ఈ విధముగా అన్ని రకాలుగా అతనికి సహకరించెను. వాస్తవానికి అతడు అసత్యుడే అయినచో, అనవసరముగా దేవునిపై నిందలు వేసినచో, ఈ విధమైన అనుగ్రహములు, కృపలు నా కన్న ముందుగా అల్లాహ్ తాలా మరే విధముగానైన ఎవరైనా అసత్యవంతుడిపై కురిపించినాడా?." (తజ్‌కిరతు షహాదతైన్)

నేను అల్లాహ్ సాక్షిగా ప్రమాణం చేస్తు తెల్పునది ఏమనగా, నేను దేవుని వైపు నుండే అవతరింప బడినాను. నేను మోసగాడిని కానని, అసత్యవంతుడిని కానని అతనికి నా గూర్చి తెలియును. ఒకవేళ నేను దేవునిపై ప్రమాణం చేసిన కూడ, నా సహకారము కోసం అతడు బహిర్గత పర్చిన నిదర్శనాలను వీక్షించించిన పిదప కూడ నన్ను మోసగాడిగా, అసత్యవంతుడిగానే గుర్తించుచున్నచో ఇలాంటి మోసగాడిని, అసత్యంతుడిని చూపించమని నేను దేవుని సాక్షిగా మీకు తెలుపుచున్నాను. అంతేగాకా ప్రతిరోజు అతడు దేవునిపై నిందలు వేసినా కూడ దేవుడు అతనికి సహాయ సహకారములను అందించినట్లుగా కూడ సాక్ష్యమును చూపుము. ఇలాంటి పరిస్థితులలో అతనిని నాశనం చేయాలి. కాని ఇక్కడ అందుకు భిన్నముగా జరుగుచున్నది. మరల నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా, నేను సత్యవంతుడను. నేను అతని వైపు నుండే పంపబడినాను. అయినా కూడ నన్ను మోసగాడని, అసత్యవంతుడని నామకరణం చేయడమైనది. ఇలా నామకరణం చేసి పిలుస్తూ వారు నాపై మోపిన ప్రతి వాజ్యములో వారికి వ్యతిరేకముగా నాకు సహాయమును అందించడం జరిగినది. వాటి నుండి నన్ను కాపాడుతున్నాడు. అంతేగాకా కొన్ని లక్షల జనుల హృదయాలలో నా ప్రేమను నిల్పినాడు. నేను అతనికే నా సత్యతను అంకితము చేస్తున్నాను. ఒకవేళ మీరు సత్యవంతులే అయినచో అల్లాహ్‌పై నిందలు మోపిన వారికి, అల్లాహ్ తాలా సహాయ సహకారములు అందించి, ఇంత కాలం వరకు జీవితంను ప్రసాదించి, అతని ఆకాంక్షలను నెరవేర్చిన అటువంటి ఒక మోసగాడిని చూపుము."

( లెక్చర్ లుధియాన, రూహాని ఖజాయిన్ సంపుటి 20, )

మరల వారు ఇలా తెల్పిరి:

"తన పుస్తకము ఫైజే రహ్మానిలో నా నాశనం కొరకు శాపపు దుఆ చేసిన మౌల్వీ గులాం దస్తగిరి ఎక్కడున్నాడు?. నన్ను తనకు పోటిగా భావించుకొని అసత్యవంతుడి మరణంను కోరుకున్న అతడు ఎక్కడున్నాడు?. దైవవాణి ద్వారా నా మరణపు సమయమును ప్రకటించి, నాతో ముబాహిలకు సిద్ధపడిన మౌల్వీ చిరాఘ్ దీన్ జమ్ముువాలా ఎక్కడున్నాడు?. రాబోవు రమజాన్ మాసము వరకు ఇతడు నాశనమగునని సింహాసనమును అదిష్టించిన నా దేవుడు తన వాణి ద్వారా నాకు సందేశాన్ని అందించినాడని ప్రగాల్భాలు పలుకుచు నా మరణంను గూర్చి ఎంతో జోరుగా ప్రచారం చేసిన, కొన్ని వందల శిష్యులతో ఒక జమాఅత్‌నే ఏర్పాటు చేసుకొని, నా మరణం కోసం అతడు నిర్ధారించిన రమజాన్ మాసములోనే ప్లేగ్ వ్యాధితో మరణించిన ఫకీర్ మిర్జా ఎక్కడున్నాడు?. నాతో ముబాహిలా చేసి, నా మరణ వార్తనే ప్రకటించిన సాదుల్లాహ్ లుధియాన్వి ఎక్కడున్నాడు?. నన్ను ఫిర్అవ్‌నుగా చిత్రికరిస్తూ, అతని జీవితంలోనే నేను మరణించెదనని, నేను నాశనమగునని, నా గూర్చి ఎన్నో దైవ వాణులను ప్రచురించి, చివరికి నా జీవితంలోనే మరణం పొందిన మౌల్వీ మోహియొద్దిన్ లఖూ వాలా ఎక్కడున్నాడు?. తనను తాను మూసాగా పేర్కొనుచూ, నాకు ఫిర్ఆవ్‌నుగా నామకరణం చేసి, నా గూర్చి ప్లేగ్ వ్యాధితో అతని జీవితంలోనే మరణించెదనని భవిష్యవాణి చేస్తూ, చివరికి నా జీవితంలోనే తను రచించిన పుస్తకము "మూసా యొక్క కర్ర" పై అపఖ్యాతిని అంటగట్టుకొని ప్లేగ్ వ్యాధితోనే ఎంతో ఈర్ష్యతో మరణించిన బాబూ ఇలాహి బక్ష్ గారు ఎక్కడున్నాడు?.

(చష్మా మ ఆరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23)

సహాయకులు లేకుండా లేను నేను, దేవుని సహాయము నాతోనే యున్నది,
విజయమును గూర్చిన శుభవార్తను, తెల్పుచుండెను పదే పదే దైవవాణి.
దేవునికి చెందిన వారిని, రెచ్చగొట్టడం మంచిది కాదు,
హస్తాలను సింహాలపై వేయకు, అవి తారసపడినప్పుడు ఓ మూర్ఖుడా!.

**దేవుని అవతార పురుషుల హక్కులో బహిర్గతమైన సహకార సంకేతాలు, అద్భుతాలు, మహత్యములను గూర్చి వారు (అ) ఇలా తెల్పిరి.**

" వాస్తవానికి అద్భుతాల ఉదాహరణ పౌర్ణమి రాత్రి నాటి వెన్నల వలే ఉ ండును. అదృష్టము కొద్ది మబ్బులు లేకున్నను, అతడు రేచికటి గలవాడైనచో, రాత్రి వేళలో సరిగా చూడలేకున్నచో అతడు ఆ వెన్నల నుండి ఎలాంటి ప్రయోజనమును పొందలేడు. ప్రళయ కాలం ఏర్పడునట్లుగా ఈ ప్రపంచములో అద్భుతాలు బహిర్గతము కావాలని కోరుకోవడం మాత్రం సరికాదు. ఎందుకనగా అలా ఇంతవరకు ఏ అద్భుతము కూడ బహిర్గతము కాలేదు. ఉదా॥ రెండు మూడు వందల మంది మృతులు సజీవులుగా మారడం, స్వర్గమును చెందిన ఫలములు వారి వద్ద ఉండడం, నరకంనకు చెందిన నిప్పు రవ్వలను కూడ తన వద్ద ఉండడం, లేదా ఒక పట్టణము నుండి మరో పట్టణము వరకు వలస వెళ్ళడం, అదే విధముగా ఒక ప్రవక్త తన సత్యాన్ని నిరూపించుకోవలసి వచ్చినచో అతని సమాజం ముందుగా వారిని గుర్తించి వీరు మృతులే, కాని ఇప్పుడు సజీవులుగా చేయబడినారు, కావున ఈ ప్రవక్త సత్యవంతుడేనని వాగ్దానం చేసిన వ్యక్తిని గూర్చి ప్రజలు ఉపన్యాసముల ద్వారా, ఉపదేశాల ద్వారా చాటి చెప్పవలెనా?. అలా అయినచో గుర్తుంచుకోండి. ఇలాంటి అద్భుతములు ప్రపంచములో ఎప్పుడు ప్రదర్శితము కాలేదు. ఇక ముందు కూడ ప్రళయ కాలం వరకు ఇలాంటి అద్భుతాలు ఏనాడు ప్రదర్శితము కావు. ఒకవేళ ఎవరైన ఇటు వంటి అద్భుతాలు గతంలో బహిర్గతమైనవని వాదించినచో వారు కేవలం కథలను మాత్రమే వల్లించుచున్నారని, అవి నిరాధారన మైనవని, అతనికి దైవ సాంప్రదాయమును గూర్చి ఎలాంటి అవగాహన లేదని గుర్తించాలి. ఒకవేళ అలాంటి అద్భుతాలు ప్రదర్శితమైనచో ప్రపంచము ప్రపంచములాగే ఉండదు. అన్ని రహస్యములు బహిర్గతమవును. అట్టి స్థితిలో విశ్వసించడం వలన ఒక ఆవగింజకు సమానమైన పుణ్యము కూడ లభించదు."

( బరాహీనే అహ్మదియ్య, భాగము5, పుట 33)

మరల వారిట్లు తెల్పిరి: "ఓ ప్రజలారా! శ్రద్ధగా ఆలకించండి. భూమ్యాకాశములను సృష్టించిన వాని భవిష్యవాణి ఇది. అతడు నా ద్వారా స్థాపించిన ఈ జమాఅత్‌ను అతడు ప్రపంచ దేశాలన్నింటిలో వ్యాపింపజేయును. అంతేగాకా పోటీ పరంగానైన, ఆధారముగానైన రెండు విధాలుగా ఈ సమాజానికి విజయమును చేకూర్చును. ప్రపంచములో గౌరవించబడే ధర్మముగా కేవలం ఈ ఒక్క ధర్మము మాత్రమే మిగులును. దైవం కూడ ఈ ధర్మమునకు, ఈ పరంపరకు ఎంతో ఉన్నతమైన స్థాయిని, అద్భుత శుభములను అందించును. ఈ సమాజంను అంతమొందిచాలని తపన పడే వారి ఉత్సాహమునంతయు నీరు కార్చును. ప్రళయ కాలం వచ్చువరకు ఈ విజయము శాశ్వతముగా ఉండును. ఆ రోజులు తప్పక వచ్చును. కాదు, అవి అతి సమీపంలో నున్నవి."

(తజ్‌కిరాతుష్షాహాదతైన్) (వ ఆఖీరుద్దావాన అనిల్ హంద్ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్)

وآخردعوناان الحمدللہ رب العلمين

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 13-20 MAR 2025, Issue No 11-12.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**అల్లాహ్ తాలా తన కరుణా కటాక్షాలతో నాతో వ్యవహరించిన విధానం నకు, చివరికి ఈ మధ్య కాలంలోని ప్రతి రోజు, నా ప్రగతి ప్రథమైన రోజుగా నిలిచిన, మరియు నన్ను నాశనం చేయుటకు లేవనెత్తిన ప్రతి వ్యాజ్యములో అల్లాహ్ తాలా శత్రువులను మట్టి కరిపించిన విధానంనకు, అదే విధముగా ఇంతటి సుదీర్ఘమైన కాలంనకు మరియు ఈ స్థాయి మేర సహాయ సహకారాలకు మీ వద్ద సాటి ఉన్నట్లయితే దానిని మీరు ప్రవేశపెట్టండి. అలా కానిచో లౌ తఖవ్వల అలైయా అనే సూక్తి ఒక సంకేతమని నిరూపితమవుతుంది. మరియు మీరు ఈ విషయంలో ప్రశ్నించబడుతారు.**

## సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశం:

అల్లాహు తాలా వాక్యము ఇలా గలదు. **వలౌ తఖవ్వల అలైన బఅజల్ అఖావీలి ం ల అఖజ్‌నా మిన్‌హు బిల్ యమీని ం సుమ్మ లఖతఅనా మిన్‌హుల్ వతీన్ ం.** అనగా ఒకవేళ ఈ ప్రవక్త మాపై అబద్ధంను మోపినచో, మేము అతనిని (మెడను) కుడిచేతితో పట్టుకుంటాము మరియు అతని జీవనాడిని కోసివేయుదుము. ఈ సూక్తి నిజానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం అవతరించినది. కాని ఈ సూక్తి భావం మాత్రం సాధారణముగా అందరికి వర్తింస్తుంది. ఖుర్ఆన్ షరీఫ్ మొత్తం కూడ ఇలాంటి సామెతలతో నిండి యున్నది. బాహ్యముగా చూసినచో మంచి, చెడుల ఆదేశాలు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించి అవతరించినప్పటికి ఆయా ఆదేశాలు ఇతరులకు కూడ వర్తిస్తాయి. లేదా ఆ ఆదేశాలు నిజానికి ఇతరుల కొరకై ఉంటాయి. ఇందుకు ఉదా॥గా ఈ సూక్తి గలదు. **ఫలా తఖుల్‌ల్లహుమా ఉఫ్ఫిన్ వ్వలా తన్‌హర్ హుమా వ ఖుల్ ల్లహుమా ఖౌలన్ కరీమా ం** అనగా మీ తల్లిదండ్రులు నిరుత్సాహమునకు గురి అయ్యే పదాలను ఉచ్చరించకుము. వారి పెద్దరికంకు భంగం కల్గించునట్టి మాటలు మాట్లాడకుము. ఈ సూక్తి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించి అవతరించినప్పటికి వాస్తవానికి ఈ సూక్తిలోని బోధన హుజూర్ (స) సమాజంకు వర్తిస్తుంది. ఎందుకనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తల్లిదండ్రులు వారి భాల్యంలోనే మృతి చెందారు. పైగా ఈ ఆదేశంలో ఒక ఆంతర్యం కూడ ఉన్నది. అదేమనగా ‘ నీవు నీ తల్లి దండ్రులను గౌరవించుము. మరియు వారితో మాట్లాడుతున్నప్పుడు వారి పెద్దరికాన్ని దృష్టియందుంచుకోని మర్యాదగా మాట్లాడుము అని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనే ఆదేశించినప్పుడు మరి సాధారణ ప్రజలు తమ తల్లిదండ్రులను ఎంతగా గౌరవించాలి, ఎంత మర్యాదతో చూసుకోవాలి.’ ఈ విషయాన్ని గూర్చియే మరొక సూక్తిలో ఇలా పేర్కొనడం జరిగింది. **వఖజా రబ్బుక అల్లా తఅబుదూ ఇల్లా ఇయ్యాహు వబిల్ వాలిదైని ఇహ్‌సానన్** అనగా నీ సంరక్షకుడైన అల్లాహ్ నీవు కేవలం అతనినే ఆరాధించాలని మరియు నీ తల్లి దండ్రుల పట్ల ఉపకార దృక్పథంతో వ్యవహరించాలని కోరుకుంటున్నాడు. ఈ సూక్తిలో విగ్రహారాధన చేయువారికి ‘విగ్రహాలలో వాస్తవికత లేదు, అవి మీకు ఎలాంటి ఉపకారం తల పెట్టలేదు, అవి మిమ్ములను పుట్టించలేదు, మీ బాల్యంలో మీ సంరక్షణ బాధ్యతలు తీసుకోలేదు. ఒకవేళ అల్లాహ్ తాలా తనతో పాటు మరెవరినైన ఆరాధించుటకు అనుమతించ దలచినచో, మీరు మీ తల్లిదండ్రులను ఆరాధించండి అని ఆదేశించే వాడు. ఎందుకనగా వారు కూడ మీకు పరోక్ష సంరక్షకులే ’ అని నచ్చజెప్పుతున్నాడు. స్వాభావికముగా చూసినచో ప్రతి వ్యక్తి చివరికి పక్షులు, రాబంధులు కూడ తమ పిల్లలు బాల్యంలో వృధా కాకుండా కాపాడుకోవడం జరుగుతుంది. కావున అల్లాహ్ సంరక్షణ తరువాత మరొక సంరక్షుడు కూడ ఉన్నాడు. ఆ సంరక్షణ భావోద్వేగాలు కూడ అల్లాహ్ తాలా వైపు నుండే అనుగ్రహించబడుతాయి.

ఈ ఉదాహరణల ప్రస్తావన తరువాత మరల మేము అసలు విషయం వైపు వస్తూ తెల్పునదేమనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశించి “ ఒకవేళ వారు మా వైపు నుండి కల్పితాలు సృష్టించినచో మేము వారిని నాశనం చేసేవారము” అని తెలిపాడు. అనగా ఇక్కడ అల్లాహ్ తాలా కేవలం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలోనే పౌరుషాన్ని కల్గియున్నాడని ఏ మాత్రం అర్థం కాదు. ఒకవేళ హుజూర్ (స) కల్పించి చెప్పినచో మేము వారిని నాశనం చేస్తాము కాని ఇతరులు కల్పించి చెప్పినచో మేము వారిపై మా పౌరుషాన్ని చూపించము, వారు ఎలాంటి అసత్యాలను అల్లాహ్‌పై అల్లినా, అబద్ధపు దైవవాణులను తయారు చేసి వాటిని అల్లాహ్‌యే అవతరింప జేశాడని తెల్పిన వారిపై అల్లాహ్ తాలా పౌరుషాన్ని ప్రదర్శించడని అర్థం కాదు. ఈ ఆలోచలన ఏ విధముగానైతే సరికాదో, అదే విధముగా అల్లాహ్ తాలా అవతరింప జేసిన గ్రంథాలన్నింటికి కూడ వ్యతిరేకముగా నిలుస్తుంది. తౌరాత్‌లో నేటికి ఈ వాక్యము అనగా ఎవరైతే అల్లాహ్‌కు కల్పితాలను అంటగట్టుతారో, అసత్య ప్రవక్తుత్వ వాగ్దానం చేస్తారో వారిని దేవుడు నాశనం చేస్తాడు అని పొందుపర్చబడియున్నది. అంతేగాకుండా అనాధిగా వస్తున్నటు వంటి ముస్లిం ఉలమాలు కూడ **లౌ తఖవ్వల అలైనా** అనే సూక్తిని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను నిరూపించుటకు క్రైస్తవులు మరియు యూదుల ముందు ప్రవేశపెట్టేవారు. ఎప్పటి వరకైతే ఒక సూక్తి అందరికి వర్తింపదో అప్పటి వరకు దానిని ఆధారముగా ఎవరు ప్రవేశపెట్టలేరు. ఒకవైపు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకవేళ అబద్ధము పలికినచో నాశనం చేయబడుతారు, వారి కార్యములన్నియు అడ్డుకోబడుతాయి కాని మరోవైపు ఇతర వ్యక్తి అబద్ధంను ప్రచారం చేసినా అతనిని అల్లాహ్ కోపగించుకోడు, పైగా అట్టి అబద్ధీకుడిని ప్రేమిస్తాడు. పైగా అతనికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటె ఎక్కువ సమయాన్ని అవకాశంగా కల్పిస్తాడు. అతనికి సహాయ సహకారాలను అందిస్తాడు అనునది కూడ ఆధారం అనబడుతుందా?. నిజానికి దీని పేరు ఆధారం కాదు. ఇదొక వాగ్దానం. ఈ వాగ్దానానికి స్వయముగా ఒక ఆధారం కావాలి. విచారకరమైన విషయమేమనగా, నాపై ఉన్నటు వంటి ద్వేషం వలన వీరు ఎంతగానో దిగజారి పోయారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య సంకేతాలపై కూడ దాడులు చేస్తున్నారు. నిజానికి నాపై దైవవాణి, దివ్యవాణి అవతరిస్తుందని నేను వాగ్దానం చేసి 25 సంవత్సరాలు దాటిన విషయం కూడ వీరికి తెలుసు. ఈ సమయం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వ కాలం కంటె అధికం. ఎందుకనగా వారు (స) 23 సం॥ల పాటు కొనసాగారు. కాని నా కాలం సుమారుగా 30 సంవత్సరాలకు చేరుకున్నది. అంతేగాకా ఇంకా మరెంత కాలం నా వాగ్ధాన పరంపర రోజులు కొనసాగుతాయో అల్లాహ్‌కే బాగుగా తెలుసు. అయినా కూడ ఈ ప్రజలు మౌల్వీలు అని పిలువబడుతున్నప్పటికి ఒక వ్యక్తి అల్లాహ్‌పై అబద్ధము పలికినా, అసత్య ప్రకటనలు చేసినా, తాను ప్రకటన చేసిన రోజు నుండి 30 సంవత్సరాల వరకు జీవించగలడు, పైగా అతనికి అల్లాహ్ తాలా సహాయ సహకారాలు అందిస్తాడు మరియు అతనికి సాటి మరెవ్వరు నిలువలేరు అని పలుకుతున్నారు. ఓ మూర్ఖపు ప్రజలారా! అబద్ధము పలకడం, పేడ తినడం రెండు ఒకటేనా?. అల్లాహ్ తాలా తన కరుణా కటాక్షాలతో నాతో వ్యవహరించిన విధానం నకు, చివరికి ఈ మధ్య కాలంలోని ప్రతి రోజు, నా ప్రగతి ప్రథమైన రోజుగా నిలిచిన, మరియు నన్ను నాశనం చేయుటకు లేవనెత్తిన ప్రతి వ్యాజ్యములో అల్లాహ్ తాలా శత్రువులను మట్టి కరిపించిన విధానంనకు, అదే విధముగా ఇంతటి సుదీర్ఘమైన కాలంనకు మరియు ఈ స్థాయి మేర సహాయ సహకారాలకు మీ వద్ద సాటి ఉన్నట్లయితే దానిని మీరు ప్రవేశపెట్టండి. అలా కానిచో **లౌ తఖవ్వల అలైయా** అనే సూక్తి ఒక సంకేతమని నిరూపితమవుతుంది. మరియు మీరు ఈ విషయంలో ప్రశ్నించబడుతారు. ”

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పేజి 213)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz